

ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 28 • పేజీలు : 12 • సోమవారం 16 అక్టోబరు 2023 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati





◆ హోరెత్తిన తెదేపా నిరసనలు

◆ చేతులకు తాళ్లు, రిబ్బన్లతో సంకెళ్లు వేసుకొని నిరసన

◆ బాబు ఆరోగ్యం ఆందోళనకరంగా ఉన్నా.. నివేదిక ఇవ్వని వైద్య అధికారులు

న్యాయానికి సంకెళ్లు

అమరావతి,అక్టోబరు 15 (ఆంధ్రపత్రిక): తెదేపా అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు వినూత్న నిరసన చేపట్టారు. 'న్యాయానికి సంకెళ్లు' పేరుతో నిరసనలు హోరెత్తించారు. చేతులకు తాళ్లు, రిబ్బన్లతో సంకెళ్లు వేసుకొని రాత్రి 7గంటల నుంచి 7.05 గంటల మిగతా 4లో



గాజా సంక్షోభం

◆ 'గుక్కెడు మంచినీరే' ఇప్పుడక్కడ జీవన్మరణ సమస్య

◆ భీకర దాడులతో వణికిపోతున్న గాజా ప్రాంతం

◆ దాడుల ఉద్ధృతితో నగరంలోని దెబ్బతిన్న వ్యవస్థలు

◆ లక్షల మంది సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లిన ప్రజలు

◆ ఇరువైపుల దాడుల్లో మరణించిన వారి సంఖ్య 3600

◆ గాజాపై భూతల దాడులకు సిద్ధమైన ఇజ్రాయెల్ రక్షణ దళం..

గాజా,అక్టోబరు 15 : ఇజ్రాయెల్- హమాస్ మిలిటెంట్ల మధ్య కొనసాగుతోన్న భీకర దాడులతో గాజా ప్రాంతం వణికిపోతోంది. ఆహారం, నీరు, ఇంధనం లేక అల్లాడిపోతోంది. దాడుల ఉద్ధృతితో నగరంలోని వ్యవస్థలన్నీ దెబ్బతిన్నాయి. కరెంటు, తిండి పక్కనబెడితే.. ఇప్పుడు మిగతా 4లో

రెండవ రోజు శ్రీ గాయత్రీ దేవిగా అమ్మవారు



ముక్తా విద్రుమ హేమ నీల ధవళచ్ఛాయై
ర్ముఖై స్త్రీక్షణై..
యుక్తా మిందునిబద్ధరత్నమకుటాం
తత్వార్థవర్ణాత్మికామ్..
గాయత్రీం వరదాభయాంకుశకశాః శుభ్రం
కపాలం గదాం..
శంఖం చక్ర మథారవింద యుగళం
హస్తైర్వహంతీభజే..

దిల్లీలో భూప్రకంపనలు..



భయంతో జనం పరుగులు!

దిల్లీ,అక్టోబరు 15 : దేశ రాజధాని దిల్లీ, పరిసర ప్రాంతాల్లో మరోసారి భూప్రకంపనలు సంభవించాయి. అక్టోబర్ 3న తీవ్ర భూప్రకంపనలు రాగా.. తాజాగా ఆదివారం సాయంత్రం దిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో భూప్రకంపనలు సంభవించడం మిగతా 4లో

హుస్నాబాద్,అక్టోబరు 15 (ఆంధ్రపత్రిక): ఎన్నికల్లో మాయమాటలు నమ్మి మోసపోతే నష్టపోతామని సీఎం కేసీఆర్ ప్రజలకు వివరించారు. ఆదివారం సాయంత్రం హుస్నాబాద్ ప్రజా ఆశీర్వాద సభతో సీఎం కేసీఆర్ ఎన్నికల శంఖారావం పూరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో తొమ్మిదేళ్ల అభివృద్ధిని ప్రజలకు వివరించారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా పరిపుష్టం చేసే కార్యాచరణతో వెళ్తున్నామన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి ఆరు మిగతా 4లో



మాయమాటలు నమ్మి మోసపోవద్దు

◆ భారాస విజయానికి హుస్నాబాద్ సభ నాంది కావాలి

◆ ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలు తెలివిగా ఆలోచించాలి

◆ 95 నుంచి 105 సీట్లు తప్పకుండా గెలుస్తాం:సీఎం కేసీఆర్

ప్రభుత్వ వైఖరి అమానవీయం



◆ చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై నిర్లక్ష్యం తగదు

◆ ఆరోగ్యం విషయంలో రాజకీయ కక్ష ధోరణి సరికాదు

◆ ఆరోగ్య పరిస్థితిపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వండి

◆ జనసేన అధినేత పవన్ కల్యాణ్

అమరావతి,అక్టోబరు 15 (ఆంధ్రపత్రిక): తెదేపా అధినేత చంద్రబాబు ఆరోగ్యంపై నిర్ల క్ష్యం తగదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. "చంద్రబాబు మిగతా 4లో

కలిసే పోటీ చేస్తాం

◆ జనసేనతో సమన్వయం కోసం ఐదుగురు సభ్యులతో తెదేపా కమిటీ

◆ నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ఈ కమిటీ పనిచేస్తుంది

అమరావతి,అక్టోబరు 15 (ఆంధ్రపత్రిక): జనసేనతో సమన్వయం కోసం తెదేపా ఐదుగురు సభ్యులతో కమిటీని నియమించింది. కమిటీ సభ్యులుగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, సీనియర్ నేతలు మిగతా 4లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు

150 ఏళ్ళు బతుకుదాం!

ఎవడు బతికాడు మూడు యాభైలు? అని ఉత్తరాంధ్రలో సామెత ఉంది.భవిష్యత్తులో ఆ సామెతను మార్చాల్సి వస్తుంది. శత మానం భవతి.. మనం తరచుగా వినే ఆశీర్వాద పూర్వక వాక్యం, అంటే వందేళ్లు బతకమని ఆ దీవెనకు అర్ధం.శతం అంటే అనంతం అనే అర్ధం కూడా ఉంది.నిజం! ఎందుకంటే మనిషి జీవించే కాలం గణనీయంగా పెరగనుంది.150 ఏళ్ళు హాయిగా బతకవచ్చునని తాజా అధ్యయనాలు,పరిశోధనలు చెబుతున్నాయి.ఆశ్చర్యానికి గురి చేస్తున్నా,అది ఆచరణ సాధ్యమేనని భావికాలమే చెప్పనుంది. రామాయణ,మహాభారత ఇతిహాసాలను గమనిస్తే మనిషి ఆయుః ప్రమాణం,శరీర పరిమాణం ఇప్పటి కంటే ఎన్నోరెట్లు ఎక్కువగా ఉండేవి.మహాభారత కథ సుమారు ఐదువేల సంవత్సరాల క్రితం నాటిదని చెబుతున్నారు.కురుక్షేత్ర యుద్ధం జరిగినప్పుడు పాండవులు,కౌరవుల వయస్సులు సుమారు 70పైనే అని అంటారు. యుద్ధంలో గెలిచిన తర్వాత ధర్మరాజు రమారమి మూడు దశాబ్దాల పైగా పరిపాలన చేసినట్లు తెలుస్తోంది.ఆ కాలం నాటి వ్యక్తుల జీవప్రమాణం వందేళ్లకు పైనే ఉంటుందని పెద్దలు చేసే వ్యాఖ్య.'భారతం' జరిగిన కథగానే ఎందరో అంగీకరించారు.ఆ చారిత్రక ఆనవాళ్లు ఎన్నో సాక్షీభూతంగా మన ఎదుట ఉన్నాయని పురాతత్వశాస్త్రవేత్తలు నిరూపిస్తూ వివరిస్తున్నారు.యుగధర్మం ప్రకారం క్రమేపీ వాతావరణం,జీవనశైలిలో వచ్చే మార్పుల వల్ల ఆయుఃప్రమాణం తగ్గుతూ వచ్చింది.1875లో మనిషి సగటు జీవితకాలం 43ఏళ్ళని నివేదికలు చెబుతున్నాయి.అది మళ్ళీ పెరుగుతూ వచ్చింది.ప్రస్తుత లెక్కల ప్రకారం ప్రపంచంలో, మనిషి సగటు జీవనకాలం 72.63 సంవత్సరాలు.అందివచ్చిన ఆధునిక వైద్య సదుపాయాలు,పెరుగుతున్న ఆరోగ్య స్పృహమనిషి జీవించే కాలాన్ని పెంచుతూ వచ్చాయి. ఇందులో దేశం -దేశం మధ్య,జాతుల మధ్య ఎన్నో వ్యత్యాసాలు ఉన్నాయి.కొన్ని దేశాల్లో 80 ఏళ్ళు ఉంది. ఎక్కువ దేశాల్లో 70-80 కనిపిస్తోంది.కొన్ని దేశాల్లో 50 కూడా ఉంది.భారతీయుల తాజా ఆయుఃప్రమాణం 68-70మధ్య సాగుతోంది.మహిళలు -70.7, పురుషులు -68.2 గా నివేదికలు చెబుతున్నాయి.ప్రపంచ సగటు కంటే మనం కొంచెం తక్కువగా ఉన్నాం.చైనా-77, అమెరికా-78, పాకిస్తాన్ -67,బంగ్లాదేశ్ -72,శ్రీలంక -77, నేపాల్ -71.17 గా తెలుస్తున్నాయి.అమెరికా,చైనా వంటి అగ్రదేశాలు,మన సరిహద్దు దేశాలైన బంగ్లాదేశ్,శ్రీలంక,నేపాల్ తో పోల్చుకుంటే,మనం వెనుకబడే ఉన్నాం.పాకిస్తాన్ కంటే కాస్త మెరుగ్గా ఉన్నాం.తాజాగా జరిపిన అధ్యయనాల్లో వేసుకున్న ప్రశ్నల ప్రకారం,140 నుంచి 150 ఏళ్ళ వరకూ జీవించ వచ్చని పేర్కొంటున్నారు.19వ శతాబ్దం నాటి ' గోంపెట్జ్ ఈక్వేషన్' ఆధారంగా లెక్కలు వేస్తున్నారు. కంప్యూటర్ మోడల్ సహాయంతో వేసిన లెక్కలు కూడా 150 ఏళ్ళ చూపిస్తున్నాయని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.వయసు పెరిగే క్రమంలో,ఒక్కొక్క అవయవం పనిచేయడం మానేస్తున్నప్పుడు శరీరం సమస్థితిని(హోమియో స్టాసిస్) కోల్పోతుంది.ఈ స్థితిని స్థిరంగా ఉంచుకొని,వ్యాధుల నుంచి కోలుకునే సామర్థ్యాన్ని తగ్గకుండా చూసుకుంటే,తప్పకుండా మనిషి 150 ఏళ్ళు జీవించే అవకాశముందని పరిశోధకులు చెబుతున్నారు.ఈ పరిశోధనలో భాగంగా 70వేల మందిరక్త నమూనాలను సేకరించారు. మంచి జన్యువులు (జీన్స్),మంచి ఆహార వ్యాయామ నియమాలు,మంచి వైద్య చికిత్స, ఔషధాలు మనిషి ఆయుష్షును పెంచడంలో కీలకమైన మూడు ముఖ్య అంశాలుగా శాస్త్రవేత్తలు అభిప్రాయప డుతున్నారు.బ్రిటన్ విశ్వవిద్యాలయం ఆయుఃప్రమాణ అంశంపై విరివిగా పరిశోధనలు చేస్తోంది.ఎన్నో ఏళ్ళుగా అనేక విశ్వవిద్యాలయాలు మనిషి జననమరణాలపై విశేషంగా అధ్యయనాలు చేస్తున్నాయి. 100ఏళ్లకు పైగా జీవించి వున్నవారు మనదేశంలోనూ ఎందరో ఉన్నారు..కోవిడ్ ప్రభావం వల్ల ఆయుఃప్రమాణం కొంచెం తగ్గినా,మళ్ళీ ప్రగతి వైపు సాగవచ్చుననే విశ్వాసంలో శాస్త్రవేత్తలు ఉన్నారు.భావి తరాలు శతాధిక జీవన ప్రమాణంతో విలసిల్లే అవకాశాలు కనిపిస్తున్నాయి.దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనుషుల చేతుల్లోనే ఉంది.

కండ, గుండెబలం నిండైన విగ్రహం


దండమూడి రాజగోపాలరావు




పుట్టింది, పెరిగింది. పల్లెటూరులో. ఆ నాటికి పల్లెటూరి బాలురకు గోడింబిళ్ళ, చెడుగుడు (ఇప్పటికబాడీ), గోలీలు కాలక్షేపాలు. అక్కడక్కడ పరుగు పందెంలు, కుస్తీపోటీలు జరుగుతుండేవి. వీటిపై మక్కువ పెంచుకొన్న ఓ బాలుడు చదువులోరాణించలేక పోయాడు. వ్యవసాయం చేస్తూ అన్నదాతగా గుర్తింపు పొందిన కుటుంబంలో పుట్టిన ఆ యువకుడు ఆటపాటల్లో రాణిస్తూనే వ్యవసాయంలో ముందుకు నడిచారు. అయినా నష్టాలే చవిచూశాడు. రంగం మార్చాలను కొన్నాడు. చదువు పెద్దగా లేని వానికి ఏ రంగంలోఅవకాశాలు వస్తాయా అని బుద్ధిబలంతో పాటు కండ బలంజోడించారు. అంతర్జాతీయ కీర్తినార్జించారు. ఆ యువకుని కండబలమే భారతదేశానికి అంతర్జాతీయ కీర్తి ప్రతిష్టలనార్జించి పెట్టింది. కండబలందండిగా గల ఆ మహనీయుని పేరు దండమూడి రాజగోపాలరావు. దండమూడి రాజగోపాలరావు 1916 అక్టోబరు 16న కృష్ణా జిల్లా , ఉయ్యూరు సమీపంలోని గండిగుంట గ్రామంలో జన్మించారు. వీరిది సాధారణమైన రైతు కుటుంబం. ప్రాథమిక విద్యగండిగుంట లోనే గడిచింది ప్రాథమికోన్నత విద్యనభ్యసించటానికి స్వగ్రామంలోనే కాదు, అందుబాటులోవున్న ఉయ్యూరులోకూడా అవకాశంలేక, అక్కడితో చదువుకు స్వస్తిచెప్పి, తండ్రికి తోడుగా వ్యవసాయంలోకి దిగారు రాజగోపాలరావు. అది గిట్టు బాటు లేక అన్నినష్టాలనే మిగుల్చుతూ వచ్చింది. చేతులు కాల్చుకున్నా, కానీ మిగిలిన వ్యవసాయంపై ముఖం మొత్తింది. అప్పటికే రాజగోపాలరావు శరీర సౌష్ఠవం పలువుర్ని ఆకట్టు కొనేది. సహచరుల సూచనల మేరకు కుస్తీపోటీలు తిలకించటం అలవాటు చేసుకొన్నారు. ఆటపాటల్లో కూడా ముందుండే రాజగోపాలరావు ఒకసారి, అప్పటికే గొప్ప పహిల్వాన్ గా గుర్తింపు పొందిన కోడి రామ్మూర్తినాయుడు ప్రదర్శన విజయవాడలో చూడటం జరిగింది. ఆ ప్రదర్శన ఆయన మనసులో గట్టిముద్ర వేసింది. తానూ అలాంటిప్రదర్శన ఇవ్వాలనే అభిప్రాయం బలపడింది. వానపాముల గ్రామంలోశిష్టాసోమయాజులు వ్యాయామంలో శిక్షణ ఇస్తున్నారని తెలిసి, వారి వద్దకు వెళ్లా రు. తానూ వ్యాయామంనేర్చుకొంటానని అభ్యర్ధించారు. అప్పటికి వ్యాయామంపై మక్కువ కనబరిచే వారు చాలా తక్కువ. రాజగోపాలరావు అభ్యర్ధన సోమయాజులు గార్కిఆనందంతెచ్చి పెట్టింది. ఆయన రాజగోపాలరావును ఆశీర్వదించి, శిక్షణ ఇవ్వటం ప్రారంభించారు. యాయామ క్రీడల్లో ప్రధానమైన బలప్రదర్శన, బరువులెత్తటం అలాంటివాటిల్లోమెళకువలు, ఆకళింపు చేసుకొన్నారు. కొల్లిరామదాసుగారి వద్ద కూడా కొంత కాలంవ్యాయామ మెళుకువలు నేర్చుకొన్నారు. "పువ్వుపుట్టగానే పరిమళంవెదజల్లుతోంది" అనే నానుడి రాజగోపాలరావు విషయంలోఅక్షర సత్యమైంది. 20 ఏళ్లవయసు వచ్చేసరికి వ్యాయామ కార్యక్రమాల్లోగుర్తింపు తెచ్చుకొన్నారు. 1939నాటికి మద్రాసు, బెంగుళూరు లాంటి మహాపట్టణాల్లో వ్యాయామ ప్రదర్శనలు నిర్వహించి, మంచి వస్తాదుగా పేరు తెచ్చుకొన్నారు. కె.వి. అయ్యర్ లాంటి మహానీయునిచే ప్రశంసింపబడ్డారు రాజగోపాలరావు. వీరి ఒకప్పటిగురువు కొల్లిరామదాసుఇతర రాష్ట్రాల్లోవ్యాయామ ప్రదర్శనలిస్తుండేవారు. రాజగోపాలరావు కూడా వారివెంట వెళ్లిప్రదర్శనల తీరు తెన్నులు తిలకించి, మెళకువలు, ఆకళింపు చేసుకొంటుండేవారు. 1945 లోకల కత్తాలోని ర్వహించిన శరీర సౌష్ఠవ పోటీల్లో పాల్గొన్న రాజగోపాలరావు అప్పటివరకు బెంగాల్ రాష్ట్రంలోవున్న రికార్డులను అదిగమించి, ప్రథమస్థానంలోనిలిచారు. అటు తర్వాత వారణాసి (కాశీ)లో ప్రదర్శన యిచ్చినపుడు, అప్పటికాశీ విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.. సర్వేపల్లిరాధాకృష్ణన్ చే ప్రశంసించబడ్డారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన విధంగానే రాజగోపాలరావుకు కూడా స్వాతంత్ర్యం సిద్ధించింది. బర్మాలోజరిగిన అంతర్జాతీయ వ్యాయామ పోటీలకు భారత జట్టు నాయకునిగా (కెప్టెన్)గా ఎన్నికయ్యారు. 1948లోజరిగిన అంతర్జాతీయ ఒలింపిక్స్ పోటీలకు భారత జట్టు కు ప్రాతినిధ్యంవహించారు. కామన్వెల్త్దేశాలకు నిర్వహించబడిన బరువులెత్తే, పోటీల్లోపాల్గొని నాల్గవస్థానంలో నిలిచారు. 1951లో ఢిల్లీలో మొట్టమొదటి ఆసియా క్రీడల్లో బరువులెత్తే పోటీల్లో పాల్గొన్న రాజగోపాలరావు కాంస్యపతకం అందుకొన్నారు. 1952లోనే ఢిల్లీలో జరిగిన ఒలింపిక్స్ పోటీల్లో బలప్రదర్శన చేసి రాజగోపాలరావు 780 పౌండ్లుబరువు ఎత్తి బంగారు పతకం అందుకొన్నారు. జాతీయ ఒలింపిక్స్ పాల్గొని బంగారు పతకం అందుకొన్న రాజగోపాలరావు మూడు రికార్డులు కూడా నెలకొల్పారు. 1956లోమెల్బోర్న్ లోజరిగిన ప్రపంచ ఒలింపిక్స్ పోటీలకు భారత ప్రతినిధిగా పాల్గొని జయకేతనంఎగరేశారు. మూడుసార్లు ఒలింపిక్స్ పోటీల్లోపాల్గొన్న ఘనత, ఘనకీర్తి రాజగోపాలరావుకు సొంతమైంది. ఆశ్చర్యంకలిగించే బలప్రదర్శనలు ఎన్నోచేసి, ప్రేక్షకులను ఆశ్చర్యపరిచేవారు. కారు స్టార్టు కావటానికి కొన్నిమీటలు నొక్కాలి. రాజగోపాలరావు అందుకు విరుద్ధంగా కారు ముందు భాగాన ఒక తాడుకట్టి, అతడు తన కొనను తాను మొలకు కట్టు కొని పరుగు తీసేవారు. అపుడు కారుస్టార్టయ్యేది. బలమైన ఇనుప గొలుసులను తన బలంఉపయోగించి ముక్కలు చేసేవారు. రెండెడ్లబండిని నెత్తినెత్తుకుని నడిచేవాడు. ఇలాంటి బలప్రదర్శనలెన్నో చేశారు. "సినిమా అవకాశాలు వచ్చాయి. నర్తనశాల చిత్రాలలో, భీమసేనునిగా నటించి మెప్పించారు. అయితే అక్కడ నిలబడలేక పోయారు. 1955లో విజయవాడలో వ్యాయామ శిక్షణశాల స్థాపించారు. యువకులకు శిక్షణ యిచ్చేవారు. విజయవాడలో ఆకాశవాణికి దగ్గరగా వున్న దండమూరి రాజగోపాల్ స్టేడియంవారి పేరిట వెలసిందే. 1981 ఆగస్టు 6న వారు స్వర్గస్తులయ్యారు.

దాసరి ఆళ్వారస్వామి


మిస్టర్ ఆసియా బిరుదు పొందిన తొలి తెలుగు వాడు దండమూడి





దండమూడి రాజగోపాలరావు (అక్టోబరు 16, 1916 - ఆగష్టు 6, 1981) భారత దేశ వెయిట్‌లిఫ్టింగ్ క్రీడాకారుడు. అసమాన బలశాలి, అసాధారణ శక్తి సంపన్నుడు. వెయిట్ లిఫ్టింగ్‌లో ఆయన 'ఆంధ్రభీమ, ఇండియన్ టార్జాన్', ఇండియన్ హెర్క్యులస్, జాయింట్ ఆఫ్ ఇండియన్ బిరుదులను పొందారు.శరీర సౌష్టవ పోటీలో మిస్టర్ ఆసియా బిరుదును పొందిన తొలి ఆంధ్రుడే కాక తొలి భారతీయుడు. కృష్ణా జిల్లా ఉయ్యూరు సమీపంలోని గండిగుంటలో 1916 అక్టోబర్ 14న రైతు కుటుంబంలో జన్మించిన ఆయన కోడి రామ్మూర్తి నాయుని స్ఫూర్తితో బరువులు ఎత్తడంపై ఆసక్తి కలిగి, పెదపారుపూడి మండలం వాన పాములలో వెయిట్ లిఫ్టింగ్ సాధన ప్రారంభించారు.1938లో తొలిసారిగా పోటీల్లో పాల్గొని జిల్లా వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్ 1940లో మొదటిసారిగా రాష్ట్రస్థాయిలో చాంపియన్‌గా గెలుపొందారు. 1943 లండన్ ఒలింపిక్స్ ఆదిగా ... మూడు పర్యాయాలు దేశం పక్షాన విశ్వ క్రీడలకు ప్రాతినిధ్యం వహించారు. 1945లో జాతీయ స్థాయిలో 320 పౌండ్ల బరువు ఎత్తి విజేతగా నిలిచారు. 1948లో కోల్‌కతా వేదికగా జరిగిన ఆసియా బాడీ బిల్డింగ్ పోటీల్లో పాల్గొని... 'మిస్టర్ ఆసియా'గా గుర్తింపు పొందిన తొలి భారతీయుడు, అదీ తెలుగు వారు కావడం విశేషం. అలా 1948లో జరిగిన కామన్‌వెల్త్ పోటీల్లో పాల్గొన్న తొలి ఆంధ్రుడుగా నిలిచారు.1945 నుంచి 1958 వరకు 13 ఏళ్లపాటు జాతీయ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌గా గెలుపొందుతూ వచ్చారు. ఆయన 1951లో ఢిల్లీలో జరిగిన ప్రథమ ఆసియా క్రీడోత్సవాలలో వెయిట్ లిఫ్టింగ్ పురుషుల సూపర్ హెవీ వెయిట్ (o105 కేజీలు) వర్గములో కాంస్య పతకాన్ని గెలుచు కున్నారు. రాజగోపాలరావు అనేక రాష్ట్రాలు, దేశాలలో ప్రదర్శనలిచ్చారు. తెలుగు రంగస్థల, సినిమా నటుడుగా 1963లో విడు దలైన నర్తనశాల సినిమాలోనూ, 1965లో విడుదలైన వీరాభిమన్యు సినిమాలోనూ, భీముని పాత్ర సమర్థ వంతంగా పోషించారు.రాష్ట్ర ఒలింపిక్ సంఘం వ్యవస్థాపకుడిగా, వెయిట్‌లిఫ్టింగ్ అసోసి యేషన్‌కు చాలా ఏళ్లపాటు ఉపాధ్యక్షుడిగా కొనసాగారు. విజయ వాడలో సొంతంగా వ్యాయామశాల నెలకొల్పారు. రాష్ట్ర వ్యాప్తంగా జిమ్‌ల ఏర్పాటుకు కృషి చేశారు. విజయవాడ మహాత్మా గాంధీ రోడ్డులో స్థలం విరాళంగా ఇచ్చి... ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కారకులయ్యారు. ఆయన పేరు మీద ఉన్న ఇండోర్ క్రీడా ప్రాంగణానికి "దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియం" అని నామకరణం చేశారు. దాన్ని నాట రాష్ట్ర ముఖ్య మంత్రి టంగుటూరి అంజయ్య ప్రారంభించారు. రాజగోపాలరావు 1981, ఆగష్టు 6న మరణించారు.

తెలుగు సాహిత్యంపై తెన్నేటి చెరగని సంతకం



తెలుగులో ప్రముఖ కవులు, రచయితలలో ఒకరు తెన్నేటి సూరి. అభ్యుదయ కవి. నవలాకారుడు, అనువాదకుడు. తన భావజాలాన్ని ఆవిష్కరించడానికి ఆయన... కథ, వ్యాసం, కవిత, గేయం, నాటకం, నవల, అన్ని సాహిత్య ప్రక్రియలను ప్రజల గుండె తలుపులను తట్టే సాధనాలుగా వాడుకున్నాడాయన. అలనాటి మేటి పత్రికలు భారతి, ఆంధ్ర పత్రికల సహాయ సంపాదకునిగా బాధ్యతలు నిర్వహిస్తూనే తన సాహితీ క్షేత్రం సుసంపన్నం చేయగలిగిగారు.తెన్నేటి సూరి పేరుతో మొట్టమొదట స్ఫురించేది ఆయన చారిత్రక నవల...ఛంఘిజ్‌ఖాన్. 12, 13 శతాబ్దాలలో మంగోల్‌లో జన్మస్థలంగా, ఎడారిలో ఒక మహా సామ్రాజ్యాన్నే నిర్మించిన విజేత చంఘిజ్‌ఖాన్. అది కత్తి మీద సాములాంటి రచనలో చరిత్రలో జరిగిన సంఘటనలను వక్రీకరించకుండా, హెన్రీ హొవర్త్ దంపతులు రచించిన మంగోల్ చరిత్రను ఆధారంగా చేసుకొని, లోతుగా అధ్యయనం చేసి, చేయి తిరిగిన నవలాకారునిగా అద్భుత రచనతనదైన శైలిలో రచించారు. ఆ ప్రచురణ విశేష ప్రజాదరణ పొందింది. తెన్నేటి సూరి చెంఘిజ్ ఖాన్ తొలిగా ఆంధ్రపత్రిక, 1950 సెప్టెంబరు నుంచి ధారావాహికంగా ప్రచురింప బడింది. సెప్టెంబరు 1998) రేడియో నాటకంగా శ్రీ ఇంద్రగంటి శ్రీకాంతశర్మ అనుసరించి ప్రసారం చేశారు. ఆంధ్ర పత్రికలో ఆయన వ్రాసిన ధారావాహికను నవలా రూపంలో విశాలాంధ్ర వారు ప్రచురించగా, 1956 లో ప్రచురించబడిన ఒక నవల ఎనిమిది పునర్ముద్రణలు జరుపుకోవడం రచయిత గొప్పతనమే.తెన్నేటి సూరి (1911 - 1958 అక్టోబరు 16) తెలుగు రచయిత. అభ్యుదయ కవి, కథారచయిత, నాటకకర్త. ఛంఘిజ్ ఖాన్ నవలా రచయితగా సుప్రసిద్ధుడు. భారతి, ఆంధ్ర పత్రికలలో 1945-1957లలో పత్రికా రచయితగా పనిచేశాడు. సూరి 1911లో కృష్ణా జిల్లా తెన్నేరులో వెంకట లక్ష్మమ్మ, తండ్రి తిరుమలరావు దంపతులకు జన్మించాడు. పుట్టిన ఊళ్లోనే ప్రాథమిక విద్య పూర్తిచేసి, పై చదువులకి బందరు వెళ్లాడు. అక్కడే సాహిత్య రచనా వ్యాసంగానికి అంకురార్పణ జరిగింది. కొందరు పత్రికాధిపతులతో పరిచయం ఏర్పడింది. వారి మద్దతుతో ఓ ప్రెస్ లో ఉగ్యోగం లభించింది.1940 దశకంలో స్వాంతంత్ర ఉద్యమం వువ్వెత్తున ఎగసిపడుతున్న సమయంలో , తెలంగాణలో నిజాం నిరంకుశ పాలనలో, భుస్వామ్య వ్యవస్థలో, అణచివేతల నేపథ్యంలో చెలరేగిన రైతాంగ పోరాటం చోటు చేసుకున్న తరుణంలో , తన సొంత ఇంట్లో అందరూ కాంగ్రెస్ వాదులుగానే ఉన్నా, నిరంకుశత్వం ఎక్కడ ఉన్నా దానికి వ్యతిరేకంగా తన కలాన్ని ఝళిపించడం తక్షణ కర్తవ్యమని భావించారయన. ఇతర పత్రికల రచనలకు భిన్నంగా, తమ కుటుంబ సభ్యుల అభీష్టానికి వ్యతిరేకంగా రచన ప్రారంభించాడు. తాను పనిచేసే ప్రెస్సే ఒక సాహిత్య వేదికగా, ఒక చర్చా వేదికగా మలుచు కున్నారు. ప్రెస్ లో పని చేస్తూనే ఆయా పత్రికలకి వ్యాసాలు రాయడం మొదలు పెట్టాడు. పనిచేసే ప్రెస్సే సాహిత్య వేదికగా, కార్మిక కర్షక కూడలిగా మారింది. మహిళా చైతనం కోసం పాటలు రాసాడు. ఫాసిజాన్ని ఖండించాడు. పిల్లల కోసం వారి బాణీల్లో పాటలు, బాల గేయాల రాసేవాడు. "గొర్లకాడ" అనే నాటకం కూడా రాసి ప్రదర్శించాడు. తెలంగాణ రైతాంగ పోరాటం గురించి ఆంధ్ర ప్రాంతంలో సానుభూతి సంపాదించడం కోసం పాటలు రాసాడు.పని చేస్తున్న ప్రెస్సు మూత పడ్డాక ఆంధ్రపత్రికలో చేరాడు. రచయితగా మన్ననలను పొందాడు. ఆంధ్ర పత్రిక సారస్వతాను బంధం సంపాదక బాధ్యతలు సమర్థ వంతంగా నిర్వహించాడు. ప్రజానాట్య మండలికి ఎన్నో పాటలు రాసి వారికి అందించగా, సూరి రాసిన పాటల్ని బుర్రకథల్లో, ఇతర ప్రదర్శన కళారూపాల్లో ఉపయోగించి, కళాకారులు ఎన్నో పాటలు, కళారూపాల ద్వారా ఫాసిస్టు వ్యతిరేక ప్రచారం చేశారు. సూరి తెలంగాణ రైతాంగ పోరాటంలో ఎంతో ప్రభావితుడయ్యాడు. కలంతోనే కాకుండా గళంతో పాడే పాటల రచయితగా తెలంగాణ పోరాటానికి నోటి పాటలను కంపోజ్ చేసేవాడు. ఆంధ్ర పత్రిక నైజాంలోకి ప్రవేశించేది కాదు. కానీ నోటి పాటలు నిరాఘాటంగా వెళ్ళి వ్యాప్తి పొందేవి. ఆయన పాటలు ప్రజల నోళ్ళలో చిరకాలం నిలిచాయి. సూరి 1958, అక్టోబరు 16న ఈ లోకాన్ని వదిలి వెళ్ళినా, ఆయన పాడిన పాటలు, కూర్చిన బాణీలు నిత్య ఆయన్ని సజీవంగా ఉంచాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల..

ఘనంగా శిద్దా సుధీర్ కుమార్ ముందస్తు జన్మదిన వేడుకలు

చీమకుర్తి,అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక):భారీ ఎత్తున తరలివచ్చిన అభిమానులు మధ్య టీటీడీ బోర్డు సభ్యులు, పారిశ్రామిక వేత్త,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ,మాజీమంత్రి శిద్దా రాఘవరావు తనయులు శిద్దా సుధీర్ కుమార్ ముందస్తు జన్మదిన వేడుకలు ఒంగోలు లోని వారి నివాసంలో అభిమానుల కోలాహలం నడుమ హాట్టహాసంగా జరిగాయి ముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడానికి అభిమానులు,పార్టీ నాయకులు. యువత, వ్యాపార వర్గాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.ఈ వేడుకలలో ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంకే వెంకట రెడ్డి, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత పాల్గొని శిద్దా సుధీర్ కుమార్‌కు జన్మదిన శుభకాంక్షలు తెలిపారు.మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతుల సమక్షంలో లక్ష్మి గ్రానైట్ మేనేజర్ ఉప్పుటూరి కృష్ణ,చందోలు మణికంఠ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేకులను శిద్దా సుధీర్ కుమార్ తల్లిదండ్రులతో కలసి కట్ చేశారు.తొలత శిద్దా రాఘవరావు దంపతులు శిద్దా సుధీర్ కుమార్ కు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉప్పుటూరి కృష్ణ ఆధ్వర్యంలో భారీ గజమాలతో శిద్దా సుధీర్ కుమార్ దంపతులు శిద్దా రాఘవరావు దంపతులను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.జ్యోతి గ్రానైట్‌లో సుధీర్ కుమార్ జన్మదిన వేడుకలు.టీటీడీ బోర్డు సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ ముందస్తు పుట్టినరోజు సందర్భంగా జ్యోతి గ్రానైట్ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు కట్ చేశారు.జ్యోతి గ్రానైట్ సిబ్బంది భారీ గజమాలతో శిద్దా రాఘవరావు దంపతులను,శిద్దా సుధీర్ కుమార్ దంపతులకు



గజమాలతో సత్కరించి ముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ప్రకాశం జిల్లా అర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శిద్దా సుధీర్ కుమార్ ముందస్తు పుట్టినరోజు వేడుకలు.టీటీడీ బోర్డు సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ ముందస్తు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా అర్యవైశ్య సంఘం నాయకులు జలదంకి కృష్ణా రావు అధ్యక్షులు రావూరి కాశీ రంగ జనార్దన్,కొత్తూరి రంగ నాయకులు ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా అర్యవైశ్య సంఘం,వాసవి సేవాదళ్, అర్యవైశ్య యువజన సంఘాలు అర్యవైశ్య మహిళా సంఘం నాయకులు,ఒంగోలు నగర వ్యాపార,వాణిజ్య, గోల్డ్, సిల్వర్, క్లాత్ మర్చంట్, రిటైల్, హెూల్ సేల్ వ్యాపార వర్గాలు, గ్రానైట్ రంగాలకు చెందిన వారు పెద్ద ఎత్తున తరలివచ్చి శిద్దా సుధీర్ కుమార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖుల ముందస్తు శుభాకాంక్షలు,శ్రీ సరస్వతి విద్యాసంస్థల చైర్మన్ ఏ.వి. రమణారెడ్డి, మార్కాపురం ఎమ్.పి.పి.చెంచురెడ్డి,మర్రిపూడి ఎమ్.పి.పి.వెంకట రెడ్డి, దొనకొండ వై.ఎస్. ఆర్.కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్, ముండ్లమూరు ఎమ్.పి.పి.సుంకర బ్రహ్మారెడ్డి శిద్దా సుధీర్ కుమార్‌కు ముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ప్రకాశం జిల్లా ఎన్. జి.ఓ.సంఘం నాయకులు.జిల్లా ఎన్.జి.ఓ. సంఘం నాయకులు శరత్ తో పాటు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు,మహిళా ఉద్యోగులు టీటీడీ బోర్డు సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ కు ముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.టీటీడీ బోర్డు సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ కు ముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో,వేటపాలెం వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కమిటీ సభ్యులు,బొమ్మిశెట్టి కిరణ్ కుమార్, గ్రంధి శ్రీహరి,చలగండ్ల హనుమంతరావు అద్దంకి,తాళ్లూరు,ముండ్లమూరు, తాళ్లూరు, కురిచేడు, దొనకొండ అర్యవైశ్య నాయకులు, దర్శికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు బొగ్గవరపు సుబ్బారావు,నూకల సురేంద్ర పోలీసు ఉద్యోగుల సంఘం నాయకులు,గుప్తాస్ వీరబాబు ఒంగోలు, చీమకుర్తి, దర్శి,మార్కాపురం, పొదిలి,ప్రాంతాలకు చెందిన ప్రముఖులు గ్రానైట్ రంగాలకు చెందిన ప్రముఖులు,వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమకుర్తి కి చెందిన ప్రముఖులు,శిద్దా యూత్ సభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. భారీకేక్ ను శిద్దా సుధీర్ కుమార్ కట్ చేశారు. మీడియా కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు వేల్పుల నాగేశ్వర రావు ఆధ్వర్యంలో ఏ.రాజశేఖర్ మరియు అసోసియేషన్ సభ్యులు టీటీడీ బోర్డు సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ కు ముందస్తు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి సత్కారించారు.అభిమానులు బాణ సంచాతో శిద్దా నివాసం సందడి నెలకొంది వేద పండితులు శిద్దా సుధీర్ కుమార్, శిద్దా రాఘవరావు కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వాదాలు అందచేసారు.

కరెంటు బిల్లుల భారంపై ప్రజల గగ్గోలు: పోతిన మహేష్



విజయవాడపశ్చిమ,అక్టోబర్15, (ఆంధ్రపత్రిక): కరెంట్ బిల్లులు భారం అధికమైపోయి ప్రజలు గగ్గోలు పెడుతున్నారని జనసేన నగర అధ్యక్షులు పోతిన మహేష్ విమర్శించారు. ఆదివారం 48వ డివిజన్‌లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతు చెత్త పన్ను అయితే వేస్తున్నారు గాని చెత్త తీయడం లేదని, అలాగే నీటి కుళాయిలు సరిగా రావడం లేదని, ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వుందని విమర్శించారు. జనసేన 48వ డివిజన్ అధ్యక్షు లు కొరగంజి వెంకటరమణ డివిజన్ ప్రజలు చెత్తపన్ను, భారీ కరెంటు ఛార్జీలు కట్టలేక ఆర్థికంగా ఇక్క ట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేసారు. ప్రజల కష్టాలు పట్టించుకోని ఈ జగన్ ప్రభుత్వాన్ని గద్దెదింపు తామని, అలాగే పశ్చిమ నియోజకవర్గంలో జనసేన నాయకులు పోతిన మహేష్‌ని వచ్చే ఎన్నికల్లో గెలి పించుకుంటామని ప్రజలు చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వేవిన నాగరాజు, పాలేటి మోహన్‌రావు, మరుపిళ్ల సింహాచలం, బత్తుల వెంకటేశ్వరరావు, నోచర్ల పవన్ కళ్యాణ్, సత్తిరాజు,దుర్గాప్రసాద్, దాసిన జగదీష్, జై కృష్ణ, గూడేల దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో దసరా మహోత్సవాలు ప్రారంభం





విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 15(ఆంధ్రపత్రిక): దసరా శరన్నవరాత్రుల సందర్భంగా స్థానిక చిట్టినగర్‌లోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి దేవస్థా నంలో దసరా మహెూత్సవాలు అత్యంత వైభవం గా ప్రారంభమ య్యాయి. ఆదివారం ఉదయం తొలి రోజున అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాల ప్రారంభ సందర్భంగా కమిటీ కోశాధి కారి పిళ్లా శ్రీనివాసరావు మాధవి దంపతులచే కలశ స్థాపన, అమ్మవారికి సారె సమర్పణ, ముత్తైదు వులకు పసుపు కుంకుమ అందజే యడం జరిగింది. అమ్మవారిని విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి దర్శించుకుని పూజలు చేశారు. దసరా సందర్భంగా తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు, ముఖ్యంగా మహిళలు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానానికి చేరుకొని అమ్మవారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాస రావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా పకడ్బందీగా ఏర్పాట్లును చేసినట్లు చెప్పారు. దేవస్థానంలో దసరా ఉత్సవాల కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి సహాయ కార్యదర్శి పొట్నూరి దుర్గాప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొరగంజి భాస్కరరావు, కార్యవర్గసభ్యులు మజ్జి ఈశ్వరరావు, పణుకు రమ, తమ్మిన సూర్యకుమారి, బెవర సాయి సుధాకర్, పోతిన వెంకట ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

దేవీనవరాత్రుల సందర్భంగా ప్రసాదాల పంపిణీ



విజయవాడపశ్చిమ,అక్టోబర్15,(ఆంధ్రపత్రిక):చిట్టినగర్ శ్రీ మహాలక్ష్మమ్మ దేవస్థానం ఎదురుగా నవరాత్రుల సందర్భంగా యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వెయ్యిమంది భక్తులకు పులిహెూర ,చక్ర పొంగలి పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగరాల దేవస్థానం కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు, దేవస్థానం ఆర్గనైజింగ్ సెక్రటరీ కొరగంజి భాస్కరరావు సభ్యులు పోతిన సాంబశివరావు, పోతిన వెంకట ధర్మారావు, యువజనసంఘ నాయకులు పోతిన సురేష్, పిల్లా రవి, పైలా పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీదర్భేశ్వరస్వామి దేవస్థానంలో వైభవంగా దసరా ఉత్సవాలు



విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 15,(ఆంధ్రపత్రిక): దసరా మహెూత్సవాల దృష్ట్యా కొత్తపేట సైకం వారి వీధిలో వున్న శ్రీదర్భేశ్వ రస్వామి వారి దేవస్థానంలో ఆదివా రం అమ్మవారు శ్రీబాలా త్రిపుర సుందరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని పూజలు చేసారు.ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాంపిళ్ల జయప్రకాష్ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లుచేసారు. ఈ సందర్భంగా రాంపిళ్ల జయప్రకాష్ మాట్లాడుతు ఈనెల 15 నుంచి 23వ తేదీ వరకూ శ్రీదర్భేశ్వరస్వామివారి దేవస్థానంలో దసర ఉత్సవాలను వైభవంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేసామని చెప్పారు. దసరా రోజుల్లో పెద్దసంఖ్యలో భక్తులు శ్రీస్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని వారి కృపకు పాత్రులుకావాలని కోరారు. ఆలయ ప్రధాన అర్చకులు మురళి, చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అర్చకులు పూజలు చేసారు.

చంద్రబాబుపై కక్షసాధింపును సహించం



విజయవాడ పశ్చిమ,అక్టోబర్ 15,(ఆంధ్రపత్రిక):చంద్రబాబు ఆరోగ్యం విషయంలో రాజకీయ కక్ష సాధిస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఆగ్రహం వ్యక్తంచేసారు. ఆదివారం తన కార్యాలయంలో మీడియాతో వెంకన్న మాట్లాడుతు వ్యవస్థలను మేనేజ్ చేసి గత 36 రోజులుగా చంద్రబాబును జైల్లో పెట్టారన్నారు. జైలు అధికారులు కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని ఆందోళన వ్యక్తంచేసారు. నారా భువనేశ్వరి ఆవేదనను సజ్జల రామకృష్ణారెడ్డి అవహేళన చేయడం బాధాకరమని అన్నారు. చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులను విమర్శించే అర్హత సజ్జలకు లేదన్నారు. సజ్జల సీఎంఓలో అధికారం ఉందని హద్దుదా టి మాట్లాడుతున్నారని, టీడీపీ ప్రభుత్వం వచ్చాక సజ్జల అక్రమాలను బయటపెడతామని అన్నారు. ఉండవల్లి అరుణ్ కుమార్ ప్యాకేజీ లీడర్‌గా సీఎం జగన్ దగ్గర ప్యాకేజి తీసుకొని చంద్రబాబుపై కేసులు వేస్తున్నారని వెంకన్న ఆరోపించారు. చంద్రబాబుకు హాని జరిగితే చూస్తూ ఊరుకోమని, ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. సమావేశంలో తెలుగుదేశం నాయకులు కొట్టేటి హనుమంతరావు, గణపా రాము, ఉమ్మడి చంటి, గుర్రం కొండ, నాగోతి రామారావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు బొట్టా భాస్కరరావు

అశ్రునయనాలతో వీడ్కోలు



విజయవాడపశ్చిమ, అక్టోబర్ 15, (ఆంధ్రపత్రిక): సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొట్టా భాస్కరరావు శనివారం సాయంత్రం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. అందరి శ్రేయస్సును ఆకాంక్షించే మంచి మనిషిగా పేరున్న భాస్కరరావు మృతి చెందారన్న వార్తతో ఆయన మిత్రులు, కాంగ్రెస్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు తీవ్ర ఆవేదన చెందారు. స్వర్గీయ బొట్టా భాస్కరరావు దుర్గా కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్‌గా,శ్రీ వసంత మల్లికార్జున స్వామి దేవస్థానం (బుద్దువారి గుడి) చైర్మన్‌గా, సిటీ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షునిగా వివిధ పదవులు నిర్వహించి అందరి ప్రశంసలు పొందారు. భాస్కరరావు తండ్రి స్వర్గీయ బొట్టా కొండలరావు కూడా దుర్గా బ్యాంక్ చైర్మన్‌గా గతంలో పనిచేశారు. సోదరుడు బొట్టా కనక సింహాచలం డైరెక్టర్ పనిచేశారు. భాస్కరరావు మృతి పట్ల పలువురు తీవ్రసంతాపం తెలియజేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలకు చెందిన నాయకులు తరలివచ్చి భాస్కరరావు భౌతికకాయానికి నివాళులర్పించారు. కాగా భాస్కరరావు అంతిమయాత్ర అభిమానులు, స్నేహితుల అశ్రునయనాల మధ్య ఆదివారం జరిగింది.

అబ్దుల్ కలాంకు వైసీపీ ఘన నివాళిలు



విజయవాడపశ్చిమ,అక్టోబర్15,(ఆంధ్రపత్రిక): భారతరత్న,మాజీ రాష్ట్రపతి డా.ఏ.పి.జె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు భవానీపురంలోని ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్‌సిపి కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరిగాయి. వైసీపీ జిల్లా అధ్యక్షులు, శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మెన్ షేక్ గౌస్‌మొహిద్దిన్ ఆధ్వర్యంలో జరిగిన అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమంలో భాగంగా కలాం చిత్రపటానికి పుష్పాలతో నివాళులు అర్పించారు. దేశానికి అబ్దుల్‌కలాం చేసిన సేవలు ఎనలేనివని ఘన నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో జైన్ కార్పొరేషన్ చైర్మెన్ మనోజ్ కొఠారి,విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మెన్ తోలేటి శ్రీకాంత్, జిల్లా పార్టీ మహిళా అధ్యక్షురాలు సంపర విజిత, మైనారిటీ నాయకులు జిఎంసి బాషా,కార్పొరేటర్లు ఎండి ఇర్ఫాన్,యరడ్ల ఆంజనేయరెడ్డి,నాయకులు షేక్ బాషి,షేక్ బడేమియా, షేక్ సలీం, షేక్ మస్తాన్, ఎండి మెహమూద్,ఎండి నజీర్,షేక్ యూనిస్,ఎండి ఇక్బాల్, సల్మా సుల్తానా, వద్దాది అనిత, షేక్ సాజిదా,షేక్ ఖాదర్ వలీ, ఎండి ఇంతియాజ్, ఎండి కలాం, యశోధర్, షేక్ యాసిన్, ముత్యాల బాబు,వద్దాది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పేట గ్రంధాలయం నందు అబ్దుల్ కలాం జయంతి



జగ్గయ్యపేట,అక్టోబర్15(ఆంధ్రపత్రిక):ప్రభుత్వ ఆదేశాల మేరకు దసరా సెలవులో విద్యార్థులకు కార్యక్రమంలో భాగంగా గ్రేడ్ 1 శాఖా గ్రంధాలయం జగ్గయ్యపేట నందు ఈరోజు కథల పుస్తకాలు చదివించడం జరిగింది.తదుపరి మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా కలాం చిత్రపటంనకు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించటం జరిగింది. మరియు జగ్గయ్యపేట లైన్స్ క్లబ్ చైర్మన్ మోహన్ బాబు విద్యార్థులకు ఉపయోగపడే 20 పుస్తకాలు గ్రంధాలయం నకు వితరణగా ఇచ్చినా రు. ఈకార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రాజకేశవ ప్రసాద్ లైన్స్ క్లబ్ స భ్యులు ,లైన్స్ క్లబ్ కార్యదర్శి కాశిం సైదా,కృష్ణ మూర్తి, నారాయణరెడ్డి, సత్యనారాయణ, హనుమంతరావు, అమర్నాథ్, వెంకటేశ్వరరావు, గ్రంధాలయ అధికారిణి ఆలేటి.ప్రభ, సిబ్బంది, విద్యార్థులు,పాఠకులు పాల్గొన్నారు.

బోరు పంపు ప్రారంభోత్సవం



జగ్గయ్యపేట,అక్టోబర్15(ఆంధ్రపత్రిక): తిరుమలగిరి గ్రామం బైండ్ల కులస్తుల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు వల్లపు దాసు తిరుపతి రావు మరియు వారి సోదరుడు వల్లపు దాసు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వారి అన్నయ్య కీర్తిశేషులు వల్లపు దాసు జాను జ్ఞాపకార్థం ఈరోజు తిరుమలగిరి గ్రామంలో బుడల జంగాల కాలనీలో ఏర్పాటు చేసిన బోరు పంపు ప్రారంభోత్సవం చేసి కొబ్బరికాయ కొట్టిన ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం శ్రీ రఘురాం. ఈ కార్యక్రమంలో తాళ్లూరు వెంకటేశ్వర్లు, రావూరి విశ్వనా థం, రావూరి శ్రీనివాసరావు, గుమ్మ నరసింహారావు, గుమ్మ మధు, డేవిడ్ పసుపులేటి శ్రీను,కరిసే రవి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ తెలుగు తమ్ముళ్ల ఆందోళన



మైలవరం, (జి.కొండూరు), అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక): చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కి నిరసనగా ఆదివారం నాడు రిలే నిరాహార దీక్షలో జనసేన నాయకులతో కలసి జి.కొండూరు మండల టీడీపీ నేతలు పాల్గొన్నారు. జి.కొండూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన దీక్షలో జనసేన పార్టీ నాయకులతో కలిపి భారీ సంఖ్యలో దీక్షలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అక్రమ కేసులో ఇరుక్కప్పుడు మొట్టమొదట ఆ స్పందించిన ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అని,రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి టీడీపీకి ఆయన మద్దతు ఇవ్వడం శుభ పరిణామం అని తెలిపారు. రాబోయే రోజుల్లో మన కూటమి అధికారంలోకి రావడం ఖాయం, దుష్ట పాలన అంతం చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ దీక్ష కార్యక్రమం లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జువ్వా రామకృష్ణ (రాంబాబు), జనసేన మైలవరం ఇన్చార్జి అక్కల రామ్మోహన్ (గాంధీ), ఏఎంసీ మాజీ చైర్మన్ వుయురు వెంకట నరసింహారావు, జి.కొండూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పజ్జూరు రవికుమార్(వెంకయ్య), లంక రామకృష్ణ వరప్రసాద్, జి.కొండూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు పజ్జూరు బుల్లి తదితరులు పాల్గొన్నారు.

హమాలీ వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయాలి



చీమకుర్తి,అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక):హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుల భాగంగా చీమకుర్తి సివిల్ సప్లై గూడెం వద్ద కార్మికుల నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ హమాలీ వర్కర్స్ అందరికీ పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని చనిపోయిన కార్మికుల రిటైర్ అయిన కార్మికుల పిఎఫ్, పెన్షన్ సమస్యలు పరిష్కారం చేయాలని, బోనస్ 7000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోహమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బింద ఆంజనేయులు, హనుమ,వెంకటేశ్వర్లు, వీరయ్య,సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికారం పంపిణీ



గూడూరు,అక్టోబరు 15(ఆంధ్రపత్రిక):లయన్స్ క్లబ్ గూడూరు వై.జె.పి సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు రోగులకు పౌష్టికారం, దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దాతగా క్లబ్ అధ్యక్షులు ఎస్.ఎల్.ఎన్ స్వామి వ్యవహరించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యుల సహకారంతో క్రమం తప్పకుండా సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. యువత సేవాకార్యక్రమాలపై మొగ్గు చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ గోపీనాథ్ రెడ్డి ఫాస్ట్ రీజన్ చైర్మన్ ఆర్‌వి.రావు మాజీ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, పాస్ట్ జోన్ చైర్మన్ మురళి నాయుడు పసుపులేటి ప్రసాద్, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ గవర్నర్ అధికార పర్యటన



చీమకుర్తి,అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక):రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర గవర్నర్ పర్యటన సందర్భంగా బహిరంగ సభను ఏర్పాటు చేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి అధ్యక్షులు సభకు అధ్యక్షత వహించారు రాష్ట్ర గవర్నర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ అద్దంకి లీవి ప్రసాద్, కార్యదర్శి అంబటి వీరారెడ్డి, కోశాధికారి దుడ్డు శంకర్ తదితరులు పాల్గొన్నారు. రోటరీ క్లబ్ సెక్రటరీ ఏ వీరారెడ్డి మాట్లాడుతూ చీమకుర్తికి రోటరీ క్లబ్ శాశ్వతమైన పనులు అందించిందని అలాగే గాడిపత్తివారిపాలెం ను దత్తత తీసుకొని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, చీమకుర్తిలో 8 కోట్ల 36 లక్షల మహాప్రస్థానాన్ని రోటరీ క్లబ్ బస్టాండ్ ని, మార్కెట్ ని,ఏర్పాటు చేసిందని వీటన్ని టిని గవర్నర్ గారు సందర్శించి చాలా సంతోషాన్ని వ్యక్తప రిచారని అన్నారు. అసిస్టెంట్ గవర్నర్ ప్రసాద్ మాట్లాడుతూ చీమకుర్తిలో జరిగిన టువంటి అభివృద్ధి కార్యక్రమాలు చాలా చక్కగా ఉన్నాయని ఇవన్నీ కూడా ప్రజలు చక్కగా వినియోగించు కొని రోటరీ క్లబ్‌ని దినదినాభివృద్ధి చెందించాలని ప్రజలకు ఇంకా అందుబాటులో ఉండేటటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పి. రామకృష్ణారెడ్డి, గొల్లపూడి వెంకట్రావు, ఎడ్లపల్లి రాంబ్రహ్మం, పోకూరి తిరువెంగళం, మాజీ సెక్రెటరీ పి.శ్రీనివాసమూర్తి, అడుసుమల్లి శ్రీనివాసరావు ముప్పూరి చలమయ్య ఎం.తిరుపతిరెడ్డి, బి.వసంతరావు, దోమల పుల్లయ్య, జి,సుధాకర్. తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

జె.వి.వి ఆధ్వర్యంలో దివ్యాంగులకు కూరగాయలు, గుడ్లు పంపిణీ



గూడూరు,అక్టోబరు 15(ఆంధ్రపత్రిక): గూడూరు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఆదివారం గూడూరు పట్టణంలోని గాంధీ స్మారక పాఠశాల లో కూరగాయలు, గుడ్లును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దాతగా జె.వి.వి ప్రధాన కార్యదర్శి నాగరాజు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భారత్ పెట్రోలియం సుపర్నిడెంట్ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జె.వి.వి.సమాజానికి ఎన్నో మంచి సేవా కార్యక్రమాలను చేపట్టారన్నారు. ఈ సేవా కార్యక్రమానికి నేను కూడా భాగా స్వామ్యం అయినందుకు సంతోషంగా ఉదన్నారు.అనంతరం ఈ కార్యక్రమానికి దాతగా వ్యవహరించిన నాగరాజు ను అభినందించారు.ఈ కార్యక్రమంలో జే.వి.వి.అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్, చెంచునారాయణ, పురుషోత్తమ రావు, గుర్రం విజయ్ బాబు, రాధయ్య, కటకం శ్రీను, నక్కా గోపి, సుబ్రహ్మణ్యం, సుధీర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మాయమాటలు నమ్మి మోసపోవద్దు

(మొదటిపేజీ తరువాయి)

నెలల్లో లక్ష ఎకరాలకు నీళ్లు వస్తాయని తెలిపారు. ప్రాజెక్టులు, చెక్ డ్యామ్‌లతో భూగర్భ జలాలు పెరిగాయని వివరించారు. వీరభద్ర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని, ఎల్కతుర్తిలో బస్టాండ్, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేస్తామని, శనిగరం ప్రాజెక్టుకు మరమ్మతులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు."మాయమాటలు నమ్మి మోసపోవద్దు.. ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలు తెలివిగా ఆలోచించాలి. కొన్ని పార్టీలు వచ్చి మాయమాటలు చెప్తాయి. ఒక్క అవకాశం ఇవ్వమని కాంగ్రెస్ పార్టీ అడుగుతోంది. పదిసార్లు అవకాశాలు పొందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని అంధకారం చేసింది. స్పష్టమైన అవగాహనతో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి. తొమ్మిదేళ్ల క్రితం తెలంగాణ ఎలా ఉండేది.. ఇప్పుడు ఎలా ఉంది. 9 ఏళ్ల క్రితం విద్యుత్ కొరత, సాగునీరు, తాగునీరు లేదు. రాష్ట్రం నుంచి లక్షలాది ప్రజలు వలస వెళ్లేవారు. సమస్యల పరిష్కారానికి కొన్ని నెలల పాటు మేధోమథనం చేశాం. అందరి సహకారంతో రాష్ట్రాన్ని ఎన్నో అంశాల్లో నంబర్ వన్‌గా నిలిపాం. వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో మనకు ఎవరూ సాటి రారు. ఇప్పటి వరకు సాధించిన విజయాలు ఇలాగే కొనసాగాలి. రైతు బంధుతో రాష్ట్ర వ్యవసాయ విధానమే మారిపోయింది. 95 నుంచి 105సీట్లు గెలవడానికి హుస్నాబాద్ సభ నాంది కావాలి" అని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు.

దిల్లీలో భూప్రకంపనలు..

(మొదటిపేజీ తరువాయి)

ఆందోళన కలిగిస్తోంది.ఈ మధ్యాహ్నం సమయంలో దిల్లీ- ఎన్‌సీఆర్ పరిసర ప్రాంతాల్లో కొద్దిసేపు భూమి బలంగా కంపించడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. భయంతో జనం తమ ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసిన వీడియోలను పలువురు నెటిజన్లు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తున్నారు. ఈ సాయంత్రం 4.08గంటల సమయంలో దిల్లీ పొరుగున ఉన్న హరియాణాలోని ఫరీదాబాద్‌లో భూకంప తీవ్రత రిక్టర్‌స్కేలుపై 3.1గా నమోదైనట్టు జాతీయ భూకంప కేంద్రం పేర్కొంది.

ప్రభుత్వ వైఖరి అమానవీయం

(మొదటిపేజీ తరువాయి)

ఆరోగ్య పరిస్థితిపై వైకాపా ప్రభుత్వ వైఖరి అమానవీయం.ఆయన ఆరోగ్య సమస్యలపై మానవతా దృక్పథంతో వ్యవహరించాలి. ఆరోగ్యం విషయంలో రాజకీయ కక్ష ధోరణి సరికాదు. వైద్యుల నివేదికలను పట్టించుకోకపోవడం సరికాదు. జైళ్లశాఖ అధికారుల వ్యాఖ్యలు ప్రభుత్వ వైఖరిని సూచిస్తున్నాయి. చంద్రబాబు ఆరోగ్యం విషయంలో ప్రభుత్వమే బాధ్యత వహించాలి" అని పవన్ వెల్లడించారు.మరోవైపు చంద్రబాబు ఆరోగ్యంపై ఆయన కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఆరోగ్య పరిస్థితిపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని వారు జైలు అధికారులను కోరారు. తాజా నివేదికను ఇప్పటివరకు కుటుంబసభ్యులకు ఇవ్వకపోవడంపై తెదేపా నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

న్యాయానికి సంకెళ్లు

(మొదటిపేజీ తరువాయి)

వరకు నిరసన వ్యక్తం చేశారు. ఈ దృశ్యాలను వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. రాజమహేంద్రవరం తేదేపా కార్యాలయం వద్ద జరిగిన 'న్యాయానికి సంకెళ్లు' నిరసన కార్యక్రమంలో నారా భువనేశ్వరి, బుచ్చయ్య చౌదరి, చిన రాజప్ప, కోటేశ్వరరావు, విశాఖలో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, విజయవాడలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో పార్టీ కార్యకర్తలు, చంద్రబాబు అభిమానులు నిరసనలో పాల్గొని.. 'బాబుతోనే నేను' అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. చంద్రబాబును అక్రమంగా జైల్లో పెట్టి, ప్రాణహాని తలపెట్టాలని కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. జగన్ గుబగుయ్యిమనిపించేలా 'న్యాయానికి సంకెళ్లు' కార్యక్రమానికి భారీ స్పందన వచ్చిందన్నారు. చంద్రబాబును అరెస్టు చేసిన 37 రోజులైనా ఇప్పటి వరకు ఒక్క ఆధారం కూడా చూపించలేకపోయారన్నారు. చంద్రబాబు బరువు తగ్గలేదని అబద్ధాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. ఆయన ఆరోగ్యం ఆందోళనకరంగా ఉన్నా.. వైద్య నివేదికను అధికారులు ఇవ్వట్లేదన్నారు.

కలిసే పోటీ చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

యనమల రామకృష్ణుడు, పయ్యావుల కేశవ్, పితాని సత్యనారాయణ, తంగిరాల సౌమ్య ఉన్నారు. తెదేపా-జనసేన కార్యక్రమాలను ఈ కమిటీ సమన్వయం చేయనుంది. వచ్చే ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని రెండు పార్టీలు ఇప్పటికే ప్రకటించాయి.తెదేపాతో సమన్వయం చేసుకునేందుకు జనసేన పార్టీ తరఫున ఇప్పటికే ఒక కమిటీని ప్రకటించారు. జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ఈ కమిటీ పనిచేస్తుందని పవన్ కల్యాణ్ తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు స్పీకర్‌గా పనిచేసిన ఆయన అనుభవం ఇందుకు ఉపయోగపడుతుందన్నారు

జన సైనికులకు సభ్యత్వ నమోదు కిట్లను పంపిణీ చేసిన బర్మా ఫణిబాబు



నూజివీడు,అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక): ఏలూరు జిల్లా నూజివీడు పట్టణంలో జనసేన సభ్యత్వ కిట్లను నియోజకవర్గ జనసేన నేత బర్మా ఫణి బాబు నేడు కార్యకర్తలకు అందజేశారు.. ఈ సందర్భంగా బర్మా ఫణి బాబు మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలకు ఎటువంటి అన్యాయం జరగకుండా వారికి అండగా ఉండడానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ పాలసీతోపాటు 50 వేల రూపాయల మెడికల్ ఇన్సూరెన్స్ ను కూడా అందజేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాపు సంక్షేమ సేన అధ్యక్షులు, జనసేన నాయకులు ఏనుగుల వెంకటేశ్వరరావు, తోట వెంకటరావు, సూరిశెట్టి శివ, ఏనుగుల చక్రి, పాశం నాగబాబు మరియు జనసైనికులు పాల్గొన్నారు..

కాంగ్రెస్ హామీలను కేసీఆర్ కాపీ కొట్టారు: రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక): కాంగ్రెస్ ఇచ్చిన హామీలను కాపీ కొట్టి సీఎం కేసీఆర్ భారాస ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించారని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు.ఆదివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు."కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించగానే కేసీఆర్ తమ అభ్యర్థులకు బీఫారాలు ఇచ్చారు. 115 మంది అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్ 51 మందికే బీఫారాలు ఎందుకిచ్చారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీలు చూడగానే సీఎం కేసీఆర్‌కు చలిజ్వరం వచ్చింది. ఇతర పార్టీల మేనిఫెస్టోలను కాపీ కొట్టేందుకే ఆయనకు సమయం సరిపోతోంది. కేసీఆర్ నిరంతరం మద్యం, మైనింగ్, ల్యాండ్ మాఫియా ద్వారా ఎలా సంపాదించాలనే ఆలోచనలు చేస్తుంటారు. కాంగ్రెస్ ప్రకటించిన హామీలనే కేసీఆర్ ఒక్కో వెయ్యి పెంచుతూ కాపీ కొట్టారు. స్వంతంగా ఆలోచన చేసే శక్తిని కేసీఆర్ కోల్పోయారు. పరాన్నజీవిగా మారిపోయారు. కాంగ్రెస్ ప్రకటించిన హామీలు అసాధ్యం అని చెప్పిన కేసీఆర్ ఇప్పుడు మేనిఫెస్టోలో ఎలా పెట్టారు? ఒకప్పుడు కేసీఆర్ అడుగుల్లో ఇతర పార్టీలు నడుస్తాయని అనేవారు. ఆలోచనలు క్షీణించిన కేసీఆర్ ఇప్పుడు కాంగ్రెస్‌ను అనుసరిస్తున్నారు. కాంగ్రెస్‌ను విమర్శించే అర్హతను భారాస నేతలు కోల్పోయారు. ఎన్నికల్లో ఓటర్లకు చుక్క మందు పోయకుండా, అణాపైసా పంచకుండా ఎన్నికల్లో కొట్లాడుదామని సీఎం కేసీఆర్‌కు సవాల్ విసురుతున్నా. దీనిపై 17వ తేదీ మధ్యాహ్నం అమర వీరుల స్థూపం వద్ద .. మేం ఎన్నికల్లో డబ్బు, మద్యం పంపిణీ చేయబోమని ప్రమాణం చేస్తా. కేసీఆర్ కూడా వచ్చి ప్రమాణం చేయాలి" అని రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.కాంగ్రెస్ డిక్లరేషన్లు, 6 గ్యారెంటీలను భారాస అధ్యక్షుడు కేసీఆర్ కాపీ కొట్టారని ఆ పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మాణిక్ రావు ఠాక్రే ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అన్నీ సాధ్యమయ్యే హామీలే ఉంటాయన్నారు.

గాజా సంక్షోభం

(మొదటిపేజీ తరువాయి)

గుక్కెడు మంచి నీరే అక్కడి పౌరుల జీవన్మరణ అంశంగా మారింది. మరోవైపు తీవ్ర గాయాలపాలైన బాధితులతో స్థానిక ఆసుపత్రులు కిక్కిరిసిపోతున్నాయి. ఇంధనం, అత్యవసర ఔషధాలు, ఇతర వైద్య సామగ్రి కొరతతో వైద్యులు కూడా చేతులెత్తేయాల్సిన దుస్థితి నెలకొంది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే.. ఆసుపత్రుల్లోనే వేల మంది బాధితుల ప్రాణాలు గాల్లో కలిసిపోయే ప్రమాదముందని స్థానిక వైద్యులు హెచ్చరిస్తున్నారు.గాజాపై వైమానిక దాడులను ఉధృతం చేసిన ఇజ్రాయెల్ సేనలు.. భూతల దాడులకూ సిద్ధమయ్యాయి. గాజా ఉత్తర ప్రాంతంలోని వారంతా దక్షిణం వైపు తరలివెళ్లాలని ఐడీఎఫ్ హెచ్చరించింది. ఇందుకు డెడ్‌లైన్ కూడా విధించింది. దీంతో లక్షల సంఖ్యలో పాలస్తీనీయులు సురక్షిత ప్రాంతాలకు వెళ్తున్నప్పటికీ.. ఆసుపత్రుల్లోని రోగులను తరలించడం అసాధ్యంగా మారింది. మరో రెండు రోజుల్లో అక్కడి ఆసుపత్రుల్లోని ఇంధనం పూర్తిగా నిండుకుంటుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. ఇంక్యుబేటర్లు, ఐసీయూల్లోని చిన్నారులతోపాటు అత్యవసర చికిత్స తీసుకుంటున్న వేలమంది పాలిట ఇది మరణశిక్షతో సమానం అవుతుందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఉత్తర గాజాలోని ఆసుప్రతుల్లో ఉన్న రోగులను అక్కడే వదిలేసి వెళ్లలేక.. అక్కడినుంచి తరలించి వారి ప్రాణాలను




ప్రమాదంలో నెట్టలేక వైద్య సిబ్బంది దిక్కుతోచని స్థితిలో ఉన్నారని పేర్కొంది.భీకర దాడులతో అతలాకుతలమవుతోన్న గాజాలో కనీస వసతులు కరవయ్యాయి. ఆ ప్రాంతాన్ని మొత్తం ఇజ్రాయెల్ దిగ్బంధం చేయడంతో వారం రోజులుగా ఇంధనం, ఆహారం, ఔషధాల సరఫరా నిలిచిపోయింది. మరోవైపు ఇజ్రాయెల్ దాడులతో అక్కడి సరఫరా వ్యవస్థలన్నీ దెబ్బతిన్నాయి. కరెంటు లేక వాటర్ ప్లాంటులు, మంచినీటి సరఫరా వ్యవస్థలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో తాగునీరు దొరకడం కష్టంగా మారింది. అక్కడక్కడ వచ్చే నీరు కూడా కలుషితం కావడంతో తాగలేని పరిస్థితి తలెత్తింది. 'నా ఇద్దరు (మూడు, ఐదేళ్ల వయసున్న) పిల్లలకే మంచి నీటిని అందిస్తున్నా. నేను మాత్రం కొన్నే తాగుతున్నా. అంతేకాదు రెండురోజులకు ఓసారి మూత్ర విసర్జన చేస్తున్నా' అని అమల్ అబు యహియా అనే ఓ 25 ఏళ్ల గర్భిణి పేర్కొనడం అక్కడి పరిస్థితికి అద్దం పడుతోంది. ఐరాస శరణార్థి శిబిరాల్లోనూ పరిస్థితులు దారుణంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రపంచ ఆహార కార్యక్రమంలో భాగంగా వీరికి అందించే ఆహార సరఫరాలోనూ ఆటంకం ఎదురవుతోంది.ఇదిలా ఉంటే, గాజాపై భూతల దాడులకు సిద్ధమైన ఇజ్రాయెల్ రక్షణ దళం.. ఉత్తర ప్రాంతం మొత్తం నాశనం చేసేందుకు సిద్ధమైంది. అక్కడి పౌరులంతా తక్షణమే ఖాళీ చేయాలని ఇప్పటికే హెచ్చరికలు జారీచేసింది. దీంతో ఈ దాడులు మరింత తీవ్రతరం కానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే లక్షల మంది సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. ఇరువైపుల దాడుల్లో మరణించిన వారి సంఖ్య 3600 చేరినట్లు సమాచారం.

పల్నాడు జిల్లాలో క్రీ.పూ 4000 నాటి శిలాయుగపు చిత్రకళ

- ◆ కొప్పునూరులో బయటపడిన శిలాయుగపు చిత్రకళ
- ◆ మాచర్ల మండలంలో బయల్పడిన 6000 సం.. నాటి దుప్పి చిత్రం
- ◆ పల్నాడు జిల్లాలో 6000 సంవత్సరాల నాటి శిలాయుగపు చిత్రం
- ◆ కాపాడుకోవాలంటున్న పురావస్తు పరిశోధకుడు డా. ఈమని శివనాగిరెడ్డి

మాచర్ల /విజయవాడ ,అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక): పల్నాడు జిల్లా, మాచర్ల మండలం, కొప్పునూరు పొలిమేర గుండాలలో శిలాయుగపు చిత్రకళ వెలుగు చూసిందని, పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్, సిఈఓ, డా. ఈమని శివనాగిరెడ్డి తెలిపారు. పురాతన అవశేషాలు, వారసత్వ కట్టడాలను గుర్తించి, స్థానికులకు అవగాహన కల్పించే 'ప్రిజర్వ్ హెరిటేజ్ ఫర్ పోస్టరిటీ 'కార్యక్రమంలో భాగంగా, మాచర్ల మండలం, కొప్పునూరు గ్రామ శివారులోని గుండాల వద్ద గల వీరుల వాగు వద్ద గల కాకతీయుల కాలపు శిధిల వెంకటేశ్వర ఆలయాన్ని పరిశీలిస్తుండగా, వాగులో కొత్త రాతియుగపు దుప్పి బొమ్మను అనుకోకుండా కనుక్కోవడం జరిగిందన్నారు. మాచర్ల చరిత్రకారుడు, పావులూరి సతీష్, రమేష్ , కొప్పునూరుకు చెందిన స్థానిక యువకుడు, దుర్గంపూడి యుగనాథ్ రెడ్డి, బుద్ధవనం ప్రాజెక్టు అధికారి, డి.ఆర్. శ్యాంసుందర రావు బృందంతో కలిసి, వాగులో తిరిగి వస్తుండగా, శిలాయుగపు రాతి ఆవాసపు గోడపై 20,15 సెంటీమీటర్ల పొడవు, ఎతులతో ఉన్న దుప్పి చిత్రం కనిపించిందన్నారు. కొత్త రాతియుగపు ప్రజలు వారు నిత్యం వాడే రాతి పనిముట్లతో రాతిచరియ కప్పుపై వరసగా కొట్టి, చక్కటి కొమ్ములున్న దుప్పి బొమ్మను తీర్చిదిద్దారని, కొంచెం దూరంలో కొత్త రాతియుగపు రాతి పనిముట్లు తయారు చేసుకొన్న ఫ్యాక్టరీ స్థలం ఉందని ఆయన చెప్పారు. అదే వీరుల వాగులో ఉన్న మరో రాతి ఆవాసం పై, తెల్ల



జిగురు రంగుతో ముద్రించిన రెండు చేతి ముద్రలు ఉన్నాయని, సమీప పొలాల్లో ఉన్న ఇనుప యుగపు సమాధుల వల్ల ఈ చేతి ముద్రలు క్రీ.పూ. 1000 సంవత్సరాల నాటివని శివనాగిరెడ్డి చెప్పారు. వాగు బయట గల పొలాల్లో శాతవాహన కాలపు ఇటుకలు, మట్టి పాత్రల అవశేషాలను కూడా గుర్తించామని తద్వారా, కొప్పునూరు గ్రామానికి శిలాయుగం నుండి శాతవాహన కాలం వరకు చరిత్ర ఉందని, ఈ పురావస్తు ఆధారాలను కాపాడుకొని భవిష్యత్ తరాలకు అందించాలని, కొప్పునూరు గ్రామస్తులకు శివనాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

నేడే కలెక్టరేట్లో స్పందన కార్యక్రమం

కృష్ణాజిల్లా కలెక్టర్ పి రాజాబాబు



మచిలీపట్నం అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక): కృష్ణా జిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10: 30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించవచ్చునని కలెక్టర్ పి. రాజా బాబు పేర్కొన్నారు.

న్యాయానికి సంకెళ్లు.. సిగ్గు సిగ్గు!



అవనిగడ్డ, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆదివారం అవనిగడ్డ ప్రధాన సెంటర్లో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో 'న్యాయానికి సంకెళ్లు.. సిగ్గుచేటు' అంటూ చేతులను గొలుసులు తాళ్లతో కట్టుకొని నిరసన తెలిపారు. అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ ఆఫీసు నుండి ప్రధాన సెంటరు వరకు చేతులకు సంకెళ్లు వేసుకొని ర్యాలీ నిర్వహించారు. ప్రధాన సెంటర్లో మోకాళ్ళ మీద నిలబడి నిరసనలు వ్యక్తం చేశారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో కూర్చోబెట్టడం సైకో ముఖ్యమంత్రి కక్ష సాధింపు చర్య అని ముఖ్యమంత్రిని ఇంటికి సాగనంపాలని నినాదాలు చేశారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, బండే కనకదుర్గ, కర్ర సుధాకర్, మాచవరపు ఆదినారాయణ, బ%శీ%డే రాఘవ, మండలి రామ్మోహన్రావు, ఘంటసాల రాజమోహన్రావు, లుక్కా పిచ్చయ్య, అన్నపురెడ్డి లక్ష్మీనారాయణ, బచ్చు రఘునాథ్, బచ్చు మల్లికార్జునరావు, తుంగల బాలకృష్ణ, కొల్లూరి వాసు, షేక్ బాబావాలి, గుగ్గిలం శ్యాంకుమార్, మెగావత్ గోపి, మండలి శేషగిరిరావు, చిన్ను బాబురావు, గరికపాటి హరి, విశ్వనాధుని మురళి, జటావత్ శ్రీను, మొగల్ మురాద్, ఎలవర్తి చిన్న, పరిమిశెట్టి బాబు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన కార్యక్రమాలు తెలియజేశారు..

రావిచర్లలో న్యాయానికి సంకెళ్లు నిరసన



నూజివీడు,అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక): న్యాయానికి సంకెళ్లు కార్యక్రమం సందర్భంగా నూజివీడు మండలము రావిచర్ల గ్రామంలో ఆదివారం రాత్రి గ్రామ మహిళలు, నాయకులు కార్యకర్తలతో కలసి టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి మద్దతుగా చేతులుకి సంకెళ్లు వేసుకుని నిరసన తెలుపుతున్న సీనియర్ నాయకులు కాపా శ్రీనివాసరావు, నాయకులు లావు ప్రసాదరావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మరొక్క మారు ముఖ్యమంత్రిగా దీవించండి : రోజా

బంటుమిల్లి,అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక): పెడన నియోజకవర్గం వైయస్సార్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశానికి జిల్లా ఇన్చార్జి మంత్రి రోజా హాజరయ్యారు. ఈ సమావేశానికి బంటుమిల్లిమండల కన్వీనర్ సుజ్ఞానం మహేష్ అధ్యక్షత వహించారు. ముందుగా జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఇస్తున్న సంక్షేమ పథకాలను చూసి మరొకరు జగన్ని ముఖ్యమంత్రిగా మంత్రిగా జోగి రమేష్‌ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈసారి పదవులు రాని కార్యకర్తలకు వచ్చేసారి న్యాయం జరుగుతుందని వారికి ఆర్థికంగా అండగా ఉంటామని తెలియ జేశారు. తెలుగుదేశం జనసేన నాయకులు చెప్పే మాటలు విని వారి ప్రలోభాలకు లొంగకుండా ఉండాలని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. తర్వాత జోగి రమేష్ మాట్లాడుతూ మంత్రి ఆర్కే రోజా తెలుగుదేశంలో ఉండగా ఎన్నో అవమానాలు పొందిందని అవమానాలన్నిటిని దాటుకుని వైఎస్ఆర్సిపి లోకి వచ్చిన తరువాతబంగారు భవిష్యత్తు వచ్చిందని, అసెంబ్లీ నుంచి చంద్రబాబు బయటకు రోజా లోపలికి వచ్చారని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి జగన్ సంక్షేమ పథకాలను చూసి జగన్ను మరొక్కమారు ముఖ్యమంత్రిగా దీవించాలని ప్రజలను ఉద్దేశించి అన్నారు. తర్వాత మాట్లాడిన రోజా తాను తెలుగుదేశం లో ఉన్నప్పుడు చాలా అవమానపడ్డానని అందరూ తనను ఐరన్ లాగా గాని ఏడిపించే వారిని అలాంటి సమయంలో జగనన్న తనను ఒక చెల్లిగా దగ్గరకు తీసుకుని ఎమ్మెల్యేని చేసి ఇప్పుడు మినిస్ట్రీ ఇచ్చి తన్ను గోల్డెన్ లెగ్ చేశారని అలాంటి జగనన్న రుణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేనని చెప్పుకొచ్చారు. చంద్రబాబుని నమ్ముకున్న వాళ్ళం జైలు పాలు అవుతారని జోస్యం చెప్పారు ఈసారి దసరాకి ముందే పగటివేషగాళ్ళు వచ్చి ఏ ఏ మాయ మాటలు చెప్తారని పరోక్షంగా పవన్ కళ్యాణ్



ఉద్దేశించి ప్రసంగించారు.తెలుగుదేశం తెలుగుదేశం జనసేన ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు ఏమి చేస్తారు అనేది కాకుండా వైసిపి వాళ్లని బట్టలూడదీస్తాం జైల్లో పెడ తాం అని అంటున్నారని మమ్మల్ని జైల్లో పెట్టడానికి ప్రజలుగా మీరు వాళ్లకి ఓట్లు వేయాల అని ప్రజల ఉద్దేశించి అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి రోజాతో పాటు గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పామర్రు ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ మరియు జోగి రమేష్ తనయుడు జోగిరాజీవ్ మరియు జడ్పీటీసీలు ఎంపీటీసీలు మండల కన్వీనర్లు, వైయస్సార్సీపి కి సంబంధించిన కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మండల కన్వీనర్ సుజ్ఞానం మహేష్‌కి మంత్రులు అభినందనలు తెలియజేశారు.

విద్వేషాలను ఆపి ప్రగతిని సాధించండి

జనచైతన్య వేదిక



గుంటూరు, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : ఆంధ్రప్రదేశ్ లో విద్వేషాలను, వేధించడం, వెంటాడటం, ప్రతిపక్ష నేతలపై దాడులు చేయటం లాంటి దుశ్చర్యలను ఆపి ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి కోసం కృషిచేయాలని జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది. ఈనెల 15వ తేదీన ఆదివారం ఉదయం గుంటూరు లోని జనచైతన్య వేదిక హాలులో జరిగిన మీడియా సమావేశంలో జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తో పాటు ప్రముఖ వైద్యులు డా.యర్రా నాగేశ్వరరావు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. రాధాకృష్ణమూర్తి, ప్రోగ్రెసివ్ ఫోరం ఉపాధ్యక్షులు మురళి కృష్ణారావు తదితరులు ప్రసంగించారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ గత 53నెలలుగా ఆంధ్రప్రదేశ్ లో నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులు నత్తనడకన నడుస్తున్నాయని పోలవరం, వెలుగొండ, హంద్రీనీవా, వంశధార లాంటి ప్రాజెక్టులను పూర్తి చేయలేకపోతున్నారన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో నీటిపారుదల ప్రాజెక్టులకు 5శాతం లోపే కేటాయించి అందులో సగం మాత్రమే ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో స్థానిక ప్రభుత్వాలు అధ్వాన్న స్థితిలో ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం 14, 15 వ ఆర్థిక సంఘం ద్వారా అందిస్తున్న నిధులను సైతం రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళిస్తుందని అన్నారు. పంచాయతి సర్పంచులు నిధులు, విధులు లేక ఉత్సవ విగ్రహాలుగా మారినారన్నారు. సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థలు సమాంతర వ్యవస్థలుగా మారి గ్రామ సర్పంచ్ కు విలువలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో ఉత్పాదక వ్యయం కన్నా అనుత్పాదక వ్యయం పెరుగుతూ 10లక్షల కోట్ల అప్పుతో అప్పుల ఊబిలోకి నెట్టివేయబడిందని ప్రతినెల 7వేల కోట్లకుపైగా వడ్డీ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. దక్షిణాది రాష్ట్రాలన్నింటిలో తలసరి ఆదాయంలో ఆంధ్రప్రదేశ్ అట్టడుగున ఉందని, ఉపాధి కల్పనలో అధమ స్థానానికి చేరిందని, అక్షరాస్యతలో దేశంలోనే 32వ స్థానంలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల ప్రజలకు గతంలో అమలవుతున్న 27రకాల సంక్షేమ పథకాలను రద్దుచేయడం ద్వారా ఆయావర్గాల అభ్యున్నతికి గండిపడిందన్నారు. స్వదేశీ, విదేశీ పెట్టుబడులు రాబట్టలేక పోతున్నారని మరోవైపు రాష్ట్రం నుండి పెట్టుబడులు తెలంగాణ, కర్ణాటక లకు తరలిపోతున్నాయన్నారు. ఆదానికి ఆంధ్రప్రదేశ్ ను ధారాదత్తం చేస్తూ కృష్ణపట్నం, గంగవరం పోర్టులు బీచ్ శాండ్ మైనింగ్, ఫ్లైయాష్ లను అప్పనంగా ఇస్తున్నారని తెలిపారు. గంగవరం పోర్ట్ లో రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న 10.4 శాతం వాటాను కేవలం 645 కోట్లకే ఆదాని గ్రూపుకు ఇవ్వడం దురదృష్టకరం అన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని విశ్వవిద్యాలయాల్లో, విద్యాసంస్థలలో బోధన , బోధనేతర సిబ్బంది నియామకాలు జరుగకపోవడం, పరీక్ష నిర్వహించకపోవడం వలన విద్యప్రమాణాలు తగ్గిపోయాయన్నారు. ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. రాధాకృష్ణమూర్తి ప్రసంగిస్తూ నేటి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలు తెలుపుకొనేందుకు అవకాశం ఇవ్వడం లేదని, దమ్ముంటే మా ప్రభుత్వం ఉన్నంతకాలం నిసనలు చేయొద్దని ఒక చట్టం చెయ్యండని పేర్కొన్నారు. విద్యుత్ చార్జీలు దాదాపు 7సార్లు పెంచడం వలన సామాన్యులకు, పారిశ్రామిక వేత్తలకు పెనుభారంగా మారిందన్నారు. పోలీస్, రెవెన్యూ వ్యవస్థలు అధికార పార్టీ నేతల చేతుల్లో కీలు బొమ్మలుగా మారాయని, ప్రతిపక్ష నేతలపై, కార్యకర్తలపై దాడులు పెరుగుతు న్నాయని చట్టం అధికార పార్టీకి చుట్టంగానూ ప్రతిపక్షాలకు శత్రువుగా మారటం ద్వారా ప్రజాస్వామ్యానికి, భావప్రకటన స్వేచ్ఛకు అవరోధంగా మారినాయన్నారు.

ప్రోగ్రెసివ్ ఫోరం ఉపాధ్యక్షులు కె.వి.బి. మురళి కృష్ణారావు ప్రసంగిస్తూ గత నెలరోజులుగా ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడి పోలీసులు, న్యాయవాదులు, న్యాయమూర్తులు, మీడియా, అంతా అక్రమ కేసుల విచారణలోనే నిమగ్నం కావడం విచారకరమన్నారు.

రాజధానిపేరుతో మూడుముక్కలాటకు స్వస్తి పలికి గతంలో అంగీకరించిన అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేయాలని కోరారు. సుప్రీంకోర్టులో రాజధాని విషయంలో విచారణ జరుగుతుండగా పరోక్షంగా విశాఖకు ప్రభుత్వ కార్యాలయాలను, శాఖాధిపతులను పంపాలని చేస్తున్న కుటిల ప్రయత్నాలను ఆపాలని కోరారు.

ఇంజనీరింగ్ కార్మికుల
సమస్యలు పరిష్కరించాలి



హిందూపురం, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : నాన్ పిహెచ్ వర్కర్లకి కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని ఆర్. ఎం. ఎస్. ఫంక్షన్ హాలులో ఏఐటియుసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ మున్సిపాలిటీలలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ విభాగంలో, ఆఫీసు సిబ్బందితో కూడిన రాష్ట్ర సదస్సులో ఔట్సోర్సింగ్ సిబ్బందికి కనీస వేతనాలు రూ.26 వేల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దశాబ్దాల తరబడి మున్సిపల్ రంగంలో ఫిట్టర్లు,ప్లంబర్లు, ఎలక్ట్రిషన్లు, పార్కు కూలీలు టౌన్ ప్లానింగ్ లోను ఇలా వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బందికి వేతనాల పెంపుల్లో ఏ ప్రభుత్వం వచ్చినా తీరని అన్యాయమే జరుగుతుందన్నారు. జిఓ ఎంఎస్ నెంబర్ 7 ప్రకారం వీరికి వేతనాలు చెల్లించకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారని పేర్కొన్నారు. ఒక సీరియల్స్ తప్ప ప్రభుత్వం సెలవు దినాలు, జాతీయ సెలవు దినాలు, పండుగ సెలవు దినాలు వీటిని సిబ్బందిని ప్రభుత్వం దూరం పెట్టడం కార్మిక చట్టాల ఉల్లంగానే నని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు చాలీ చాలని వేతనాలు ఇస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా వర్తింపచేయడం లేదన్నారు. 60 సంవత్సరాలు పూర్తైన కార్మికులను తొలగించారు. ఆ స్థానంలో వారి కుటుంబ సభ్యులను తీసుకోవాలన్నారు,ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని దశలవారి అందోళనలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆసుల రంగనాయకులు,ఏఐటియూసి జిల్లా గౌరవాధ్యక్షులు వేమయ్య యాదవ్,బండి ఆనందరాజు,ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రాజేష్ గౌడ్, ఉపాధ్యక్షులు కల్లూరు జాన్, మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకుల సురేష్,అబ్బాస్,వేణు,రంగనాథ్,అఖిల్, రంజాని,ఉదయ్, నాగలక్ష్మి, వరదరాజులు, నరేష్, సుబ్రహ్మణ్యం, ఏఐటియుసి నాయకులు ఆంజనేయులు, బాబు, మారుతి రెడ్డి, జబిఉల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


జగన్ మళ్ళీ సీఎం కావడం చారిత్రక అవసరం
పేదరిక నిర్మూలనకు అదే చక్కని పరిష్కారం

పదవులు అలంకారప్రాయం కాదు అభినందన సభలో ప్రభుత్వ విప్ అప్పిరెడ్డి



గుంటూరు, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : మన కోసం కాదు మన పార్టీ కోసం అంతకన్నా కాదు పేద ప్రజల అభ్యున్నతి కోసం వైయస్ జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి అవ్వాల్సిన ఛారిత్రక అవసరాన్ని గట్టిగా చాటి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి తెలిపారు. రానున్నవి పేదల జీవితాల్లో సమూల మార్పులకు శ్రీకారం చుట్టనున్న ఎన్నికలని ఆయన పేర్కొన్నారు. ఆ ఎన్నికల్లో పెత్తందారుల పక్షాన అన్ని రాజకీయ పార్టీలు ఏకమై సర్వశక్తులు ఒడ్డుతున్నాయనీ పేదల వైపు వైయస్ జగన్ ఒంటరి పోరాటం చేస్తున్నారనీ ఆయన చెప్పారు. ఆయనకు అండగా నిలబడడం ద్వారా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పూనుకోవాలని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్‌గా నియమితులైన లేళ్ళ అప్పిరెడ్డి అభినందన సభ జరిగింది. ఆదివారం బండ్ల పున్నారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తాడికొండ నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీ, ఎమ్పీటీసీలు, ఎంపీపీలు, మార్కెట్‌యార్డు ఛైర్మన్లు, మాజీ ఛైర్మన్లు, జేసీఎస్ మండల కన్వీనర్లు, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, తాడికొండ నియోజకవర్గ ముఖ్య నేతలు పాల్గొని లేళ్ళ అప్పిరెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో అసమానతలు రూపుమాపేందుకు విద్య, వైద్యం ఆవశ్యకతను మొట్ట మొదటిసారి గుర్తించిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్‌మెంట్ తదితర పథకాలతో పేదల స్థితిగతుల్లో మార్పు దిశగా ఒకడుగు ముందుకు వేస్తే విప్లవాత్మకమైన సంస్కరణలతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ నాలుగడుగులు ముందుకు వేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంలో కార్పొరేట్ విద్యను అందరికీ ఉచితంగా అందించడం ద్వారా సమాజంలో అవిద్య తొలగింపుకు అంకురార్పణ చేసినట్లు చెప్పారు. అన్ని రకాల వ్యాధులను ఆరోగ్యశ్రీలో చేర్చడమే కాక జగనన్న ఆరోగ్య సురక్ష పేరిట గ్రామాగ్రామాన ఇంటింటికీ అధునాతన వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చారని ఆయన వివరించారు. గతంలో పేదల ఇళ్ళ స్థలాల కోసం కమ్యూనిస్టులు రోజుల తరబడి రోడ్లెక్కి ఆందోళన చేసేవారనీ ఇప్పుడా దుస్థితి లేదనీ స్వయంగా ప్రభుత్వమే 31లక్షల మంది అర్హులైన పేదలను గుర్తించి వారందరికీ సొంత స్థలంతో పాటు అందులో ఇళ్ళు కూడా నిర్మించి ఇస్తున్నట్లు చెప్పారు. అన్ని రంగాలలో, అన్ని వర్గాలలో వచ్చిన ఈ మార్పులు మెరుగైన సమాజం దిశగా మనందరినీ నడిపించాలన్నా ప్రగతి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలన్నా ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ మరో 30 సంవత్సరాలు కొనసాగక తప్పదని ఆయన స్పష్టం చేశారు. విధేయత, విశ్వసనీయతతో పార్టీని నమ్ముకుని ఉంటే వారు ఎక్కడ ఉన్నా పదవులు వాటంతటవే వచ్చి వారి ఇంటి తలుపు తడతాయని, ఈ సాంప్రదాయం ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యమని లేళ్ళ అప్పిరెడ్డి తెలిపారు. ఉమ్మడి జిల్లాలోనే తాడికొండ రాజకీయంగా ఎంతో చైతన్యవంతమైన నియోజకవర్గమని లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. అక్కడ ఏ పార్టీ గెలిస్తే రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలోకి వచ్చే ఆనవాయితీని కూడా తాడికొండ సొంతం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. తాడికొండ సమన్వయకర్త కత్తెర సురేష్ దంపతులతో తనకు విడదీయరాని అనుబంధం ఉన్నట్లు చెప్పారు. వారిదీ తనదీ వేరు వేరు కుటుంబంలా తానెప్పుడూ భావించలేదని తెలిపారు. వారు కూడా తనలానే జగన్ పట్ల సంపూర్ణ విశ్వాసంతో పార్టీని పూర్తి అంకితభావంతో అంటి పెట్టుకుని ఉన్నారు కనుకనే ఎంతో చరిత్ర గల ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ పీఠం వారికి దక్కినట్లు ఆయన వెల్లడించారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, కత్తెర సురేష్ నాయకత్వంలో అసమ్మతి అసంతృప్తులకు తావు లేకుండా విశాల దృక్పథంతో మళ్ళీ వైయస్ జగన్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడమే ఏకైకా అజెండాగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా ముందుకు సాగాలని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. తాడికొండ సమన్వయకర్త కత్తెర సురేష్ మాట్లాడుతూ, మంచికి మారుపేరు, నిత్యకృషీవలుడు అయిన లేళ్ళ అప్పిరెడ్డి తనకు రాజకీయ గురువు అని తెలిపారు. రాజకీయంగా అన్ని అంశాలలో తాను ఆయనను అనుసరిస్తుంటానని చెప్పారు. తనకు మాత్రమే కాక తనలాంటి ఎందరికో ఆయన రాజకీయంగా పెద్ద దిక్కు అని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ అనేది అప్పిరెడ్డి యుగంలో ఒక ఆరంభం మాత్రమేనని తెలిపారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహిస్తారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా భారతరత్న, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కత్తెర సురేష్‌తో కలిసి ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొర్రా వెంకటేశ్వరరెడ్డి, కొప్పుల శేషగిరి, తాళ్ళూరి వంశీ, మార్పుల శివరామిరెడ్డి, తాడికొండ యార్డు ఛైర్మన్ చిమటా పూర్ణయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు హబీబుల్లా, చిట్టా అంజిరెడ్డి, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంజుమన్ కమిటీ ప్రెసిడెంట్‌గా గౌస్ పీరా ఎన్నిక



పొన్నూరు, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : నిజాంపట్నం : నిజాంపట్నం అంజుమన్ కమిటీ నూతన కార్యవర్గ ఎన్నికను ఆదివారం మండల కేంద్రమైన నిజాంపట్నం లోని షాదీ ఖానాలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎన్నికలో నూతన ప్రెసిడెంట్ గా నిజాంపట్నం కు చెందిన ఎక్స్-ఆర్మీ సర్వీస్ మెన్ మహమ్మద్ గౌస్ పీరా అలాగే వైస్ ప్రెసిడెంట్ గా షేక్ సర్ధార్ (మేస్త్రీ) లను ముస్లీం పెద్దలు, యువకులు ఎన్నుకున్నారు. అంజుమన్ కమిటీ నూతన ప్రెసిడెంట్ మహమ్మద్ గౌస్ పీరా మాట్లాడుతూ ముస్లిం సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని అలాగే ముస్లింల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అంజుమన్ కమిటీ ప్రెసిడెంట్ మహమ్మద్ గౌస్ పీరా, వైస్ ప్రెసిడెంట్ షేక్ సర్ధార్ (మేస్త్రీ) లను మండల సచివాలయాల కన్వీనర్ - ఎంపీటీసీ నాజర్ ఖాన్, తాజుద్దీన్, ఫారుక్ (మేస్త్రీ), జాన్ సైదా, ముస్లిం పెద్దలు, ముస్లిం యువకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

పేదల డాక్టర్ షేక్ నాగూర్ భాషకి
ప్రతిష్టాత్మక గ్లోబల్ హెల్త్ కేర్ ఎక్సలెన్స్ అవార్డు

అతి తక్కువ కాలంలోనే అత్యున్నత వైద్య సేవలకు గుర్తింపుగా అవార్డు ప్రధానం



గుంటూరు, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : సామాజిక సేవా దృక్పథ్యంతో అతి తక్కువ కాలంలోనే అతి క్లిష్టమైన గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఎంట్రాలజీలో అతికిష్టమైన శాస్త్ర చికిత్సలను కూడా అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక పద్ధతిలో విజయవంతంగా నిర్వహించి అందరి మన్ననలు పొందుతున్న ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ షేక్ నాగూర్ బాషా గురువారం ఢిల్లీలో ప్రముఖ క్రికెట్ సునీల్ గవాస్కర్ చేతుల మీదుగా గ్లోబల్ హెల్త్ కేర్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు డాక్టర్ షేక్ నాగూర్ బాషా కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ డిపార్ట్మెంట్ లో అనేక రకాల క్లిష్టమైన శాస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించి అనేకమంది ప్రముఖుల మన్నలను రోగుల ఆశీర్వాదాలతో ధనార్జన లక్ష్యం కాకుండా సామాజిక సేవా దృక్పథంతో సమాజ సేవకునిగా అనేకమంది పేద రోగులకు, అనారోగ్యంతో అవస్థలు పడుతూ ఆపదలో ఉన్న వారికి అత్యంత ఖరీదైన అతికిష్టమైన శాస్త్ర చికిత్సలను కూడా అతి తక్కువ ఖర్చుతో ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విజయవంతంగా నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రికే ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చి వచ్చి ఇటు నగరంలో పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో కేర్ వెల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ప్రతినెల ప్రత్యేకంగా ప్రజలకు లివర్ సమస్యలపై ఉచిత వైద్య శిబిరాలు అందిస్తూ ఉచిత వైద్య శిబిరం నందు పదివేల రూపాయలు విలువ చేసే ఫైబ్రో స్కాన్ ద్వారా వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేస్తూ అటు ప్రభుత్వ పరంగా ఇటు వ్యక్తిగతంగా తాను ఎంచుకున్న వైద్య వృత్తికి సరైన న్యాయం చేస్తూ మానవత దృక్పథంతో సామాజిక స్పృహతో వైద్య సేవలు అందిస్తూ అతి తక్కువ కాలంలోనే అత్యధిక విజయాలు సాధిస్తూ ముందుకు సాగుతున్న డాక్టర్ షేక్ నాగూర్ భాష రానున్న రోజుల్లో మరిన్ని అత్యున్నత అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. తమ యొక్క సేవలను గుర్తించి గ్లోబల్ హెల్త్ కేర్ ఎక్సలెన్స్ అవార్డు అందించడం పట్ల కేర్ వెల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ గౌస్ బాషా మరియు హాస్పిటల్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

కార్మికులకు ఈ శ్రమ్ పోర్టల్ సభ్యత్వం నమోదు చేసుకోవాలి

బాపట్ల అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : జిల్లాలో అసంఘటిత కార్మికులు ఈ శ్రమ్ పోర్టల్ ద్వారా తమ పేర్లు ఉచితంగా నమోదు ప్రభుత్వం అవకాశం కల్పించిందని బాపట్ల సహాయ కార్మిక శాఖ అధికారి డీ.వి.శివ ప్రసాద్ తెలిపారు. ఈ పోర్టల్ ద్వారా భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ , వలస కూలీలు, రిక్షా కార్మికులు , గృహాల్లో పనిచేసే కార్మికులు అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు, ఉపాధి హామీ కార్మికులు, తోపుడుబండ్ల వ్యాపారులు, ఈ పోర్టల్ లో పేర్లు నమోదుకు అర్హులని తెలిపారు . ఈ ఎస్ ఐ ,ఏపిఎఫ్, సభ్యత్వం లేని వారు ఈ పథకంలో చేరేందుకు కామన్ సర్వీస్ సెంటర్ గ్రామ వార్డు సచివాలయాలు కార్మిక శాఖ కార్యాలయాల్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఆధార్ కార్డు, ఆధార్ లింక్ మొబైల్ నెంబరు, బ్యాంకు ఖాతా నెంబరుతో కూడిన వివరాలను నమోదు సెంటర్ కు తీసుకు వెళ్లాలన్నారు. ఈశ్రయం పోర్టల్ నమోదు ద్వారా సామాజిక భద్రత సంక్షేమ పథకాలు పొందుతారు అన్నారు. ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే రూ రెండు లక్షలు, పూర్తి అంగవైకల్యం కలిగితే రూ2 లక్షలు, పాక్షిక అంగ వైకల్యానికి రూ లక్ష చొప్పున ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఇతర రాష్ట్రాల వలస కార్మికులు నివాసం ఉన్నచోటే ఎన్. ఎఫ్ .ఎస్. ఏ. ద్వారా రేషన్ పొందటానికి అవకాశం కల్పిస్తారన్నారు. వివరాలకు సిఎస్ సి జిల్లా మేనేజరు బాపట్ల సెల్ నెంబరు:9701831857, కార్మిక శాఖ హెల్ప్ డెస్క్ నెంబరు:9550444380,800332866 నెంబర్ల ద్వారా వివరాలు తెలుసుకోవచ్చ న్నారు.

అమరావతి - బెల్లకొండ రోడ్డు పనులు పరిశీలించిన
ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పెదకూరపాడు (కోసూరు) అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : 149 కోట్ల రూపాయలతో చేపట్టిన అమరావతి - బెల్లంకొండ డబుల్ లేన్ రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అధికారులను ఆదేశించారు. క్రోసూరు మండలం ఊటుకూరు లో జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలిం చారు. ఊటుకూరు గ్రామాల్లో రోడ్డు నిర్మాణం లో భాగంగా సిమెంట్ రోడ్లు, డ్రైన్లు వేయిస్తు న్నామని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దని సూచించారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని.. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

న్యాయానికి సంకెళ్లు



పెదకూరపాడు (అచ్చంపేట) అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక): పెదకూరపాడు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ పిలుపు మేరకు అచ్చంపేట మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ అన్ని గ్రామాలలో న్యాయానికి సంకెళ్లు, బాబుతో నేను అనే కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు నారాచంద్రబాబు నాయుడు ని అక్రమ అరెస్టు చేసి ఇప్పటికే 37 రోజుల నుంచి జైల్లో నిర్బంధించి ఈ సైకో ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని ప్రతి గ్రామంలో ప్రజలు సంకెళ్లు వేసుకొని నిరసన తెలియజేయడమైనది. చంద్రబాబు ఆరోగ్యం అస్వస్థకు గురి అయిన గాని సరైన వైద్య సదుపాయాలు లేకుండా ఎన్నో ఇబ్బందులు పెడుతున్నారని, బాబుకి ఏమైనా అయితే దానికి పూర్తి బాధ్యత జగన్ రెడ్డి వహించాలని అందుకు అధికారులు కూడా బాధ్యులు అవుతారని హెచ్చరిస్తున్నాం. అచ్చంపేట మండలంలో అన్ని గ్రామాల్లో న్యాయానికి సంకెళ్లు అనే నిరసన కార్యక్రమాన్ని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం క్లస్టర్ ఇన్చార్జి బత్తుల శ్రీనివాసరావు. వెనిగళ్ళ కోటయ్య షేక్ కాసుల తిరివాయి పాటీ యడ్లపల్లి బుజ్జిబాబు ఆంజనేయులు కోనూరు మాజీ సర్పంచ్ తాళ్లూరు లక్ష్మీనారాయణ గ్రామ కమిటీ అధ్యక్షులు ఆవుల గురునాథం గోళ్ళ మూడి పూర్ణచంద్రరావు గోళ్లమూడి అచ్యుత రామారావు తాళ్లూరి రాంబాబు కోట చంటి చింతపల్లి తిరుపతిరావు చింతపల్లి శ్రీనివాసరావు ఎండ్రపల్లి అశోక్ పలకలూరి బోల్ల య్య కుంట గంగాధర్ మువ్వ సాంబశివరావు సందేపోగు కిరణ్ మేకల శ్రీనివాసరావు ఆరే సుబ్బయ్య గమ్మిడి శ్రీనివాసరావు నేలపాటి ముత్యాలు మోదుల సాంబ సోము వెంకట్రావు సోమ దుర్గారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

న్యాయానికి సంకెల్లు ఇంకెన్నేల్లు

- వైసీపీ చేష్టలకు న్యాయ దేవత సిగ్గుపడుతుంది



హిందూపురం, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో న్యాయానికి సంకెళ్లు అనే కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక గాంధీ చౌక్ నందు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో న్యాయానికి చట్టానికి విలువ గౌరవం లేదని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని అమలు చేయక అధికారం అడ్డం పెట్టుకొని వారికి ఇష్టం వచ్చినట్లుగా అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నరని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్న వైసిపి ప్రభుత్వం త్వరలోనే పతనానికి చేరుతుందని కచ్చితంగా ప్రజలు వైసీపీకి గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు. న్యాయం, ధర్మం పాటించని ప్రభుత్వాలు ఎక్కువ కాలం మనగడ కొనసాగిచ్చవని చేతకి సంకెళ్లు వేసుకొని నిరసన ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సిపిఎస్ అసోసియేషన్ గుంటూరు, పల్నాడు జిల్లాల నూతన కార్యవర్గం ఎంపిక



గుంటూరు, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ గుంటూరు పలనాడు జిల్లాల నూతన కార్యవర్గాలు స్థానిక నగరంలోని జలవనరుల శాఖ కార్యాలయం లో ఆదివారం ఏర్పాటు చేశారు. గుంటూరు జిల్లా అధ్యక్షు లుగా మోపిదేవి కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా పెరవలి రవితేజ, ఎన్నికయ్యారు. పల్నాడు జిల్లా అధ్యక్షులుగా ఉబేదుల్లా బేక్, ప్రధాన కార్యదర్శిగా పోలూరి పిచ్చయ్య ఎన్నికయ్యారు. రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కె పార్థసారథి ఎన్నికల పరిశీలకులుగా, బాజీ పఠాన్, సుదర్శనం రత్తయ్య వ్యవహరించారు ఈ సందర్భంగా రాష్ట్ర విశ్రాంత ప్రధాన కార్యదర్శి కె పార్థసారథి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఓపిఎస్ పునరుద్ధరిస్తారని హామీ ఇచ్చి మోసం చేసిందని ఎవరైతే పాత పెన్షన్ విధానం పునరుద్ధరిస్తామని అంటారు వారికే వచ్చే ఎన్నికల్లో సిపిఎస్ ఉద్యోగుల మద్దతు ఉంటుందని దానిపై భవిష్యత్ కార్యాచరణను చేపట్టబోతున్నట్లు తెలియజేశారు.

అవయవ దానం గురించి ప్రజలలో చైతన్యం రావాలి

ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్



గుంటూరు, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : అవయవ దానం గురించి ప్రజల్లో చైతన్యం రావాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. జిజిహెచ్ లో ఆదివారం సావిత్రి బాయి పూలే ఎడ్యుకేషనల్, చారిటబుల్ ట్రస్ట్ అఖిల భారత శరీర, అవయవ దాతల సంఘం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సు లో ఆయన ప్రసంగించారు. సదస్సు కు సంఘం జిల్లా అధ్యక్షులు, డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రి లో అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలు చేసేందుకు కృతనిశ్చయం తో ఉందన్నారు. అందుకే లివర్, కిడ్నీ, గుండె మార్పిడి చేసేందుకు ఈ ఆసుపత్రి ని గుర్తించిదని ఆయన చెప్పారు. అందుకు అవసరమైన అనుమతులు ఇచ్చిందన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని ఆరోగ్య శ్రీ ద్వారా సహకారం అందిస్తూ అన్నీ ప్రయత్నాలు చేయాలనీ నాపై పెట్టిన బాధ్యతను అమలు చేస్తానని ఆయన అన్నారు. అందుకు మంత్రి రజని కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో అవయవ మార్పిడి చేసేందుకు అన్నీ సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పార్థివ దేహాలకు అవయవ దానం చేసిన బ్రాడ్ డెడ్ దాతలకు, మెడికల్ కళాశాలలకు దానం చేసే దాతలకు రాష్ట్ర ప్రభుత్వం గౌరవ మర్యాద లతో ప్రోత్సహిస్తోందని ఆయన చెప్పారు. చెన్నై ముఖ్యమంత్రి స్టాలిన్ తీసుకున్న నిర్ణయం ప్రజామోదం పొందిందని ఆయన అన్నారు. ఆవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా అలాంటి నిర్ణయం తీసుకుంటే బాగుటుందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కూడా ఈ రాష్ట్రం లో వైద్య రంగాన్ని మరింతగా బలోపేతం చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు అని రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 17 మెడికల్ కళాశాలను అందుబాటులో కి తీసుకుని వస్తోంది. నాలుగు వేల వైద్య విద్యార్థులు అదనంగా వైద్య విద్య లో చేరడానికి ఒక మార్గం ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. ప్రతి మెడికల్ కళాశాల లో ఒక ఆటానమీ విభాగం ఉంటోందని ఈ విభాగం లో నేర్చుకోవడానికి 10 నుంచి 15 పార్థివ దేహాలు కావాల్సిన అవసరం ఏర్పడుతుందని ఆయన చెప్పారు. రాగల రోజుల్లో దాతలు ముందుకు వచ్చి తమ పార్థివ దేహాల ను మెడికల్ కళాశాలకు ఇవ్వాలని ఆయన సూచించారు. సావిత్రిబాయి పూలే మూఢ నమ్మకాలను, మనువాద సంకెళ్ళను చేదిస్తూ మహిళా ఔన్నత్యాన్ని కాపాడా రని ఆయన అన్నారు. పేద వర్గాల కోసం ప్రత్యేకంగా పాఠశాలను ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం తీసుకుని వచ్చిన తొలి మహిళా అని ఆయన అన్నారు. సావిత్రి బాయి బాటలో నడుస్తున్న ట్రస్ట్ చైర్మన్ గా వ్యవహారిస్తున్న సీతామహాలక్ష్మీ కు ఆయన అభినందనలు తెలిపారు. సావిత్రి బాయి ని ఆదర్శంగా తీసుకుంటున్న సీతామహాలక్ష్మీ ఒక వైపు, ఆటానామీ దినోత్సవం లో డాక్టర్ సావిత్రి మరో వైపు వేదికపై ఉండటం అద్భుతం గా ఉందని ఆయన అన్నారు. ఈ సందర్బంగా అవయవ దానం చేసేందుకు 20 మంది ముందుకు వచ్చిన దాతలకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అనటామి విభాగం హెచ్ ఓ డి డాక్టర్ సావిత్రి, స్పెక్ట్ చైర్ పర్సన్ జి సీతామహాలక్ష్మీ పాల్గొన్నారు.

అంగన్వాడి స్కూల్ కట్టించిన కాంట్రాక్టర్ దోచుకోవడం అనేది అసత్య ఆరోపణలు

తమ నాయకుడు చేసిన అసత్య ఆరోపణలపై క్షమాపణలు చెప్పిన టిడిపి నాయకులు



తొట్టంబేడు, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : తొట్టంబేడు మండలం పొయ్యపంచాయతీ పరిధిలో ఉన్న పొయ్య కొత్తూరు గ్రామం అంగన్వాడి స్కూల్ బిల్డింగ్ పై ఒక ఐదు రోజుల క్రితం " బాబు కోసం మేము సైతం' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బొజ్జల సుధీర్ రెడ్డి అంగన్వాడి బిల్డింగ్ కట్టిన కాంట్రాక్టర్ పై అసత్యాలు ఆరోపణలు చేశారు. అంగన్వాడి బిల్డింగ్ కావాలని పొయ్య కొత్తూరు గ్రామస్తులు మండల వైసిపి కన్వీనర్ ఉన్నం వాసుదేవ నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. అంగన్వాడి స్కూల్ కి స్థలం లేకపోవడంతో మాకు మా గ్రామంలోని మా పిల్లలకు దగ్గరగా స్కూల్ లేక ఇబ్బంది పడుతున్నామని , మా గ్రామం తరపున మేము కొద్దిగా మేము కొంతమేర సహకరిస్తామని, మీరు స్థలం కొనించాలని మండల వైసీపీ కన్వీనర్ ఉన్న వాసుదేవ నాయుడు దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు. ఆయన నా వంతు సహాయంలక్ష ఇరవై వేల రూపాయలు ఇస్తాను, మిగతా గ్రామం డబ్బులు లక్ష రూపాయలు ఇచ్చి స్థలం రెండు లక్షల ఇరవై వేలుకు గ్రామస్తుల సమక్షంలోని స్థలం కొన్నారు. అనంతరం ఆయన ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి అంగన్వాడి బిల్డింగు నాడు -నేడు రెండవ విడతలో మంజూరు చేయాలని ఎమ్మెల్యే ని కోరారు.ఆయన వెంటనే స్పందించి అధికారులకు నాడు- నేడు లో 12 లక్షలు మంజూరు చేయమని తెలిపారు. ఎమ్మెల్యే పనుల ప్రారంభించమని కాంట్రాక్టర్ తెలియజేశారు. ఇంత జరుగుతున్న అంగన్వాడి స్కూల్ పై అసత్యాల మాట్లాడడం పై ఆదివారం ఆ గ్రామానికి సంబంధించినటిడిపి నాయకులు, గ్రామస్తులు అంగన్వాడి స్కూల్ బిల్డింగ్ కట్టించిన కాంట్రాక్టర్ దోచుకోవడం అనడం తప్పని, మా నాయకుడు తరపున మా తరపున పొరపాటు జరిగిందని, ఈ సందర్భంగా టిడిపి నాయకులు క్షమాపణలు తెలిపారు. ఈ బిల్డింగ్ కట్టిన బిల్లులు కూడా అంగన్వాడి సూపర్వైజర్, అంగన్వాడి స్కూల్ చైర్మన్, కమిటీ సభ్యుల పేరు మీద అమౌంట్ పడుతుందని తెలియజేశారు.ఈ అంగన్వాడి బిల్డింగ్ పై ఎలాంటి రాజకీయం చెయ్యొద్దని, ఆ గ్రామానికి చెందిన గ్రామస్తులు తెలియజేశారు.

ధరణి డిపాజిట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

శ్రీకాళహస్తిడిసిసి బ్యాంక్ మేనేజర్ కే.సాయి రాజశేఖర్

శ్రీకాళహస్తి ,అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : ధరణి డిపాజిట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండని శ్రీకాళహస్తి డిసిసి బ్యాంక్ మేనేజర్ కే. సాయి రాజశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ సాయి రాజశేఖర్ మాట్లాడుతూ ధ రణి డిపాజిట్ ద్వారా 16-10 2023 తేదీ నుండి 31-102023 తేదీ వరకు వేసిన డిపాజిట్లకు 450 రోజులకు అత్యధికంగా 8.00 శాతం వడ్డీ, 60 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్స్ కు 8.50 శాతం వడ్డీని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాష్ట్రంలో సైకో పాలను పోయి

విజన్ పాలన రావాలి

టిడిపి నాయకులు సంకెళ్లతో నిరసన




శ్రీకాళహస్తి, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : రాష్ట్రంలో సైకో పాలను పోయి విజన్ పాలన రావాలని పలువురుటిడిపి నాయకులు సంకెళ్లతో నిరసన తెలిపారు.శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టులను నిరసిస్తూ దేశం నాయకులు సంకెళు వేసుకొని నిరసన ధర్నా చేశారు. రాష్ట్రానికి సైకో పాలను పోయి విజన్ పాలన రావాలని చంద్రబాబు నిజాయితీ న్యాయస్థానంలో నిరూపితమై త్వరలోనే బయటకు వస్తారని మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు అన్నారు. శ్రీకాళహస్తిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆదివారం రాత్రి 7 గంటలకు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపుమేరకు న్యాయానికి సంకెళ్లు నిరసన కార్యక్రమం చేపట్టారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన న్యాయానికి సంకెళ్లు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు ,సత్ర వాడ మునురామయ్య విచ్చేసి పాల్గొన్నారు . దేశం నాయకులు కార్యకర్తలు సంకెళ్లు వేసుకొని చంద్రబాబు అరెస్టులను నిరసిస్తూ ధర్నా చేశారు. సైకో పాలన కావాలి విజన్ పాలన రావాలి అంటూ నినాదాలు చేశారు. మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలన సాగుతుందని పరిపాలన తలపిస్తూ రాజధానులు ఇష్టారాజ్యంగా మారుస్తున్నాడని దుయ్యపట్టారు. త్వరలోనే చంద్రబాబు నాయుడు నిజాయితీ న్యాయస్థానంలో నిరూపితమై బాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. తిరుపతి పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు చక్రాలు ఉషా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆరోగ్యానికి ముప్పు ఉన్న తగిన వైద్యం అందించడం లేదని ఆరోపించారు. మహిళా నాయకురాలు ఇందిరా పవర్ మాట్లాడుతూ ఓటనే వజ్రాయుధంతో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం, విజన్ నాయకుడు చంద్రబాబును గెలిపించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దశరథ చారి గురు దశరథన్ కంటా రమేష్ కాసారం రమేష్ పోలూరు శ్రీనివాస్ రెడ్డి మాజీ కౌన్సిలర్ బషీర్ గాలి మురళి నాయుడు ప్రకాష్ నాయుడు నారాయణ యాదవ్ భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇంకెన్నాళ్లు ఈ అక్రమ సంకెళ్లు

నీతి,న్యాయం, ధర్మానికి సంకెళ్లా?

ప్యాపిలి తెలుగుదేశం పార్టీ నాయకులు




ప్యాపిలి, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ఆయనకు మద్దతు తెలుపుతూ " న్యాయానికి సంకెళ్లు " పేరుతో ప్యాపిలి మండలం తెలుగుదేశం నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి 7 గంటల నుంచి 5 నిమిషాలపాటు వైకాపా ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండిస్తూ చేతులకు తాళ్లు, రిబ్బన్లు, వస్త్రాలతో సంకెళ్లతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి చేయడమే చంద్రబాబు చేసిన తప్పుగా పరిగణిస్తూ వైసిపి ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తూ,ప్రజలకు మంచి చేసినందుకు చంద్రబాబుపై కక్షగట్టి జైల్లో వేశారని, ఆయన అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నా సరైన వైద్య సేవలు అందించకుండా ప్రాణాలకు హాని తలపెట్టాలని కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రగతి కోసం అహర్నిశలు కృషిచేసిన చంద్రబాబు ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు అందించడమే నేరమా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలకు ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు నిబద్ధతతో పనిచేసిన చంద్రబాబును 37 రోజులుగా అక్రమంగా జైల్లో నిర్బంధించి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కక్షపూరితంగా వ్యవహరిస్తూ అక్రమంగా అరెస్టు చేశారని, ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం లా బయటకు వస్తారని, వైసీపీని రాజకీయ సమాధి చేసేందుకు రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని, రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, కార్యకర్తలు ఎవరు అధైర్యపడాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా వారు కార్యకర్తలకు మనోధైర్యం నింపారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కోలాహలంగా దుర్గామాత దసరా ఉత్సవాలు ఆరంభం

శ్రీమహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గాంబ... శోభాయమానంగా ఆలయ పరిసరాలు... ఎటుచూసినా పండుగ వాతావరణం...





వి.కోట అక్టోబర్ 15(ఆంధ్రపత్రిక): ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే శ్రీదుర్గామాత దసరా-విజయదశమి ఉత్సవాలు ఆదివారం వేడుకగా ప్రారంభమయ్యాయి. స్థానిక దుర్గానగర్ లో వెలసిన శ్రీ దుర్గామాత ఆలయానికి సంబంధించి మండల పరిధిలోనే కాకుండా చుట్టుప్రక్కల నియోజకవర్గాల ప్రజలు వేలాదిమంది శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారిని దర్శించుకుంటారు. భక్తాదుల, గ్రామస్తుల సమిష్టి సహకారంతో ఆలయం అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతున్నది. పార్టీలకు అతీతంగా అమ్మవారి సేవచేసే ఐక్యత గల నాయకుల సహకారంతో ఆలయం ప్రక్కనే రెండేళ్ళ క్రితం ప్రారంభమైన కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని ధర్మకర్త సుబ్రమణ్యం రాజు తెలిపారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉదయం ఆలయ సంప్రోక్షణతో ప్రారంభమైన పూజాది కార్యక్రమాలు హెూమం, అభిషేకాల అనంతరం సాయంత్రం అమ్మవారి శ్రీ మహాలక్ష్మి అలంకరణతో ముగిసింది. ఆలయ ప్రధాన అర్చకులు భాస్కర శర్మ బృందం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ , ఊంజల్ సేవలు కన్నులపండువగా జరిగాయి. అంతేకాక హిందూ సాంప్రదాయాల పాటించాల్సిన ఆవశ్యకత, మహాలక్ష్మి అవతార విశిష్టతలను చక్కగా భక్తులకు అర్చకులు వివరించారు. మొదటి రోజు దుర్గాంబ వారి సేవలో విజయ కుమార్ రాజు, మాజీ ఎంపీడీవో రమేష్ , మాజీ ఆలయ ధర్మకర్త దామోదర్ రెడ్డి ,మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆలయం , కమ్యూనిటీ భవన విద్యుత్ అలంకరణలతో పాటుగా పట్టణంలో పలుచోట్ల ఏర్పాటు చేసిన దేవీదేవతల భారీ కటౌట్లు భక్తులను ఆకట్టుకున్నాయి. కోశాధికారి తుకారాం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఎక్కడా జరుగని రీతిలో అక్టోబర్ 22 వ తేదీన జరిగే అమ్మవారి సహస్రాష్ట కలశాల శోభాయాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీదుర్గామాత ఆలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, రఘుపతి నాయుడు, రంగనాథ్, కమల్ రాజు, రమేష్ బాబు, జనార్ధన్, శివ, కార్తీక్, మహేష్ , రాజేష్ ,శ్రీనివాసులు, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ వారిచే అన్నదానం



వి.కోట అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : ప్రముఖ అంత ర్జాతీయ సేవా సంస్థ లయన్స్ క్లబ్ వారిచే ప్రతినెలా 15 వ తేదీన స్థానిక కేజీఎఫ్ బస్టాండ్ వద్ద జరిగే అన్నదాన కార్యక్రమం శనివారం మధ్యాహ్నం జరిగింది. అక్టోబర్ నెలలో జన్మించిన లయన్స్ నగేష్ ,కిరణ్ ,సుబ్బారెడ్డిల సహకారంతో పూర్తయింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు లోకేష్, కార్యదర్శి మంజునాథ్ , కోశాధికారి శభరీష్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



హిందూపురం, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని లక్ష్మీపురంలో సీయోను బైతేలు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చి పాస్టర్లు జేమ్స్ దేవరాజులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాష్ట్రానికి ఎన్నో సేవలు అందించిన ప్రజలు మెచ్చిన నాయకుడు చంద్రబాబు నాయుడు సేవలు రాష్ట్రానికి ప్రజలకు ఎంత ఉందని అలాంటి చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా బాగుండాలని, కారాగారం నుండి విముక్తి కలగాలని ఏసుప్రభు యొక్క కృప ఉండాలని వారు ప్రార్థన చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రజా నాయకుడు చంద్రబాబు నాయుడుపై రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా అరెస్టు చేయడమే కాకుండా రాజమండ్రి సెంట్రల్ జైలులో ఆయనకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. చంద్రబాబుకు మొదటి నుండి చర్మ వ్యాధితో బాధపడుతున్నారని, అలాగే ఎండ తీవ్రతతో డీహైడ్రేషన్ గురైతే సరైన వైద్యం అందించక రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు.వైద్యుల సూచనల మేరకు ఆయనకు మెరుగైన వైద్యం అందించాల్సి ఉండగా వారి మాట భేఖాతరు చేస్తూ అక్కడే నామమాత్రపు వైద్యం అందిస్తూ బాధించడం దుర్మార్గమైన చర్యన్నారు ఇప్పటికే ఐదు కేజీలు బరువు తగ్గిన చంద్రబాబు ఆరోగ్యంపై రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతున్నాయన్నారు. చంద్రబాబుకు అక్కడ ఒకరకమైన కుట్ర చేస్తూ ప్రజల్లో రానియకుండా ఆరోగ్యం దెబ్బతీసే విధంగా జైలు అధికారులు చర్యలు ఉన్నాయని అనుమానాలు వ్యక్తమవుతాయన్నారు. చంద్రబాబు ఆరోగ్యం పైన ఇబ్బందులు తగిలితే దానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబును సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు తరలించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డీఈ రమేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి రామాంజినమ్మ, నాయకులు రాష్ట్ర బీసీ కార్యదర్శి అమర్నాథ్, క్లస్టర్ ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్లు మంజుల, సతీష్ కుమార్, నాయకులు నెట్టప్ప, భాస్కర్, మంగెష్,దుర్గా నవీన్, కొరుముట్ల నాగేంద్ర, సునీల్, వాసు, శ్రీనివాస నాయుడు, యుగంధర్, అబూబకర్, నరసింహమూర్తి, జయరాం, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సామాజిక వర్గానికి

అన్నింటిలో ప్రాధాన్యత ఇవ్వాలి

- రెడ్డి జేఏసీ పిలుపు



హిందూపురం, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : ప్రధానంగా సమాజంలో ఏ అభివృద్ధి జరగాలన్న అందుకు రెడ్డి సామాజిక వర్గం పాత్ర ఎంతో కొంత ఉంటుందని, అయితే అభివృద్ధికి తోడ్పాటు అందించే రెడ్డి సామాజిక వర్గం మాత్రం కొన్ని రంగాల్లో వెనకబడ్డారని ప్రధానంగా నిరుపేద రెడ్డి సామాజిక వర్గం చాలా ఇబ్బందులు పడుతున్నారని ఇలాంటి వారిని గుర్తించి ప్రభుత్వం ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రెడ్డి జేసీసీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం పోచనపల్లి గ్రామ సమీపంలో జిల్లా రెడ్డి జేసీసీ ఆధ్వర్యంలో రెడ్డి సామాజిక వర్గంకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఆత్మీయ సమీక్ష సమావేశం ఏర్పాటు చేసుకొని నిరుపేద రెడ్డి సామాజిక వర్గం అభివృద్ధిపై చర్చించారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలలో రెడ్డి సామాజిక వర్గం వారు విరివిగా ఉన్నారని వీరంతా వారు ఎన్నుకున్న పనులు చేసుకుంటూ కుటుంబ జీవనాల సాగిస్తున్నారని నాయకుల పేర్కొన్నారు. దేశానికి స్వతంత్రం వచ్చి కొన్ని ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఇప్పటికే నిరుపేద రెడ్డి సామాజిక వర్గం ఉద్యోగ,ఉపాధి, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయం రంగంలో చాలా వెనుక పడ్డారని ఇలాంటి వారిని గుర్తించి ప్రభుత్వాలు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ రెడ్డి సామాజిక వర్గానికి అంతంత మాత్రమే సంక్షేమ పథకాలు అందుతున్నాయని దీంతో నిరుపేదలు చాలా ఇబ్బందులు పడే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు నిరుపేద రెడ్డి సామాజిక వర్గాల వారిని గుర్తించి సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. రెడ్డి సామాజిక వర్గం స్థితిగతుల పట్ల సర్వే నిర్వహిస్తామని అందులో పేద, మధ్యతరగతి, ధనిక లాంటి వారిని గుర్తించడం జరుగుతుందన్నారు. నిరుపేద రెడ్డి సామాజిక వర్గం అభివృద్ధి చెందా లన్నదే తమ లక్ష్యమని అందుకు ప్రభుత్వాలతో పోరాడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జేసీసీ నాయకులు, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హడలెత్తిస్తున్నారు...

-ద్విచక్ర వాహనదారుల విన్యాసాల మజాకా -ఓ చిన్నారి బలి....

-ప్రధాన రహదారులపై ద్విచక్ర వాహనాలతో విన్యాసాలు...

-చోటు చేసుకుంటున్న ప్రమాదాలు

-ప్రమాదాలు జరిగితే కాని స్పందించని పోలీసులు....



హిందూపురం, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : పట్టణంలో ఇటీవల కాలంలో కొంతమంది ఆకతాయిలు ప్రధాన రహదారులపై ద్విచక్ర వాహనాలతో విన్యాసాలు చేస్తుండడంతో పెను ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. అయితే పోలీసుల మాత్రం కళ్ళు లేని కబోదిలా చూస్తున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పట్టణ నడి బోడ్డులో ఉన్న ఎన్టీఆర్ సర్కిల్, సద్భావన్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, గుర్నాథ్ సర్కిల్, రిలయన్స్ పెట్రోల్ బంక్ సర్కిల్, రహమత్ పుర్ సర్కిల్, భగీరథ సర్కిల్, వేమన విగ్రహం, సడ్లపల్లి, హౌసింగ్ బోర్డు, సూగురు గేటు తదితర ప్రధాన రహదారుల్లో సాయంత్రం సమయాలతో పాటు రాత్రి వేళల్లో కొంతమంది ఆకతాయిల తమ ద్విచక్ర వాహనాలు అతివేగంగా డ్రైవింగ్ చేయడం, ద్విచక్ర వాహనం పైకి ఎత్తి ఒంటి చక్రంతో డ్రైవింగ్ చేస్తున్నడంతో సర్కస్ లాంటి విన్యాసాలను తలపిస్తుంది. అతివేగంతో పాటు వాహనాలు పైకెత్తి అతి వేగంగా ముందుకు దూసుకెళుతుండడంతో ఎదురుగా వచ్చే ద్విచక్ర వాహనదారులు, పాదాచారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ప్రధాన రహదారుల్లో ఇష్టరాజ్యంగా ద్విచక్ర వాహనాలు డ్రైవింగ్ చేస్తున్నప్పటికీ సంబంధిత ట్రాఫిక్ పోలీసులు, అటు ఇటు వెళ్లే ఇతర పోలీస్ శాఖ అధికారులు, పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో రోజు రోజు ద్విచక్ర వాహన విన్యాసాలు పెచ్చురులుతున్నాయి. ఇది ఇలా ఉండగా రెండు రోజుల క్రితం గుర్నాథ్ సర్కిల్ నుండి రిలయన్స్ పెట్రోల్ బంక్ వైపుకు వెళ్లే ప్రధాన రహదారిలో ద్విచక్ర వాహన విన్యాసం చేసేవారు ఓ పసిపాప ప్రాణాలు పోవడానికి కారణం కాగా మరో మహిళకు తీవ్ర గాయాల అయినా సంఘటన చోటు చేసుకుంది, రాత్రి వేళలో ద్విచక్ర వాహనంలో తల్లి బిడ్డ వెళుతుండగా ఎదురుగా ముగ్గురు వ్యక్తులు తమ ద్విచక్ర వాహనంలో అతి వేగంగా విన్యాసాలు చేస్తూ వచ్చి ఎదురుగా వస్తున్న వాహనాన్ని ఢీకొని పరారయ్యారు. ఆ ప్రమాదంలో పసిపాప మృతిచెందగా మహిళకు తీవ్ర గాయాలు అయ్యి బెంగళూరులో చికిత్స పొందుతున్నారు. అయితే పోలీసులు మాత్రం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. ప్రమాదం జరిగిందని బాధితులు పోలీస్ స్టేషన్ కు వస్తే తప్పా పోలీసులు మేల్కొనరు. రహదారుల్లో ఎలాంటి ప్రమాదం జరిగిన పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇంతకీ హిందూపురంలో పోలీసులు ఉన్నారా ఉంటే ఇలాంటి ఆకతాయిల ఆగడాలు ఎందుకు అరకట్టలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని రహదారుల్లో జరిగే ప్రమాదాలు అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఎన్నాళ్లకు ఎన్నేళ్ళకు తీరనున్న వంతెన కష్టాలు

- పెన్నా నదిపై రూ.కోటి 20 లక్షలతో వంతెన నిర్మాణం



హిందూపురం, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : హిందూపురం రూరల్ మండలంలోని నక్కలపల్లి తో పాటు ఆ ప్రాంతంలోని 10 గ్రామాలకు కర్ణాటకలోని అనేక గ్రామాలకు హిందూపురం పట్టణంలో వర్షం వస్తే నదిలో నీరు పారితే సంబంధాలు తెగిపోతాయి. నది పారినంత కాలం ఇటువైపు నుంచి అటువైపు వెళ్లలేని దుస్థితి. దశాబ్దాల కాలంగా ప్రభుత్వాలు ఏవైనా పాలకులు ఎవరైనా తమకు వంతెన నిర్మించాలని ఈ ప్రాంత ప్రజలు తమ డిమాండ్ వినిపిస్తూ వచ్చారు. అయితే ఏ ప్రభుత్వం ఏ నాయకుడు ఏ పాలకుడు వారి సమస్యను ఇప్పటిదాకా తీర్చలేదు పట్టించుకోలేదు. ఎమ్మెల్యే బాలకృష్ణతో, గత ప్రభుత్వంతో పాటు కిరికెర తో పాటు నక్కలపల్లి బేవనహళ్లితో సహా పలు గ్రామాల ప్రజలు తమకు వంతెన నిర్మించాలని కోరారు. ఆయన ఏమి చేయలేకపోయారు. గత నాలుగేళ్లుగా వైకాపా ప్రభుత్వంలోనూ వంతెన నిర్మాణంపై విన్నపం వినిపిస్తూనే వచ్చారు. అయినా ఒరిగిందేమీ లేదు చివరకు తమ సమస్యను వైకాపా నూతన సమన్వయకర్త దీపికా వేణు దృష్టి తీసుకెళ్లారు. స్వయంగా వారిని పిలిపించుకొని సమస్యను చూపించారు. సమస్యను గుర్తించిన దీపిక రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి దృష్టి తీసుకెళ్లారు. ఈ ప్రాంత ప్రజల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. వంతెన నిర్మాణానికి ఎంత ఖర్చైనా సరే మంజూరు చేయాలని కోరారు. వెంటనే మంత్రి పెద్దిరెడ్డి రోడ్లు భవనాల శాఖ అధికారులను పంపి అంచనాలు తయారు చేయించారు. నిర్మాణానికి కోటి 20 లక్షల అవసరమని అధికారులు నివేదిక పంపారు. మరోసారి దీపిక మంత్రి పెద్దిరెడ్డి చర్చించి నిధులు మంజూరయ్యేలా చూసారు. వంతెన నిర్మాణానికి నిధుల సమస్య తీరడంతో ఆదివారం నిర్మాణ పనులను ప్రారంభించేందుకు శంకుస్థాపన చేశారు. దశాబ్దాల తరబడి ఉన్న తమ సమస్య తీరనుండటంతో ఈ ప్రాంత ప్రజల్లో ఆనందం నెలకొంది. నిజమా కల అని ఆశ్చర్యపోతున్నారు. తమ కళ నెరవేరుతోందని పేర్కొన్నారు. వంతెన నిర్మాణానికి మొదటి నుంచి పోరాడుతున్న నక్కలపల్లి శ్రీరాంరెడ్డి తన పోరాటం ఫలించడంతో సమస్య పరిష్కారానికి కృషిచేసిన వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త దీపికాను ఇంటికి పిలిపించి ఘనంగా సన్మానించారు. తన సోదరి దీపికాతో సమస్య పరిష్కారమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంత రెడ్డి, సర్పంచులు భాగ్యమ్మ మూర్తి, ఆనంద్, దేవరజ్, ఎంపీటీసీలు ధనుంజయ రెడ్డి, మండల కన్వీనర్ రాము, కో ఆప్షన్ మెంబర్ చాంద్ భాషా, ఉప సర్పంచ్ నరేంద్ర,వార్డు మెంబర్లు రమేష్, సుబ్బు, హెచ్ ఎస్ మంజునాథ్, వెంకట్, అనిల్ కుమార్,ఏ బ్లాక్ కన్వీనర్ సీఎం సాదిక్, నాయకులు నక్కలపల్లి శ్రీరాంరెడ్డి,కొటిపి బసిరెడ్డి,తిప్పేరుద్రయ్య,కిషన్ కుమార్, మంజునాథ్,విజయ్ కుమార్ రెడ్డి,మల్లేష్, రంగయ్య తదితర నాయకులు కార్యకర్తలు,అధికారులు,గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

రానున్న ఆరు నెలల కాలంలో ఉద్యోగులు తమ విధుల పట్ల బాధ్యతగా ఉండాలి

జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆర్కే రోజా





గూడూరు, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) ; ప్రజా ప్రతినిధులతో పాటు అధికారులు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపించాలని, రానున్న ఆరు నెలల కాలంలో మీ విధుల పట్ల బాధ్యతగా ఉండాలని మీ వలన ఆ సమస్య పరిష్కారం కాకపోతే జిల్లా కలెక్టర్ద తీసుకెళ్లాలని అప్పటికి కాకపోతే తానూ, కలెక్టర్ సీఎంఓ దృష్టికి తీసుకువెళ్లి తప్పకుండా సరిదిద్దుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ, కృష్ణాజిల్లా ఇంచార్జ్ మంత్రి ఆర్కే రోజా అధికారును ఆదేశించారు. ఆదివారం సాయంత్రం గూడూరు మండలంలో సుమ కన్వెన్షన్ హాల్లో పెడన నియోజకవర్గ పరిధిలోని కృత్తివెన్ను బంటుమిల్లి పెడన గూడూరు మండలాల తో పాటు పెడన పట్టణానికి సంబంధించి పలు సమస్యలపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి ఆర్కే రోజా పాల్గొన్నారు పెడన శాసనసభ్యులు, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి ఆర్కే రోజా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో లేకుండా, సరిగా కార్యాలయానికి రాకపోయినా, వివిధ పనులను పెండింగ్ లో పెట్టి, కాంట్రాక్టర్ మా మాట వినడం లేదని తప్పుకోవడం లేదా ప్రజల ఇబ్బందులు, స్థానిక సమస్యలను నిర్లక్ష్యం చేసే ధోరణి తక్షణమే మార్చుకోవాలన్నారు. మీరు చేసిన నిర్లక్ష్యం తప్పులు కారణంగా ప్రజాక్షేత్రంలో ఉన్న మా బోటి నాయకులకు మైనస్ అయ్యే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. రాష్ట్రంలో గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో దాదాపుగా 2 లక్షల 43 వేల కోట్ల రూపాయలను సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు నేరుగా అందించడమే కాకుండా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా, వెళ్లిన ప్రతి ఒక్క సచివాలయ పరిధిలో స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేశామని అంతేకాక, ఆర్థిక అనారోగ్య పరిస్థితుల్లో బాధపడుతున్న ప్రజలను ఆర్థికంగా బలపరుస్తూ, పలు ప్రాంతాల్లో అభివృద్ధి చేసేందుకు నాయకులు ఎంతో శ్రమిస్తున్నారని ప్రశంసించారు. అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రతి కుటుంబానికి అవసరమైన 11 రకాల వైద్య సేవలను వారి ఇంటి వద్దకే అందించడమే కాకుండా, స్థానికంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజారోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ చూపిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని మంత్రి రోజా కొనియాడారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి.. సాక్షాత్తు ప్రధానమంత్రి ఆలోచన చేయని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రతి ఇంటి తలుపు తట్టి ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మనకు పాలకుడుగా ఉండడం ఈ రాష్ట్ర ప్రజలు చేసుకున్న గొప్ప అదృష్టం అని మంత్రి రోజా పేర్కొన్నారు. గతంలో ఏ నాయకుడైనా ప్రజల మధ్యకు వెళ్లాలంటే బిక్కుబిక్కుమంటూ ఆయా ప్రాంతానికి వెళ్లి హడావిడిగా వచ్చేసేవారని అప్పటి పరిస్థితి అలా ఉంటే, ఇప్పుడు ప్రజలు ఎదురువచ్చి హారతులు ఇచ్చి ఆప్యాయంగా నాయకులకు స్వాగతం పలుకుతున్న దృశ్యాలు ఎన్నో కనిపిస్తున్నాయన్నారు. వాగ్దానాలన్నిటిని 98 శాతంకు పైగా నెరవేర్చి మన నాయకులు తల ఎగరేసి ప్రజల్లోకి సంతోషంగా సంతృప్తిగా వెళ్లడం గమనార్హం అని మంత్రి రోజా అన్నారు. అనంతరం రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ, గ్రామీణ నీటి పథకం అమలు తీరు గూర్చి క్షుణంగా చర్చించారు, సముద్రతీర ప్రాంతానికి సమీపంలో ఉన్న కృత్తివెన్ను, బంటుమిల్లి మండలాల్లో తాగునీటి సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్న ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులకు పదే పదే చెబుతున్నప్పటికీ ఆశించిన స్థాయిలో వారు సరిగా స్పందించడం లేదని మంత్రి జోగి రమేష్ ఆరోపించారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాలకు ట్యాంకర్లు ఏర్పాటు చేసి తాగు నీరు సరఫరా చేయాలని తాను గతంలోని సూచించానని అందుకు సంబంధించి ఏమేమి చర్యలు తీసుకున్నారని, ప్రశ్నిస్తూ, తాను ఆశించిన స్థాయిలో మార్పులు రాలేదని బంటుమిల్లి డిఈని మంత్రి ప్రశ్నించారు. తాగునీటి ఇబ్బందిని ఎదుర్కొంటున్న గ్రామాలకు గ్రామీణ నీటి సరఫరా పథకం అధికారులు నేరుగా వెళ్లి వాస్తవ పరిస్థితిని పరిశీలించాలన్నారు. కృత్తివెన్ను మండలం సీతనపల్లి వాటర్ స్కీములు సంబంధించి తాగునీరు సరఫరాలో సరైన నాణ్యత లేదని ఇటీవల తాను ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆ ఊరికి వెళ్ళగా గ్రామస్తులు నేరుగా తనకు తాగునీటి సరఫరా విషయమై ఫిర్యాదు చేశారని మంత్రి జోగి రమేష్ తెలిపారు. అలాగే చిన గొల్లపాలెం పరిస్థితి ఏ విధంగా ఉందని ప్రశ్నించారు, గ్రామం చివరి వరకు తాగునీరు సరఫరా అవుతుందా ? ఆ ప్రాంతంలో పైపులైన్ ఏర్పాటుకు 10 లక్షల రూపాయిలు మంజూరైందని, టెండర్లు పిలిచారా అని గ్రామీణ నీటి పథకం అధికారులను ఆయన నిలదీశారు. గూడూరు మండలం ఆర్వేపల్లే గ్రామంలో తాగునీటి సరఫరా పరిస్థితి తెలియచేయాలని కోరారు. పాత పైపులైను దెబ్బతినడంతో తాగునీరు' సరిగా సరఫరా కావడం లేదని గూడూరు డిఈ తెలిపింది. 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తే నూతన పైపులైన్ ఏర్పాటు చేసే అవకాశం ఉందా అని ఆ అధికారిని మంత్రి ప్రశ్నించగా, తప్పకుండా ఆయా పైపులైన్ ఏర్పాటు ద్వారా ఆర్వేపల్లికి తాగునీరు సక్రమంగా అందించవచ్చని ఆమె తెలిపారు. అనంతరం మంత్రి జోగి రమేష్ గృహ నిర్మాణ శాఖ, విద్యుత్ శాఖ, తదితర శాఖలకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు, తర్వాత, కృష్ణా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ, ఈ సమీక్షలో చర్చించిన సమస్యల్లో అత్యధిక అంశాలు నిధులు అవసరం లేకుండా అధికారుల సమన్వయంతో పరిష్కరించగలవే ఉన్నాయన్నారు. ఆయా శాఖలు సమిష్టిగా కృషిచేసి త్వరితగతిన ఆయా సమస్యలను పరిష్కరించాలన్నారు. పెడన నియోజవర్గ పరిధిలో రోడ్ల అభివృద్ధి, మరమ్మతుల కోసం ప్రభుత్వం ఇటీవలే నిధులు మంజూరు చేసిందన్నారు. టెండర్ల ప్రకియ వెంటనే పూర్తి చేసి, పనులు సత్వరం చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులకు కలెక్టర్ సూచించారు. అభివద్ధి పనుల నిర్వహణకు ప్రతి గ్రామ పంచాయితీకి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు నిధులు కేటాయించిదని, వీటితో పాటు నాడు-నేడు, మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం క్రింద పనులు అన్ని పంచాయితీల్లో విస్తతంగా జరుగుతున్నాయన్నారు. పిల్లల చదువు కోసం, కుటుంబ సభ్యుల వైద్యం కోసం అప్పులు పాలైయ్యే పరిస్థితి రాకుండా ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వివిధ శాఖల అధికారులు గుర్తించాలని ఆయన సూచించారు . వీటి పరిష్కారం కోసం ఆయా శాఖల జిల్లా, డివిజన్, మండల అధికారులు నిర్దిష్ట కార్యాచరణ రూపొందించి నివేదకలను తనకు పంపించాలని కలెక్టర్ పి రాజాబాబు ఆదేశించారు. ఈ సమావేశంలో పామర్రు శాసనసభ్యులు అనిల్ కుమార్, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటరమణ, డి ఆర్ డి ఏ ఏడి పి ఎస్ ఆర్ ప్రసాద్, హౌసింగ్ పీడీ జి.వి సూర్యనారాయణ, ట్రాన్స్ కో ఎస్ ఈ మురళీమోహన్, డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, డిఈవో తాహెరా సుల్తానా, గూడూరు ఎంపీపీ సంగా మధుసూదన రావు, గూడూరు జడ్పిటిసి వేముల సురేష్ రంగబాబు, పెడన మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ రాజులపాటి చారుమతి రామానాయుడు, కృత్తివెన్ను జెడ్పిటిసి మైలా రత్నకుమారి, ఎంపీపీ కోనసాని గరుడ ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి బాలగంగాధరరావు, బంటుమిల్లి ఎంపీపీ వెలివెల చినబాబు, గూడూరు మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి నాయుడు (పెదబాబు) పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎనస్తీషియా డే సందర్భంగా
ప్రజల్లో మరింత అవగాహన



హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : అక్టోబర్ 16 వరల్డ్ ఎనస్తీషియా డే సందర్భంగా ప్రజల్లో మరింత అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎనస్తీసియా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్ పిలుపునిచ్చారు. అక్టోబర్ 16 సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లోను , వైద్య కళాశాలల్లో ను ఎనస్తిషియా పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ తారక ప్రసాద్ తెలిపారు. 1846 సంవత్సరములో యు ఎస్ ఏ బోస్టన్ లో మొదటిసారి మత్తు వైద్యం ఇవ్వటం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా ఆనాటి నుండి ప్రతి సంవత్సరం అక్టోబర్ 16 న ప్రపంచంలోని 150 దేశాల్లో వరల్డ్ ఏనస్తీసియా డే జరుపుకుంటున్నామని డాక్టర్ ఉప్పులేటి తెలిపారు. ఈ 175 సంవత్సరాల కాల వ్యవధిలోఎనస్తిషియ లో అనేక మార్పులు వచ్చాయని రోగికి ఆపరేషన్ సమయంలో నొప్పి తెలియకుండా ఉండేందుకు జనరల్ ఎనస్తిషియ, రీజనల్ ఎనస్తిషియ , లోకల్ ఎనష్టిషియ ఎనస్తిషియ అవసరాన్నిబట్టి ఇస్తున్నారని డాక్టర్ ఉప్పులేటి అన్నారు. కోవిడ్ 19 వంటి క్లిష్ట పరిస్థితుల్లో మత్తు వైద్యులు ప్రాణాలకు తెగించి పనిచేసిన విషయం డాక్టరు ఉప్పులేటి తెలిపారు. ఐ ఆర్ సి ఎఫ్ ద్వారా డాక్టర్ ఎస్ ఎస్ సి చక్రారావ్ సి పి ఆర్ ట్రైనింగ్ ఇస్తున్నారని అన్నారు. ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎనస్తీషియా నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం వి భీమేశ్వర్ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో తిరిగి ఎనస్తిషియూ పై అవగాహన కల్పిస్తున్నారని అన్నారు .వరల్డ్ ఏనస్తీషియా డే ని పురస్కరించుకుని జరిగిన సమావేశంలో డాక్టర్ శ్రీదేవి ,డాక్టర్ విశ్వేశ్వరరావు , డాక్టర్ పి దుర్గాప్రసాద్, డాక్టర్ రాజగోపాల్ , డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ వినయ్ కుమార్, డాక్టర్ సూర్యశ్రీ తదితరులు పాల్గొన్నట్లు డాక్టరు ఉప్పులేటి తెలిపారు.

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతీ నెల మూడో సోమవారం
ఎస్పీ, కలెక్టర్ కలిసి స్పందన

అందులో భాగంగా అక్టోబర్ 16న ఎస్పీ తో జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేక స్పందన
కలెక్టర్ డా కే.మాధవీలత



రాజమహేంద్రవరం, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) ; ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అక్టోబర్ 16 సోమవారం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పి. జగదీష్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10.30 నుంచి మ.1.00 వరకు అర్జిలను స్వీకరించడం జరుగు తుందన్నారు. రాజమహేంద్రవరం లోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్పి పి. జగదీష్ తో కలిసి అర్జీలను ప్రజల నుంచి స్వీకరిస్తామన్నారు. ప్రతి నెల 3 వ సోమవారం కలెక్టర్, ఎస్పీ లు కలెక్టరేట్ కు హాజరై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతొందని ఆమె తెలిపారు. సోమవారం క్షేత్ర స్థాయి లో డివిజన్, మండల, గ్రామ సచివాలయ స్థాయి స్పందన కార్యక్రమం యధా విధిగా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా సంబంధిత డివిజన్, మండల స్థాయి అధికారులు అందరూ ఒకే చోట ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలను స్వీకరిస్తారని కలెక్టర్ తెలియ చేశారు.


శరవేగంగా రోడ్ కం రైల్వే బ్రిడ్జి రోడ్డు నిర్మాణ పనులు

హెూం మంత్రి తానేటి వనిత



రాజమహేంద్రవరం, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) ; రాజమహేంద్రవరం, కొవ్వూరులను కలుపుతూ గోదావరి నది పై నిర్మించిన రోడ్ కం రైల్వే బ్రిడ్జి పై రోడ్డు మరమత్తు పనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. ఈ మేరకు ఆదివారం రోడ్డు కం రైల్వే బ్రిడ్జి పై జరుగుతున్న పనులను ఆమె పరిశీలించారు. వాస్తవ పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హెూంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ... ముందుగా నిర్దేశించిన లక్ష్యం ప్రకారం అక్టోబర్ 26 నాటికి రోడ్డు కం రైల్వే బ్రిడ్జి పై రోడ్డు నిర్మాణ పనులు పూర్తి అవుతాయని ప్రకటించారు. నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. రోడ్డు అభివృద్ధి పనుల కోసం రెండు కోట్ల 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేస్తున్నామన్నారు. ఈ మార్గం ద్వారా అత్యవసర అవసరాల కోసం బైక్ వెళ్తున్న వారిని కూడా పూర్తిగా నిషేధించాలని అధికారులకు సూచించారు. అలాగే రైల్వే బ్రిడ్జి పనుల కోసం మరో 32 కోట్ల అంచనా వ్యయం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా నవరాత్రులు



వేమవరం, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) ; కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో దసరా శరన్నవరాత్రులలో భాగముగా మొదటి రోజు అనగా ది.15.10.2023 శ్రీ అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవిగా అలంకరణ రూపములో భక్తులకు దర్శనము ఇచ్చియున్నారు. ఉదయం శ్రీ అమ్మవారికి అభిషేకం అనంతరం ఉదయం గం.. 8.54 నిఎలకు గుడివాడ వై.యస్.ఆర్.పార్టీ అధికారి ప్రతినిధి శ్రీ దుక్కిపాటి శశిభూషణ్ గారిచే కలశ స్థాపన జరిగినది. అనంతరం దీక్షధారణ, శ్రీ అమ్మవార్కి సహస్ర నామార్చన, అగ్ని ప్రతిష్టాపన, శ్రీ లక్ష్మి గణపతి సహిత నవగ్రహ హవనములు జరిగినది. ఈ కార్యక్రమములో దేవస్థాన కార్యనిర్వహణా ధికారి శ్రీ కానూరి సురేష్ బాబు గారు మరియు ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ శేషం వీర వెంకట కృష్ణ మూర్తి గారు మరియు సభ్యులు పామర్తి వెంకట స్వామి గారు, వల్లూరి వెంకట రావు గారు, బాడిగ లీల సౌజన్య గారు, నారేపాలెం వెంకట నిర్మల పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాద వితరణ జరిగినది. సాయంత్రం గం.. 5.30ని..ల నుండి సాయంకాలార్చన, ఉంజల్ సేవ, పంచ హారతులు నిర్వహించుట జరుగును. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరుగును. మధ్యా హ్నం వేణుగోపాల భజన సమాజం, శ్రీ శివ సాయిరాం భజన సమాజం వారిచే భజన కార్యక్రమము, రాత్రి శ్రీ బాల రాజేశ్వరి కూచిపూడి నృత్యలయం, రాజమహేంద్రవరం వారిచే కూచిపూడి నృత్య ప్రద ర్శన మరియు మాధురి ఆర్కెస్ట్రా, విజయవాడ వారిచే భక్తి సంగీత విభావరి నిర్వహించుట జరుగును.

శ్రీ అమ్మ వారి దేవస్థానములో జరుగు రేపటి కార్యక్రమములు వివరములు.

రేపు అనగా ది.16.10.2023 ఉదయం 6.00 నుండి భక్తులకు శ్రీ అమ్మ వారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి గా దర్శనం ఇచ్చెదరు. ఉదయం గం. 09.00 ని. నుండి శ్రీ అమ్మవారికి నిత్యార్చన, సహస్ర కుంకుమార్చన, మన్యుసూక్త, శ్రీ లలితా, రుద్ర మూలమంత్ర హవనములు జరుగును. సాయంత్రము గం. 05.30 ని. నుండి సాయంకాలార్చన, ఉయ్యాల (ఉంజల్) సేవ, పంచహారతులు, నీరాజన మంత్రపుష్పములు, చతుర్వేద స్వస్తి. కార్యక్రమములు జరుగును అని దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ కానూరి సురేష్ బాబు గారు తెలియజేసియున్నారు.

ఘనంగా దుర్గాదేవి విగ్రహప్రతిష్ట



కుప్పం15అక్టోబర్(ఆంధ్రపత్రిక) ; శరన్నవ రాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణం లో హిందూ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్టించారు. పట్టణం లోని ప్యాలెస్ రోడ్ లో దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్టించి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. తొమ్మిది రోజులు పాటు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనం చేయడం జరుగుతుందని... హిందూ పరిరక్షణ సమితి సభ్యులు తెలిపారు. మొట్టమొదటిసారి కుప్పంలో హిందూ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే నా లక్ష్యం

శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ బతైయ్య నాయుడు



శ్రీకాళహస్తి ,అక్టోబర్ 15 (ఆంధ్రపత్రికి) : కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే నా లక్ష్యమని శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ బతైయ్య నాయుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఏఐసీసీ నామినేట్ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీనాయకులు అందరూ ఆయనకు ఆదివారం అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బతైయ్య నాయుడు మాట్లాడుతూ నాకు ప్రధాన కార్యదర్శిగా ఏపీసీసీ ప్రెసిడెంట్ రుద్రరాజు , ఏఐసీసీ సెక్రటరీ మోయప్పన, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్ర రావు ఆశీస్సులతో వచ్చిన ప్రధాన కార్యదర్శి పదవికి న్యాయం చేస్తానని అన్నారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తానని అందరూ కార్యకర్తలను, నాయకులను కలుపుకొని సమిష్టిగా కాంగ్రెస్ పార్టీకి కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలని దానికి మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మ శివకుమార్, ఎక్స్ కౌన్సిలర్ జానీ భాష, జిల్లా సెక్రెటరీ విజయ శేఖర్, బీసీ సెల్ నాయకుడు వెంకట ముని, ఎస్సీ సెల్ నాయకుడు గోపి, ఏర్పేడుమండల అధ్యక్షుడు వడివేలు, శెట్టిపల్లి శివయ్య, నాగూర్ అయ్యా, మోహన్, చిరంజీవి, రమణయ్య, వీర రాఘవరెడ్డి, సురేష్, బాలాజీ , వానమ్మ, బానమ్మ, మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేరుపాలెం రజకులపేటలో ఘనంగా ప్రారంభమైన
శ్రీదేవి నవరాత్రి మహెూత్సవములు



నరసాపురం మొగల్తూరు అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం నార్త్ గ్రామం శివాలయం వీధి రజకులపేటలో శ్రీదేవి నవరాత్రి మహెూత్సవములు (11 వ వార్షికోత్సవం) ఆదివారం ఉదయం అత్యంత వైభవముగా ప్రారంభమయ్యాయి. గ్రామాల కు చెందిన పేరుపాలెం వెంకటేశ్వర్లు-లీలావతి దంపతులకు కలసస్థాపన కార్య క్రమం నిర్వహించారు. దేవి శరన్నవరాత్రి మహెూత్సవ సందర్భంగా శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఉత్సవ విగ్రహానికి భక్తులు పెద్ద సంఖ్యలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించి దర్శించుకున్నారు.


సేరేపాలెంలో ఘనంగా ప్రారంభమైన
శ్రీదేవీ నవరాత్రి మహెూత్సవాలు



నరసాపురం మొగల్తూరు అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం సేరేపాలెం గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయం దగ్గర శ్రీదేవి నవరాత్రి మహెూత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామానికి చెందిన భక్తులు శ్రీ కనకదుర్గమ్మ వారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.

న్యాయానికి సంకెళ్లు ఇంకెంత కాలం ?

-తెలుగుదేశం పార్టీ నాయకులు



శ్రీకాళహస్తి, అక్టోబర్ 17 (ఆంధ్రపత్రిక): పరదేశీయుల పాలనలో మగ్గిపోతున్న భరతమాత ముద్దు బిడ్డలు పోరాడి సాధించుకున్న స్వాతంత్ర్య ఫలాలను అనుభవించేలా మహానుభావులు రూపొందించి, అందించిన రాజ్యాంగపరమైన హక్కులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు అందకుండా న్యాయానికి వేసిన సంకెళ్లు ఇంకెంత కాలం ఉండాలని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు ఆదివారంఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక జయరాం రావు వీధిలో చేతికి సంకెళ్లు తగిలించుకొని, కళ్లకు గంతలు కట్టుకొని న్యాయానికి సంకెళ్లు తొలగించమని ప్రార్థించారు.

తనపై అక్కసుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పెట్టిన అక్రమ కేసుల నుండి తనను విముక్తి కల్పించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న న్యాయపోరాటం చట్టపరంగా సహేతుకమైనదేనని తేల్చడానికి న్యాయవ్యవస్థ తీసుకుంటున్న సమయం నిరపరాధికి విధించిన శిక్ష గానే భావించాల్సి వస్తోందని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. తన అధికార బలాన్ని ఉపయోగించి రాజ్యాంగ వ్యవస్థలను లోబరుచుకొని రాజకీయాలలో , వ్యాపారరంగంలో ఉన్న తన ప్రత్యర్థులను అణచివేయడానికి ప్రయోగిస్తున్న అక్రమ కేసుల నుండి విముక్తి పొందడానికి అవసరమైన న్యాయం సరైన సమయానికి దక్కకుండా న్యాయానికి సంకెళ్లు వేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి గడ్డి పెట్టే రోజు దగ్గరలోనే ఉందని తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, గాండ్ల తేలిక కుల సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, గిరిజన విభాగం తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు యం. సుబ్బయ్య, తెలుగు రైతు తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షుడు ప్రకాష్ నాయుడు, తొట్టంబేడు మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు, తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ వైస్ ఛైర్మన్ షేక్ ఖాదర్ బాషా, తిరుపతి పార్లమెంటు నాయకులు బీమాల భాస్కర్, చిల్లకూరు మణి, పూల శేఖర్, షేక్ మహమ్మద్ రఫీ, షేక్ జిలానీ, ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సంక్షేమం కోసం

మృత్యుంజయ హెూమం.. !

టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన మాజీ మంత్రి కొల్లు రవీంద్ర..!



మచిలీపట్నం అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) ; తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి పోలీట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర నేతృత్వంలో నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగుండాలని అక్రమ అరెస్ట్ నుండి నిర్దోషి గా బయటకు రావాలని ఆకాంక్షిస్తూ మృత్యుంజయ హెూమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెక్(ఎఫ్ ఎల్ సి) ఏర్పాట్లు

తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ



మచిలీపట్నం అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) ; కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నంలో కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్లలో ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ఏర్పాట్లు ఆదివారం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి పి. రాజాబాబు, జిల్లా ఎస్పీ పి. జాషువా తనిఖీ చేశారు. ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ సోమవారం ఉదయం ప్రారంభమవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియలో ఎన్నికల సంఘం నిబంధనలు తూ చ తప్పక పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈవీఎంల ఫస్ట్ లెవెల్ తనఖీ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరగాలని, తనిఖీ చేసిన ఈవీఎంలకు సంబంధించి ఎప్పటికప్పుడు తనకి అధికారుల, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సంతకాలు తీసుకోవలసి ఉంటుందన్నారు. ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమానికి సంబంధించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు, తనిఖీ ప్రక్రియలో పాల్గొనే అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరికి ఐడి కార్డులు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఐడి కార్డు లేకుండా లోనికి అనుమతించకూడదని, మొబైల్ ఫోన్లు లోనికి అనుమతించకూడదని అన్నారువివిధ రాజకీయ పార్టీల అధ్యక్ష/ కార్యదర్శుల ఆథరైజేషన్ లెటర్, ఆధార్ లతో రాజకీయ పార్టీల ప్రతినిధులు ముందుగా ఐడి కార్డులు పొందాలన్నారు. ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి వారు, రాష్ట్ర , కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించి పరిశీలిస్తారని, అందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు గావించినట్లు తెలిపారు. డిఆర్వో పి వెంకటరమణ, ఫస్ట్ లెవెల్ చెకింగ్ పర్యవేక్షకులు మరియు డిపిఓ నాగేశ్వర నాయక్, బందర్ డిఎస్పి మాధవరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

విజయవాడ పార్లమెంట్ సభ్యుని కార్యాలయం కేశినేని భవన్ వద్ద న్యాయానికి సంకెళ్లు కార్యక్రమం



విజయవాడ, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : విజయవాడ పార్లమెంట్ సభ్యుని కార్యాలయం కేశినేని భవన్ వద్ద ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పరసపోగు రాజేష్ గారి ఆధ్వర్యంలో చేతులుకి నల్ల రిబ్బన్లుతో సంకెళ్లు వేసుకొని చంద్రబాబు గారికి సంఘీభావంగా నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోగంటి రామారావు, మాజీ డిప్యూటీ మేయర్ గోగుల రమణ , రాష్ట్ర నగరాల సాధికార సమితి కన్వీనర్ మరిపిళ్ళ తిరుమలేష్, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ అమానుల్లా, ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు సోలంకి రాజు, నూతక్కి రాజేంద్రప్రసాద్ (మెకానిక్ బాబు), పైడిమాల సాల్మన్ రాజు, ప్రొఫెషనల్ వింగ్ ప్రధాన కార్యదర్శి వసీం అక్రమ్, అనిల్ తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

ఘనంగా అబ్దుల్ కలాం గారి

92వ జయంతి వేడుకలు



విజయవాడ, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారి 92వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కలాం గారి చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. గన్నే ప్రసాద్ మాట్లాడుతూ 1931 అక్టోబర్ 15వ తారీఖున తమిళనాడు రాష్ట్రంలో, మారుమూల గ్రామంలో జన్మించి, పట్టుదలతో స్వయంగా ఎదిగి, ఉన్నత విద్యాభ్యాసం చేసి, భారతదేశానికే తలమానికంగా నిలిచారన్నారు. శాస్త్ర ,సాంకేతిక రంగాల్లో ఆయన చేసిన కృషి మరువలేని అన్నారు. కలాం గారు నిరడంబరా జీవితం గడిపారన్నారు. కలాం గారి పరిశోధన వల్లే శత్రుదుర్భేదంగా భారతదేశం ఉందన్నారు. భారత క్షిపణి వ్యవస్థ పితామహుడైన అబ్దుల్ కలాం గారి ఆధ్వర్యంలో 1998లో ప్రోక్రాన్ అణుపరీక్షలు జరిగాయని, దేశ రక్షణ వ్యవస్థలో ఆయన హయాంలోనే స్వయం వృద్ధి జరిగిందని, భారత్ అణు ఆయుధా దేశాల సరసన నిలిచి అంతర్జాతీయంగా కీర్తి ప్రతిష్టలు అర్జించిందన్నారు. కలాం గారి లాంటి ఉన్నత వ్యక్తిని రాష్ట్రపతిగా ప్రతిపాదించిన ఘనత తెలుగుదేశం పార్టీకె దక్కిందన్నారు. విద్యార్థులకు తనదైన శైలిలో ఉన్నత విద్యార్థులుగా తయారు చేయాలని ఉద్దేశంతో కడవరకు విద్యార్థుల గురించి ఆలోచించారని, అటువంటి మహెూన్నత వ్యక్తిని గౌరవించుకోవడం మన అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి నాగేశ్వరరావు, పామర్తి కిషోర్ బాబు, వాకా వెంకటేశ్వరావు గౌడ్, దేవరపల్లి ఆంజనేయులు, పడాల గంగాధర్, పొన్నం రవికుమార్, చంద్ర కిషోర్, కోసరాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధార్థ ఫార్మసీ కళాశాల గ్రౌండ్స్ నందు

దేవీ నవరాత్రి ఉత్సవాలు





విజయవాడ, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : విజయవాడ శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో సిద్ధార్థ ఫార్మసీ కళాశాల గ్రౌండ్స్ నందు దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు బాల త్రిపుర సుందరి దేవి అలంకరణ... నిర్వహించిన శత చండీ యాగంలో పాల్గొన్న సినీ హీరో వేణు , కమిటీ చైర్మన్ గోకరాజు గంగరాజు మరియు ఉపాధ్యక్షులు డాక్టర్ చదలవాడ నాగేశ్వరావు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

అంగ రంగ వైభవంగా దసరా నవరాత్రులు ప్రారంభం..!

ఉదయం నుండి విశేష సంఖ్యలో భక్తులు వివిధ దేవాలయాల దర్శనం..!

ఆధ్యాత్మిక శోభతో అలరారిన నగరం..!







మచిలీపట్నం అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) ; నగరం ఆధ్యాత్మిక శోభతో పులకించింది. దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలు సందర్భంగా వివిధ దేవాలయాల్లో అమ్మవార్లని పుష్పాలతో అలంకరించారు. అమ్మవారిని బాలాత్రిపుర సుందరి దేవిగా అలంకరించడం జరిగింది. శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో, త్రిశక్తి పీఠంలో, ముత్యాలమ్మ దేవాలయంలో, ఈడేపల్లి శక్తి గుడిలో, గంగానమ్మ దేవాలయంలో హిందూ కళాశాల ప్రాంగణంలో ఉన్న సరస్వతి దేవాలయాల్లో ఉదయం నుండి భక్తులు విశేష సంఖ్యలో అమ్మవారిని భక్తులు విశేషంగా దర్శించుకున్నారు. విద్యుత్ దీప కాంతులతో అన్ని ఆలయాలు విశేషంగా అలరారాయి. నగరంలో శరన్నవరాత్రి మహెూత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కరోనా అనంతరం పరిస్థితులు చక్కబడటంతో దేవాలయాలన్నీవిద్యుత్ దీప కాంతులతో కళకళలాడాయి. శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం తో బాటు వివిధ దేవాలయాల్లో ఆదివారం శ్రీదేవి నవరాత్రి మహెూత్సవాలు సందర్భంగా శ్రీ పార్వతీ దేవికి, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవికి, సరస్వతి దేవికి, వివిధ దేవాలయాల్లో అమ్మవార్లకు సుప్రభాత సేవ, సహస్రనామ కుంకుమార్చనలు, నగరేశ్వర స్వామికి ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. కన్యకా పరమేశ్వరి దేవి వద్ద తాడేపల్లి మెహర్ బాబా – శ్యామలా దంపతులు, గుడివాడ మెహర్ ప్రసాద్ – సుజాత దంపతులు, శ్రీ పార్వతీ దేవి వద్ద ఆలయ పాలకవర్గ కార్యదర్శి మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ – శ్రీదేవి దంపతులు శాస్త్రోక్తంగా కలశ స్థాపన గావించారు. భూమాత, గోమాత, తులసి మాత పూజలు జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవార్లను సర్వాభరణాలతో అలంకరించారు. కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గణపతిని నాణెములతో అలంకరించారు. మహిళా విభాగ సభ్యులు శ్రీ లలిత, శ్రీ విష్ణు సహస్రనామ పారాయణలు నిర్వహించారు. రాత్రి పంచ వాయిద్యాలతో నక్షత్ర హారతి, నీరాజన మంత్ర పుష్పాలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ పాలకవర్గ అధ్యక్షుడు మామిడి మురలీకృష్ణ, కార్యదర్శి మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, ఉపాధ్యక్షుడు సామా వెంకట లక్ష్మీ కాంతారావు, సహాయ కార్యదర్శి బైసాని హయగ్రీవ రావు, కోశాధికారి ఉడత్తు శ్రీనివాసరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు. వివిధ దేవాలయాల్లో దేవతా మూర్తుల అలంకరణ అత్యద్భుతంగా నిర్వహించారు. శక్తి పటాల ఊరేగింపు తో నగరం ఆధ్యాత్మిక శోభతో పులకించింది. అమ్మ వారి నామ స్మరణతో అన్ని ఆలయాలు అలరారాయి.



కూచిపూడి నాట్య పరిరక్షణకు

వెంపటి చినసత్యం చేసిన సేవలు ఎనలేనివి..!

జిల్లా ఇన్చార్జి మంత్రి ఆర్కే రోజా..!





మచిలీపట్నం అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) ; పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చిన సత్యం కూచిపూడి నాట్య సాంప్రదాయ పరిరక్షణ కి, పునరుద్ధరణకి, ప్రాచుర్యానికి ఎంతో కృషి చేశారని మంత్రి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన అభ్యుదయ శాఖ మంత్రివర్యులు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు ఆర్కే రోజా కొనియాడారు. ఆదివారం కృష్ణాజిల్లా మొవ్వ మండలం కూచిపూడి గ్రామంలోని శ్రీ సిద్ధేంద్ర యోగి కళాక్షేత్రంలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా యంత్రాంగం, సేవ్ కూచిపూడి ఆర్టిస్ట్, కూచిపూడి అకాడమీ చెన్నై, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, జయహెూ భారతీయం సంయుక్త ఆధ్వర్యంలో పద్మభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ వెంపటి చిన సత్యం గారి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆలరించాయి. ముఖ్యంగా అక్షర, ఇమాంసి, అన్షికలు టెంపుల్ నృత్యం, కూచిపూడి ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో డాక్టర్ వెంపటి చినసత్యం మనవరాలు కామేశ్వరి బృందం చెన్నై వారి ఆధ్వర్యంలో మహిషాసుర మర్ధిని నృత్యం ఎంతో అద్భుతంగా కమనీయంగా ప్రదర్శించారు. అలాగే నాలుగవ ప్రపంచ కూచిపూడి దినోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వెయ్యి మంది విద్యార్థులు డాక్టర్ వెంపటి చిన సత్యం రూపొందించిన బ్రహ్మాంజలి మహా బృంద నృత్యం ఆహుతులను మంత్రముగ్ధుల్ని చేసింది. తొలుత ఇంచార్జి మంత్రివర్యులు వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీ సిద్ధేంద్ర యోగి కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డాక్టర్ వెంపటి చినసత్యం జీవిత విశేషాలను తెలిపే చిత్ర ప్రదర్శనను ప్రారంభించారు అనంతరం జ్యోతి ప్రకాశనం చేసి డాక్టర్ వెంపటి చినసత్యం వేడుకలను ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర సృజనాత్మకత సాంస్కృతిక సమితి సీఈవో ఆర్ మల్లికార్జున రావు రూపొందించిన డాక్టర్ వెంపటి చినసత్యం చిత్రపటాన్ని మంత్రులు ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఆర్కే రోజా మాట్లాడుతూ మన సంస్కృతి, కళలను సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డాక్టర్ వెంపటి చినసత్యం కూచిపూడి నాట్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయులని అన్నారు. ఈ వేడుకలతో కూచిపూడి ప్రాంతమంతా అంగరంగ వైభవంతో పండుగ వాతావరణం నెలకొంది అన్నారు. డాక్టర్ వెంపటి చినసత్యం కూచిపూడి గ్రామంలో పుట్టి ఆ గ్రామానికి పరిమితం కాకుండా కూచిపూడి నృత్యాన్ని ప్రపంచంలో మారుమోగేలా కృషి చేశారన్నారు. ఏ రాష్ట్రానికి వెళ్లిన, ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఏ కార్యక్రమంలోనైనా మొదట తెలుగు నేలను తెలుగు ఖ్యాతిని ప్రతిబింబించే విధంగా కూచిపూడి నృత్యంతో ప్రారంభిస్తారన్నారు. డాక్టర్ వెంపటి చిన సత్యం మరణించి 13 సంవత్సరాల అయినప్పటికీ వారి శిష్యులు ప్రదర్శించే హావభావాలు, నృత్యంలో సజీవమై కనిపిస్తున్నారన్నారు. సినిమా పరిశ్రమలో కూడా వైజయంతి మాల, హేమమాలిని, జయలలిత, ప్రభ ,చంద్రకళ, మంజు భార్గవి వంటి ఎందరో నటీమణులు వారి వద్ద శిష్యరికం చేశారన్నారు. 2011లో 1800 మంది చిన్నారులతో ప్రదర్శించిన కూచిపూడి నృత్యం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదయిందన్నారు. తల్లిదండ్రులు తమఆడపిల్లలను కూచిపూడి నృత్యం నేర్చుకునేందుకు ప్రోత్సహించాలని తద్వారా వారికి వ్యాయామంతో పాటు ఆరోగ్యం కూడా పొందవచ్చు అన్నారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ డాక్టర్ వెంపటి చినసత్యం కూచిపూడి గ్రామంలో పుట్టి కూచిపూడి నాట్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయులని ప్రశంసించారు. గతంలో విజయవాడ చెన్నై లో జరిగే వారి జయంతి వేడుకలను మంత్రి ఆర్కే రోజా చొరవతో ఈరోజు వారు జన్మించిన కూచిపూడి గ్రామంలోనే జరుపుకోవడం ఎంతో గొప్ప విషయం అన్నారు. కూచిపూడి నృత్యం వంటి కళారూపాలను మరిచిపోతున్న తరుణంలో డాక్టర్ వెంపటి చినసత్యం వారి శిష్య బృందం ప్రపంచవ్యాప్తంగా కూచిపూడి నృత్యానికి ప్రాచుర్యం కల్పిస్తూ ఆరాధిస్తుండడం వారిని వారి తల్లిదండ్రులు ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ ప్రతి రాష్ట్రానికి ఏదో ఒక కళారూపం ముఖ్యంగా చెప్పుకుంటున్నామని, ఆ ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూచిపూడి నృత్యం, ఒరిస్సాకు ఒడిస్సి,, ఉత్తరప్రదేశ్ కు కథాకళి, కేరళ కు మోహిని అట్టం వంటి కళారూపాలు ఎంతగానో ప్రాముఖ్యత సంతరించుకున్నాయన్నారు. మరుగున పడిపోతున్న కూచిపూడి నృత్యానికి డాక్టర్ వెంపటి చిన సత్యం జీవం పోసి విశ్వవ్యాప్త ప్రాచుర్యానికి ఎంతగానో కృషి చేశారన్నారు. వివిధ ప్రాంతాల్లోని నాట్యాచారులను, విద్యార్థులను ఒక చోట చేర్చి ఇలాంటి పెద్దయెత్తున వేడుకలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ తాను ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గం పరిధిలో మహానుభావులు డాక్టర్ వెంపటి చినసత్యం జన్మించిన కూచిపూడి గ్రామం ఉండటం వారి ద్వారా కూచిపూడి నృత్యం ప్రపంచానికి పరిచయం కావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అలాగే మన జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య గారు జన్మించిన ప్రాంతం భట్ల పెనుమర్రు కూడా తన పరిధిలోనే ఉండటం సంతోషకర విషయం అన్నారు. శ్రీ సిద్ధేంద్ర యోగి కళాశాలను అన్ని విధాల అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రిని, మంత్రిని కోరుతున్నానన్నారు. రాష్ట్రంలో రెండు కళాశాలలు ఉన్నాయని తెలుగు విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని కూచిపూడి లో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రముఖ నర్తకి కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత మంజు భార్గవికి డాక్టర్ వెంపటి చినసత్యం జయంతి పురస్కారాన్ని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున రెండు లక్షల రూపాయల నగదు బహుమతిని మంత్రులు అతిథులు అందజేసి ఘనంగా సత్కరించారు. డాక్టర్ వెంపటి చినసత్యం జీవిత విశేషాలను తెలియజేసే పుస్తకాన్ని ఈ సందర్భంగా మంత్రులు అతిథులు ఆవిష్కరించారు. అలాగే శ్రీ సిద్ధేంద్ర యోగి కళాక్షేత్రం కూచిపూడి ప్రధానాచార్యులు కేంద్ర సంగీత నృత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి గారికి సిద్ధేంద్ర యోగి పురస్కారం, నాట్యాచార్యులు మాధవ పెద్ది మూర్తికి వెంపటి చినసత్యం జీవిత సాఫల్య పురస్కారం, వేదాంతం రాదే శ్యామ్ కు డాక్టర్ పద్మశ్రీ శోభా నాయుడు జీవిత సాఫల్య పురస్కారం,పార్వతీ రామచంద్రన్ కుమారి లంక అన్నపూర్ణ జీవిత సాఫల్య పురస్కారం,పటాన్ మొహిద్దిన్ ఖాన్ కు వెంపటి వెంకట్ సేవా పురస్కారాలను మంత్రులు అతిథులు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంగీత నాటక అకాడమీ సభ్యులు డాక్టర్ ఎస్పీ భారతి, రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి సమితి చైర్పర్సన్ వంగపండు ఉష, అధికార బాషా సంఘం సభ్యులు డాక్టర్ డి.మస్తానమ్మ,రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి సమితి ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఆర్ మల్లికార్జున రావు, డిఆర్ఓ పి. వెంకటరమణ, ఉయ్యూరు ఆర్డిఓ విజయ్ కుమార్, డిఆర్డిఏడ్ డ్వామా పీడీలు పిఎస్ఆర్ ప్రసాదు, సూర్యనారాయణ, విద్యుత్ అధికారి భాస్కరరావు, తహసిల్దార్ ఆంజనేయ ప్రసాద్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు కళాకారులు, వారి తల్లిదండ్రులు, కళాభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నిరంతర వైద్య విద్యా కార్యక్రమం



విజయవాడ, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో "స్ట్రక్చరల్ కార్డియాక్ ఇంటర్వెన్షన్స్ కాంక్లేవ్'2023" నిరంతర వైద్య విద్యా కార్యక్రమం ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో కార్డియాక్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ చాప్టర్ సహకారంతో గుండె జబ్బుల వైద్యంలో శస్త్ర చికిత్సలకు బదులుగా వచ్చిన ఇంటర్వెన్షన్ వైద్య విధానంలో నిర్వహించే అధునాతన వైద్య విధానాలపై రమేష్ హాస్పిటల్స్ నందు నిరంతర వైద్య విద్యా కార్యక్రమం నిర్వహించారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.పోతినేని రమేష్ బాబు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మానవులలో వచ్చే రుగ్మతల నివారణ,చికిత్సలలో రోజురోజుకు ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని అదే విధంగా గుండె జబ్బుల వైద్యంలో కూడా శస్త్ర చికిత్సలకు బదులుగా ఇన్వేజివ్ వైద్య చికిత్సలలో గణనీయమైన పురోగతి కనిపిస్తుందని దాగి ఉన్న గుండె జబ్బులను ముందే కనుగొనడం దగ్గర నుంచి జబ్బు వచ్చిన తరువాత చేసే అధునాతనమైన వైద్య చికిత్సలను కూడా వైద్యులు ఎప్పటి కప్పుడు ఆకళింపు చేసుకోవాలని తెలియచేశారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ చిన్న పిల్లల గుండె వైద్యనిపుణులు డాక్టర్.జ్యోతి ప్రకాష్ మరియు డాక్టర్.వాసుదేవ్ చిన్న పిల్లలు మరియు పెద్దవారిలో వచ్చే గుండె రంధ్రాల వ్యాధులైన ఎ.ఎస్.డి, వి.ఎస్.డి,పీ.డీ.ఏ వంటి వ్యాధులకు క్యాత్ ల్యాబ్ లో డివైజ్ క్లోజర్ చికిత్సల ద్వారా ఎటువంటి కోత లేకుండా ఇంటర్వెన్షన్ వైద్య విధానంలో నిర్వహించే అధునాతన వైద్య విధానాలను లైవ్ లో చూపిస్తూ వివరించారు. పెద్దలలో వచ్చే గుండె కవాటాల సమస్యలైన అయోటిక్ వాల్వ్ మార్పిడి శస్త్ర చికిత్సకు బదులుగా ట్రాన్స్ అయోటిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ (టావి), మైట్రల్ వాల్వ్ మార్పిడి శస్త్ర చికిత్సకు బదులుగా మైట్రా క్లిప్ వంటి అత్యాధునిక వైద్య చికిత్సలపై ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ప్రముఖ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులు డాక్టర్. ఎన్.రాజా రమేష్,డాక్టర్.హరిత వివరించారు. ఈ వైద్య చికిత్సలో నిష్ణాతులైన అంతర్జాతీయ ప్రముఖ సీనియర్ స్ట్రక్చరల్ హార్ట్ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్. దగ్గుబాటి రమేష్ వర్చ్యుయల్ విధానంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గుండె ఎలక్ట్రికల్ మరియు ఎరిత్మియ సమస్యలకు అబ్లేషన్ చికిత్సలతో పాటు సి.ఆర్.టి.డి వంటి అత్యాధునిక వైద్య చికిత్సల పై ప్రముఖ గుండె ఎలక్ట్రో ఫిజియాలజిస్ట్ డాక్టర్. చంద్రమౌళి వివరించారు. ఈ నిరంతర వైద్య విద్యా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్స్ సూపరింటెండెంట్ డాక్టర్. దాసరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వైద్యులందరూ ప్రపంచవ్యాప్తంగా వైద్య శాస్త్రంలో వస్తున్న అధునాతన వైద్య విధానాలను ఎప్పటికప్పుడు అంది పుచ్చుకోవాలని వైద్య విద్యా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్న ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి చిన్న పిల్లల గుండె వైద్యశాల సంచాలకులు డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి,ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ అబ్జర్వర్ డాక్టర్.ఎస్.కేశవరావు బాబు మరియు కార్డియాలజిస్టులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తోలకాలు

అక్రమ మట్టిమాఫియాకు అడ్డాగా ఎ.కొండూరు
ఖనిజ సంపదను కొల్లగొడుతున్న
ప్రజా ప్రతినిధులు
చోద్యం చూస్తున్న అధికారులు



ఎ.కొండూరు,అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక): ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలంలోని రామచంద్రపురం రెవెన్యూ పోరంబోకు పూరిగుట్టను ఓ ప్రజా ప్రతినిధి ప్రొక్లైన్ సహాయంతో అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపి ట్రాక్టర్లతో ప్రైవేట్ వెంచర్లకు మట్టిని తరలించి లక్షలాది రూపాయలు గడుస్తున్నప్పటికీ రెవెన్యూ పోలీస్ మైనింగ్ అధికారులు చోద్యం చూస్తున్నారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. అధికారులు సెలవు దినాల్లో అనుమతులు ఇస్తూ అంటీ ముట్టని నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని మండల ప్రాంత ప్రజలు విమర్శిస్తున్నారు ప్రభుత్వఆదాయానికి గండికొడుతూ లక్షలాది రూపాయలు జేబులు నింపుకుంటున్న మట్టి మాఫియా ఆగడాలు రోజురోజుకు మితిమీరి పోతున్నాయని ఆరోపించారు.అక్రమ మట్టి తవ్వకాలు ప్రజా ప్రతినిధుల, కనుసనల్లో జరుగుతున్నప్పటికీ అధికారులు అంటీ ముట్టని నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని మండల ప్రాంత ప్రజలు విమర్శిస్తున్నారు. అక్రమార్కుల తవ్వకాలతో చెరువులు, గుట్టలు, పట్టా భూములు కనుమరుగుతున్నాయి. ప్రభుత్వ సంపదను కొల్లగొడుతూ పర్యావరణానికి హాని కలిగిస్తున్నారు. ముందస్తు ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. మండలంలో మట్టి మాఫియా రోజురోజుకి పెట్రేగి పోతుంది. మండలంలోని పలు గ్రామాల్లో అక్రమార్కులు ప్రభుత్వ భూముల్లో, ఇరిగేషన్ చెరువుల్లో, రెవెన్యూ పోరంబోకు గుట్టల్లో, వాగుల్లో, పట్టా భూముల్లో గుట్టుచప్పుడు కాకుండా రాత్రి సమయాల్లో అక్రమ మట్టి తవ్వకాలు జరుపుతూ లక్షలాది రూపాయలు గడిస్తున్నారు. రామచంద్రపురం గ్రామంలో స్థానిక ప్రజా ప్రతినిధి జగనన్న గృహాలకు మట్టి తోలకాలు జరుపుతున్నామని అధికారులను మభ్యపెట్టి ప్రైవేటు వెంచర్లకు మట్టి తోలకాలు జరుపుతూ ట్రక్కు మట్టికి రూ.వెయ్యి రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని గ్రామస్తుల ఆరోపించారు. గతంలో తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో టిడిపి నాయకులు పూరిగుట్ట మట్టిని తరలిస్తుంటే వైసీపీ నాయకులు ఎమ్మెల్యే కొక్కిలగడ్డ రక్షణనిధి దృష్టికి తీసుకువెళ్లి నిలుపుదల చేయించారని, అదే నాయకులు పూరిగుట్టను అక్రమంగా త్రవ్వి మట్టి దందా చేస్తున్నప్పటికీ, అధికారులు ప్రజాప్రతినిధులు చోద్యం చూస్తున్నారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. అక్రమార్కులు ప్రైవేటు వెంచర్లకు మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. మండలంలో గతకొద్ది రోజులుగా ఈ అక్రమ మట్టి దందాకు అడ్డు అదుపు లేకుండా పోయింది. అక్రమ వ్యాపారాన్ని నివారించే వ్యవస్థ కరువైందని పలువురు విమర్శిస్తున్నారు. అక్రమ మట్టిదందాకు రాజకీయ నాయకుల, ప్రజా ప్రతినిధుల, అధికారుల సహకారం పుష్కలంగా ఉండటంతో అక్రమార్కులు తమ వ్యాపారాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో అక్రమార్కులు అర్ధరాత్రి మట్టితోలకాల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. అక్రమ మట్టి తవ్వకాల గురించి రెవెన్యూ ,మైనింగ్, పోలీస్, ఇరిగేషన్ అధికారులకు తెలియపరిచినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని మండల ప్రాంత ప్రజల ఆరోపిస్తున్నారు. అధికారంలో ఉన్నామని మనం ఏం చేసినా చెల్లుబాటు అవుతుందని అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు అక్రమ మట్టి మాఫియాకు తెరలేపారు. ఇటీవల జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే కొక్కిలగడ్డ రక్షణ నిధి మాట్లాడుతూ అక్రమంగా చెరువుల నుండి పోరంబోకు భూముల నుండి అక్రమంగా మట్టి తరలిస్తే ఎంతటి వారి పై నైన కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని తహసిల్దార్ చాట్ల వెంకటేశ్వర్లుకు హెచ్చరించడం జరిగింది. అయినప్పటికీ కొందరు అక్రమార్కులు యదేచ్ఛగా మట్టి తవ్వకాలు జరుపుతూ లక్షలాది రూపాయలు గడిస్తున్నారు. ఇప్పటికైనా మండలంలో జరుగుతున్న అక్రమ మట్టి మాఫియా పై జిల్లా కలెక్టర్ కొరడా ఝులిపించి పర్యావరణాన్ని పరిరక్షించాలని మండల ప్రాంత ప్రజలు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు.

చంద్రబాబు క్షేమం కోరి

చర్చిలో ప్రార్థనలు చేసిన కాగిత కృష్ణ ప్రసాద్



బంటుమిల్లి,అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక): పెడన నియోజవర్గం బంటుమిల్లి మండలం పెద్ద తుమ్మిడి గ్రామంలో చంద్రబాబు నాయుడు ఆరోగ్యం కుదుటపడాలని ఆయన నిర్దోషిగా బయటకు రావాలని పెడన నియోజకవర్గ ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్ పెద్ద తుమ్మిడి చర్చిలో పాస్టర్ సమక్షంలో ప్రార్థన చేయడం జరిగింది క్రీస్తు ఆశీస్సులు చంద్రబాబు నాయుడుకి ఉండాలని కోరుకుంటూ ఇంఛార్జి కాగిత కృష్ణప్రసాద్ ప్రార్థన చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బోర్ర కాశి, గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లా శీను, ఎస్సీ నాయకులు పాలడుగు వెంకటేశ్వరరావు, భూపతి రమేష్ ,మురాల నాగ, పండు ,చిన్న ,పోలగాని వాసు, సింగంశెట్టి శీను, అంగర రంగనాదు, ఇల్లూరు లీలా కృష్ణ, కట్ట స్వామి, సన్నాల ప్రసాద్, కాగిత కుమార్,మరియు క్రిస్టియన్ పెద్దలు తదితరులు చంద్రబాబు నాయుడు ఆరోగ్యం గురించి క్షేమంగా ఉండాలని, ఆరోగ్యం బాగుండాలని క్రీస్తును ప్రార్థించడం జరిగింది.

చంద్రబాబు నిర్దోషిగా విడుదల కావాలని ప్రార్థనలు



నూజివీడు,అక్టోబర్15 (ఆంధ్రపత్రిక): రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నిర్దోషిగా విడుదలవాలనీ ఆ దేవదేవుని కృప కటాక్షాలతో ఆయురారోగ్యాలతో తిరిగి సీఎంగా రాష్ట్ర భవిష్యత్తుకు దిశా నిర్దేశంచేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే, నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు గారు నేతృత్వంలో నూజివీడు నెహ్రూ పేటలోని సి.ఎస్.ఐ చర్చ్‌లో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా దైవజనులు ఆర్. వీ ఫాస్టర్ బొడ్డు ప్రేమ్ కుమార్ గారి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి చంద్రబాబు గారు ప్రస్తుతం ఎదుర్కొంటున్న శోభనలు సమస్య తొలగిపోవాలని ప్రార్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు ,నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు అరికోటి సంగీతరావు జాలాది సుధారాణి, తురకా మాణిక్యాలరావు, తుమ్మలపల్లి అశోక్, మోచర్ల నాగరాజు, చేబత్తిన రాజు చేబత్తిన పెత్రు, నూజివీడు మండల పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాన కార్యదర్శి గద్దె రఘు బాబు,ఏలూరు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు గోగినేని మధు కిరణ్, నూజివీడు మండల క్లస్టర్ ఇంచార్జ్ యనమదల సత్యనారాయణ (నాని), దేవినేని కిషోర్, బానావతు రవి పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షునిగా శంకర్ రావు





మైలవరం, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక): ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఏపీయుఎస్) ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షునిగా మైలవరానికి చెందిన కుమ్మరి శంకర్రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏపీ యూఎస్ కౌన్సిల్ సమావేశము విజయవాడ మాధవ సదన్ యందు జిల్లా అధ్యక్షులు ఏ కృష్ణ మోహన్ అధ్యక్షతన ఆదివారం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన పెండింగ్ డిఎలను మంజూరు చేయాలని, పి ఆర్ సి ఆలస్యమవుతున్న కారణంగా ఈ ఏడాది జులై నుండి ఐ ఆర్ ను ప్రకటించాలని కోరారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వం గత జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో హామీ ఇచ్చిన విధంగా సెప్టెంబర్ 30 లోగా అన్నీ రకాల నగదు చెల్లింపులు చేయాలని ఇంకా కొంతమందికి జీతాల చెల్లింపులు చేయాలని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శంకరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం తో పాటు విద్యార్థులలో దేశ భక్తి, నైతిక విలువలు, పెద్దల పట్ల గౌరవం పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. జిల్లా ఆర్థిక కార్యదర్శి టి.కృష్ణ భాస్కర్ మాట్లాడుతూ నేడు గురువుల పట్ల అక్కడక్కడా విద్యార్థులు అనుసరిస్తున్న తీరు చూస్తే సమాజంలో ఎటువంటి పరిస్థితులున్నాయో అర్థం అవుతుందని విద్యార్థులకు నైతిక విలువల శిక్షణ ఎంతైనా అవసరం అని అన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి కె శంకరరావు జిల్లా నివేదికను సమర్పించారు. అనేక సమస్యల పట్ల ధర్నాలు, విజ్ఞాపన పత్రాలు, ప్రాతినిధ్యాలు చేయడం ద్వారా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఏపీ యూఎస్ కృషి చేసిందని తెలిపారు. అనంతరం ఏపీ యూఎస్ జిల్లా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కె.శంకరరావు, బి.కుటుంబరావు ఎన్నికయ్యారు. ఈ మేరకుజిల్లా ఎన్నికల అధికారి ఎస్ బాలాజి తెలిపారు. విజయవాడ మాధవసదన్‌లో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలోపై ఎన్నిక జరిగినదని ఇంకా జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఏ కృష్ణమోహన్, జిల్లా కోశాధికారిగా టి కృష్ణ భాస్కర్, సహాధ్యక్షులుగా బి.పవన్ కుమార్ ఉపాధ్యక్షులుగా టి.వెంకటేశ్వరరావు తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

వెండి దేవాలయంలో వైభవంగా దేవి నవరాత్రులు



జగ్గయ్యపేట,అక్టోబర్ 15(ఆంధ్రపత్రిక) పట్టణంలోని అద్దాల బజారులో వేంచేసి యున్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి వెండి దేవాలయంలో శ్రీదేవీ నవరాత్రులు వైభవంగా నిర్వహిస్తున్నారు. వేకువజా మునుంచే అమ్మవారికిపంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. శాస్త్రోత్తంగా కలశస్థాపన కార్యక్రమాన్ని అమ్మవారి ట్రస్ట్ సభ్యులచే అర్చకులు నిర్వహించారు. నవరాత్రుల్లో తొలి రోజైన ఈరోజు మహాల క్ష్మి అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. బాల త్రిపుర సుందరి దేవికి నిర్వహణ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదన అనంతరం సూర్య నమస్కారాలు, గోపూజ కార్యక్రమం, మహిళా భక్తులతో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వెండి దేవాలయ మహిళా భక్త బృందం కుంకుమార్చనకు కావలసిన పూజా సామాగ్రిని అందజేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

మంగలపాలెం భూలోక సంఘ్

సభ్యులతో టీడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ



కొత్తవలస,అక్టోబర్ 15(ఆంధ్రపత్రిక) మండలం మంగళపాలెం గ్రామంలో భూలోక యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు ఆహ్వానం మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గొంప కృష్ణ మంగలపాలెం గ్రామాన్ని సందర్శించారు, కొత్తవలస మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు గొరపల్లి రాము పొలమరాశెట్టి చిన్నప్ప ,పొలమారాశెట్టి జగ్గారావు, వల్లపు ఈశ్వరరావు (మండల పార్టీ కార్యదర్శి) కర్రీ సూర్య నూకరాజు (1వార్డ్), గుమ్మడి కోటి(15వార్డు), కంచిపాటి వేణు, తురుబిల్లి శ్రీరాములు, బోని తిరుపతిరావు, ఋసాల సూర్య నారాయణ (మాజి వార్డ్), సనబోయన రమణ (వైస్ ప్రెసిడెంట్, దేవడ),ప్రసాద్ వార్డ్ మెంబర్, బొబ్బిలి రాజు (వార్డ్ మెంబెర్),ఉగ్గిన పాపులమ్మ ,నాగబిల్లి చెల్లయ్య, పల్లి అప్పల సత్యనారాయణ, గోపిశెట్టి శ్రీను (వైస్ ప్రెసిడెంట్), స్వామి జగ్గారావు, మల్లవరపు సత్యం, చిన్నీలు, రామ్ కోటి, అప్పలనాయుడు (మాజి వార్డ్ నెంబర్లు) ,కోళ్ల వెంకట రావు, సతీష, చంటి, పెంటరావు, కొవ్వూరు వెంకట్రావు,ఎర్ర గోవింద, దాడి శ్రీను, గోరపల్లి శివ, మునురి శ్రీను,సిరా అప్పలనాయుడు,పొలమరిశెట్టి వెంకటరమణ,దాడి సోమినాయుడు, చినదెముడు, కె.శ్రీను, పొలమరిశెట్టి బాలు కొత్తవలస మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పృథ్వీశ్వరాలయంలో ఘనంగా దసరా ఉత్సవాలు

ప్రారంభం





అవనిగడ్డ(చల్లపల్లి)అక్టోబర్15(ఆంధ్రపత్రిక): చల్లపల్లి మండలం, నడకుదురు కృష్ణానది తీరంలోని ప్రాచీన శైవక్షేత్రం శ్రీబాలా త్రిపుర సుందరి సమేత శ్రీపృథ్వీశ్వర స్వామి వారి దేవస్థానంలో దసరా ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. తొలిరోజు ఆదివారం అమ్మవారికి మూల అలంకరణ బాలా త్రిపుర సుందరీ దేవిగా అలంకరించి పూజలు చేశారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో వేద పండితులు కంఠంరాజు సాయిబాబు శివాచార్య ఆలయంలో పంచామృత అభిషేకాలు, రుద్రాభిషేకం, భక్తులచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. దేవస్థానం ప్రాంగణంలోని అరుదైన పాటలీ వృక్షానికి పూజలు చేశారు. మహిళలు, భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

బోర్వంచలో ప్రపంచ చేతుల

పరిశుభ్రత దినోత్సవం



నూజివీడు,అక్టోబర్ 15(ఆంధ్రపత్రిక): నూజివీడు మండలం బోర్వంచ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఆదివారం ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా సర్పంచ్ కుంటం రాజు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించుట జరిగినది.సదరు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల కలుగు ప్రయోజనాలు గురించి కార్యక్రమ విశిష్టత ను వివరించియున్నారు.ఈ కార్యక్రమంలో నూజివీడు డివిజినల్ పంచాయతీ అధికారి వారి కార్యాలయపు పరిపాలనాధికారి అధికారి యం.వి.యస్.సత్యనారాయణ మాట్లాడుతూ చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పలు రకాల అనారోగ్య సమస్యలుకు దూరంగా ఉండవచ్చని వివరించారు. కార్యక్రమ ములో విద్యార్థులతో కార్యాలయపు సిబ్బందితో సబ్బుతో చేతులు కడిగించి గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేశారు



నూజివీడు,అక్టోబర్ 15(ఆంధ్రపత్రిక): రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసి ఏ ఆధారాలు లేకపోయినా ఆయన రాజకీయంగా ఎదుర్కోలేక ప్రతిపక్షాలను గొంతు నొక్కటం కోసమే ఈ కేసులతో భయపెట్టాలని చంద్రబాబు ని రాజమండ్రి సెంట్రల్ జైల్లో కనీస వసతులు కూడా కల్పించకూంటా 73 సంవత్సరాల చంద్రబాబు ని ఎగతాళి చేస్తూ ఆయన తినే ఆహారంలోని ఏదో కలుపుతున్నారని భువనేశ్వరిని అనటానికి కనీస మానవత్వం కూడా లేకుండా విచక్షణను మరిచి ఇలా మాట్లాడటం చాలా బాధాకరం ఆయన ఆరోగ్యాన్ని దెబ్బ తీసేటట్లు ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. ఈ ప్రభుత్వానికి ఎన్ని వినతులు ఇచ్చిన దున్నపోతుపై వాన పడినట్టుగా భావిస్తుందని ఈ ప్రభుత్వానికి కనువిప్పు కావాలని దున్నపోతుకు వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేయడం జరిగింది.

అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఘన నివాళులు

అర్పించిన భారతీయ జనతా పార్టీ శ్రేణులు



జగ్గయ్యపేట,అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక): పట్టణ శాఖ ఆధ్వర్యంలో భారతదేశ రక్షణ రంగాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన మహనీయుడు, రాష్ట్రపతి పదవికే వన్నె తెచ్చిన గౌరవనీయుడు, భారతరత్న, పద్మవిభూషణ్ అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మహనీయున్ని స్మరించుకుని వారికి ఘన నివాళులు అర్పించిన భారతీయ జనతా పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో గోలీ రాఘవేంద్ర రావు, పెనుగొండ రామకృష్ణ, చిట్టూరు సైద బాబు, సిమ్మసర్తి శ్రీనివాస్ రావు, మేడురి వెంకటేశ్వర రావు, వేద సుబ్రమణ్యం,పసుపులేటి శ్రీకృష్ణ, ధనుంజయ వర్మ, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఘన నివాళులు అర్పించిన భారతీయ జనతా పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో గోలీ రాఘవేంద్ర రావు, పెనుగొండ రామకృష్ణ, చిట్టూరు సైద బాబు, సిమ్మసర్తి శ్రీనివాస్ రావు, మేడురి వెంకటేశ్వర రావు, వేద సుబ్రమణ్యం,పసుపులేటి శ్రీకృష్ణ, ధనుంజయ వర్మ, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

భారత జాతి గర్వించదగ్గ వ్యక్తి అబ్దుల్ కలాం

- మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్



అవనిగడ్డ, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక): మాజీ రాష్ట్రపతి, భారతరత్న అవార్డు గ్రహీత, డా.ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు అవనిగడ్డ గాంధిక్షేత్రంలో ఆదివారం ఘనంగా జరిగాయి. మాజీ ఉపసభాపతి డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మండలి మాట్లాడుతూ భారతజాతి గర్వించదగిన విలక్షణ వ్యక్తిత్వం, నిరాడంబరమైన జీవనం కలిగిన మరుపురాని మహా మనిషి కలాం అని, స్వామి వివేకానంద తర్వాత అంతటి వ్యక్తి అబ్దుల్ కలాం అని, దేశంలోని యువతనే కాదు ప్రపంచంలోని విద్యార్థులకు ఆదర్శంగా ఆయన జన్మదినమైన అక్టోబర్ 15న ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. దేశభక్తికి నిలువెత్తు నిదర్శనమే కలాం జీవితమని, ఆయన నడిచిన బాట, మాట్లాడిన ప్రతి మాట స్ఫూర్తిదాయకం అని, కలాం కన్న కలలు సాకారం సాకారం చేయడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి వికాస వాహిని సంస్థ నిర్వాహకులు వి.కేశవరావు, సంచాలకురాలు శ్రావణి, ప్రముఖ చిత్రకారులు పి.చిదంబరేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు కొల్లూరి వెంకటేస్వరరావు, యాసం చిట్టిబాబు, ఘంటసాల కన్నయ్య, మండలి రామమోహనారావు, మెగావతు గోపి, బండే రాఘవ, బొప్పన కాశీ విశ్వేశ్వరరావు, యలవర్తి చిన్నా తదితరులు పాల్గొన్నారు.

ఐవీఎం సురేష్ సేవలు ప్రశంసనీయం...


- అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు
- 220 మంది విద్యార్థులకు
రూ.28 లక్షలు ఆర్థిక సహాయం



అవినిగడ్డ(చల్లపల్లి), అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక): పేద విద్యార్థులకు ఇండియా విలేజ్ మినిస్ట్రీస్(ఐవీఎం) డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కొనియాడారు. ఆదివారం చల్లపల్లి మండలం పురిటిగడ్డలో వేములపల్లి సురేష్ ఆధ్వర్యంలో 220 మంది విద్యార్థులకు రూ.28లక్షలు చెక్కులను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు చేతుల మీదుగా అందజేశారు. 220 మందిలో 190 మంది స్కూల్ విద్యార్థులకు రూ.20లక్షలు, ఇంటర్, డిగ్రీ, బీటెక్, బీ.ఫార్మసీ, ఎం.ఫార్మసీ విద్యార్థులు 30 మందికి రూ.8లక్షలు మొత్తం రూ.56 లక్షలు చొప్పున అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు దశాబ్దాలకు పైగా ఈ ప్రాంత పేద విద్యార్థిని విద్యార్థులకు, పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్న ఐవీఎం సురేష్ అభినందనీయులు అన్నారు. ఐవీఎం సురేష్ సహాయంతో వందలాది మంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. పేద విద్యార్థులు విద్యావంతులై మరి కొందరికి సహాయం చేయాలని ఎమ్మెల్యే రమేష్ బాబు సూచించారు. ఐవీఎం డైరెక్టర్ వేములపల్లి సురేష్ మాట్లాడుతూ కరోనాకు ముందు అనాథ బాల బాలికలకు విద్యా సహాయం, మహిళల ఆర్థిక స్వావలంబనకు శిక్షణ కార్యక్రమాలు, ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. కోవిడ్ సమయంలో నియోజకవర్గంలో ఇరవై వేల కుటుంబాలకు నిత్యావసర సరుకులు, బియ్యం అందచేసినట్లు తెలిపారు. గత కొన్నేళ్లుగా పేద విద్యార్థులకు విద్యా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో 220 మంది విద్యార్థులకు రూ.28లక్షలు ఆర్థిక సహాయం అందచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐవీఎం డైరెక్టర్ వేములపల్లి రోజా, ఐవీఎం ట్రస్ట్ సభ్యులు పీ.రాజేష్ బాబు, వేములపల్లి విజయ తదితరులు పాల్గొన్నారు.

కొత్తవలస మాజీ ఎంపిపి జెడ్పీటీసీలతో

టీడిపి యువ నాయకులు గొంప క్రిష్ణ



కొత్తవలస,అక్టోబర్ 15(ఆంధ్రపత్రిక) మండల కేంద్రం కొత్తవలస జంక్షన్ లో దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్టకు ఆలయ ధర్మకర్త పోలవరశెట్టి రాజన్న ఆహ్వానం మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గొంప కృష్ణ కొత్తవలస మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు గొరపల్లి రాము పాల్గొన్నారు, దేవీ ప్రతిష్ట ముందుగా మాజీ ఎంపీపీ పొలమరసెట్టి రాజన్న, మాజీ జెడ్పీటీసీ సభ్యులు, కోరుకొండ దేముడులతో గొంప క్రిష్ణ మాటల్లో తెలుగుదేశం పార్టీ సంభాషణలో మాజీలు ఇద్దరు కృష్ణకు బరోసాగా నికు మంచి భవిష్యత్ ఉందిదని దానిని పార్టీ నేతలు అందర ను కలుపుకుపోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో పొలమ రాశెట్టి చిన్నప్ప, పొలమారాశెట్టి జగ్గారావు, వల్లపు ఈశ్వరరావు (మండల పార్టీ కార్యదర్శి) కర్రీ సూర్య నూకరాజు (1వార్డ్), గుమ్మడి కోటి(15వార్డు), కంచిపాటి వేణు, తురుబిల్లి శ్రీరాములు గారు, బోని తిరుపతిరావు, ఋసాల సూర్యనారాయణ (మాజి వార్డ్), సనబోయన రమణ (వైస్ ప్రెసిడెంట్, దేవడ), ప్రసాద్ వార్డ్ మెంబర్, బొబ్బిలి రాజు (వార్డ్ మెంబెర్), ఉగ్గిన పాపులమ్మ, నాగబిల్లి చెల్లయ్య, పల్లి అప్పల సత్యనారాయణ, గోపిశెట్టి శ్రీను (వైస్ ప్రెసిడెంట్), స్వామి జగ్గారావు, మల్లవరపు సత్యం, చిన్నీలు, రామ్ కోటి, అప్పల నాయుడు (మాజి వార్డ్ నెంబర్లు), కోళ్ల వెంకట రావు, సతీష, చంటి, పెంటరావు, కొవ్వూరు వెంకట్రావు,ఎర్ర గోవింద, దాడి శ్రీను, గోరపల్లి శివ, మునురి శ్రీను,సిరా అప్పలనాయుడు, పొలమరిశెట్టి వెంకటరమణ,దాడి సోమినాయుడు,చినదెముదు ,కె.శ్రీను, పొలమరిశెట్టి బాలు కొత్తవలస మండలం తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యల నుండి ప్రజలను రక్షించండి

ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్

మైలవరం,(కొండపల్లి మున్సిపాలిటీ), అక్టోబర్ 15: (ఆంధ్రపత్రిక): కొండపల్లి ప్రధాన రహదారి విస్తరణ చేపట్టాలని ,అలాగే కొండపల్లి మున్సిపాలిటీ మరియు ఇబ్రహీంపట్నం మండలం లో వున్న పలుసమస్యలపై మైలవరం శాసన సభ్యులు వసంత.వెంకటకృష్ణ ప్రసాద్ ని ఆదివారం గొల్లపూడి లోని ఆయన కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి వినతిపత్రం అందించినట్లు ఎన్టీఆర్ జిల్లా డీసీసీ అధ్యక్షులు బొర్రా కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా బొర్రా కిరణ్ మాట్లాడుతూ కొండపల్లి మరియు ఇబ్రహింపట్నం గ్రామామాలను మీ హయాం లోనే మున్సిపాలిటీలుగా చేయటం జరిగింది. మున్సిపాలిటీ అయినా తరువాత ఇప్పటివరకు పాలకవర్గం లేక అభివృద్ధి నోచుకోపోవటం మా దురదృష్టకరం అని, వెంటనే పాలకవర్గం ఏర్పడే విధంగా మీ వంతు కృషి చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరుచున్నాము అని బొర్రా కిరణ్ అన్నారు.అలాగే ప్రధానంగా కొండపల్లి ప్రధాన రహదారి సమస్య అని, ఎప్పుడో 40 ఏళ్ల క్రితం ఆనాటి జనాభాకు అనుగుణంగా వున్న ఈ కొండపల్లి ప్రధాన రహదారి ఈ రోజు జనాభా పెరుగుదల మరియు ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందటం వలన వేలాది మంది ఈ రహదారిలోనే రాకపోకలు సాగిస్తూ చాల ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా " బి



కాలనీ నుండి ఎర్ర వంతెన వరకు వున్న ఈ ఇరుకు రోడ్డును వెడల్పు చేసి ప్రజలను ట్రాఫిక్ సమస్యల నుండి కాపాడలనీ కోరుచున్నాము అని అన్నారు. నిత్యం వేలాది మంది ఈ రహదారిలోనే రాకపోకలు సాగిస్తూ చాల ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. ఈ రోడ్డు వెడల్పుకు మీరు శ్రీకారం చుట్టాలని కోరుచున్నాము. గతంలో అనేక మార్లు జిల్లా అధికారుల అయినా కలెక్టర్ ఢిల్లీరావు మరియు సబ్ కలెక్టర్ అదితి సింగ్ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. సుమారు లక్ష వరకు జనాభా పైగా ఉన్నారని, పూర్వం వేసిన రోడ్డు ఆక్రమ ణలతో కుచించుకుపోయిందని తెలిపారు. ఇది రాకపోకలకు ఆటంకంగా మారింది. వెంటనే బీ కాలనీ నుంచి ఎర్రబ్రిడ్జి వరకు విస్తరణ జరపాలని కోరినట్లు తెలిపారు. అలాగే ఎప్పటినుండో కొండపల్లి లో పెండింగ్ వున్న ఐటిఐ కాలేజీ నిర్మాణం వెంటనే మొదలు పెట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని, అలాగే ఎప్పటినుండే పెండింగ్‌లో వున్న " కొండపల్లి బస్ స్టాండ్" నిర్మాణం మరియు ఇబ్రహింపట్నం లో వున్న ఆర్టీసీ డిపో అభివృద్ధి చేయాలనీ కోరుచున్నాము. ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం" అభివృద్ధి పరిచి పర్యాటకంగా అభివృద్ధి పరచాలని కోరుచున్నాము. అలాగే కొండపల్లిలో పురాతనంగా వున్న "రైల్వే స్టేషను" ను అభివృద్ధి పరచాలని, ఈ స్టేషను చుట్టా ప్రక్కల వున్న చిన్న చిన్నస్టేషనులు ఎంతో అభివృద్ధి చెందాయి కాని, ఇప్పటి వరకు బ్రిటిష్ కాలంలోనే నిర్మించిన ఈ స్టేషన్ అభివృద్ధికి నోచుకోపోవటం దురదృష్టకరం అని అన్నారు. అలాగే ఈ స్టేషన్ లో సరి అయిన పుట్ పాత్ లు కూడ లేకుండా ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులనుండి కాపాడలని కోరుచున్నాము. అలాగే చిలుకూరు గ్రామంలో వున్న ఏనుగు గడ్డ వాగు పై వున్న వంతెనను విస్తరించాల్సిందిగా కోరుచున్నాము. ఈ సమస్యల పై దృష్టి పెట్టి పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకుంటారని ఆశిస్తూ,మా ఈ విన్నపాన్ని పరిశీలించాలని కోరినట్లు తెలిపారు. ఎమ్మెల్యేని కలసిన వారిలో పీసీసీ ప్రధాన కార్యదరిశి పోతురాజు ఏసుదాస్, చిలుకూరు సర్పంచ్ గొంది సురేష్, డీసీసీ ప్రధాన కార్యదరిశి లు అక్కల ప్రసాద్, కొండపల్లి మాజీ పంచాయతీ మెంబెర్ చెరుకు ఆనందరావు, బొర్రా రాజేష్ కుమార్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు నిర్బంధాన్ని నిరసిస్తూ న్యాయానికి సంకెళ్లు

పాలసముద్రం,అక్టోబర్ 15: (ఆంధ్రపత్రిక): చంద్రబాబు నిర్బంధాన్ని నిరసిస్తూ న్యాయానికి సంకెళ్లు కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ పిలుపునివ్వడంతో నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ థామస్ ఆదేశాల మేరకు పాలసముద్రం మండలంలో ఆదివారం పాలసముద్రం వినాయకుడి గుడి నుండి పాలసముద్రం మండలం టీడీపీ పార్టీ కార్యాలయం వద్దకు సాయంత్రం ఏడు గంటల నుంచి ఐదు నిమిషాలపాటు నిరసన కార్యక్రమాన్ని రాష్ట్రతెలుగుదేశం పార్టీ ప్రభావశీలుల గుర్తింపు కార్యక్రమ సభ్యులు భీమనేని చిట్టిబాబు, మండల ప్రధాన కార్యదర్శి శేఖర్ రాజు ఆధ్వర్యంలో మండలంలో నాయకులు కార్యకర్తలతో 100 మంది నల్ల దారాలు చేతులు కట్టుకొని, సైకో పోవలి సైకిల్ రావాలి, వీ వాంట్ జస్టిస్, కొండమీద కొండ జగన్ గాడు ముండ, ఈస్ట్ ఆర్ వెస్ట్ - బాబు గారు బెస్ట్, జగన్ గాడు 420 అని నినాదాలు చేస్తూ నాయకులతో కార్యకర్తలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ ప్రభావశీలుల గుర్తింపు కార్యక్రమ సభ్యులు భీమనేని చిట్టిబాబు, మాట్లాడుతూ ప్యాలెసలోని పిచ్చి జగన్ కుట్రలు దేశానికి చాటేలా ఐదు కోట్ల ఆంధ్రులు ఒక్కటిగా చంద్రబాబు కు సంఘీభావం తెలపాలిని. ఈ రాష్ట్రంలో



న్యాయానికి ధర్మానికి అభివృద్ధికి సంక్షేమానికి ఆడబిడ్డ భద్రతకు నిరుద్యోగ భృతికి అమరావతికి పోలవరం పట్టసిముకు నిలువెత్తు నిజాయితీకి సంకెళ్ళ అని రాష్ట్రంలో అప్పు లేని మంగళవారం లేదు, పరదా లేని పర్యటన లేదు అరెస్టు లేని శుక్రవారం లేదు బూతులైన మాట లేదు తప్పులేని ఉపన్యాసం లేదు. అబద్ధం లేని రోజు లేదు, కబ్జా లేని ఊరు లేదు, బెదిరింపు లేని యాత్ర లేదు,బాధ లేని మనిషి లేదు, కోపంగా లేని జీవి లేదు, ఈ పాలను ఎప్పుడు పోతుందని ఎదురు చూడని ఓటరు లేదని రాష్ట్ర ప్రభుత్వం మీద ధ్వజమెత్తారు. అలాగే దళితుడిని చంపిన అనంత బాబుకు బెయిల్ BC అమర్నాథ్ గౌడ్‌ని చంపిన హంతకునికి బెయిల్ బాబాయిని చంపిన అవినాష్ రెడ్డికి బెయిల్‌దళితులకు శిరోమండలం చేసిన తోట త్రిమూర్తులకు బెయిల్ ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో శరత్ చంద్రా రెడ్డికి బెయిల్ వివేక హత్య కేసులో భాస్కర్ రెడ్డికి బెయిల్ 43 వేల కోట్ల అక్రమాస్తుల కేసులో జగన్ రెడ్డికి బెయిల్ స్కిల్ డెవలప్మెంట్ కేసులో A1 నుంచి 36 వరకు బెయిల్ అమరావతి రింగ్ రోడ్డు కేసులో A1 నుంచి 36 వరకు అందరికీ బెయిల్ అరే ఏ నేరము చేయని చంద్రబాబుకు నో బెయిల్ అని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అరుల్ నాథన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాంబశివన్,మండల కోశాధికారి విజయ్ కుమార్, నియోజవర్గ ఐటీడీపీ ప్రతినిధి కంఠం ప్రతాప్, యువత కార్యనిర్వాక కార్యదర్శి తంగరాజు, నియోజకవర్గ ఎస్టి అధ్యక్షుడు వెంకటేష్, మాజీ ఎంపీపీ మీనా మోహన్, మండల పంచాయతీ పార్టీ అధ్యక్షుడు రాఘవ, నియోజకవర్గ ఐటీడీ పీ అధికార ప్రతినిధి కంఠం ప్రతాప్ నాయుడు,సీనియర్ నాయకులు రవి మందడి, వెంకటేష్ నాయుడు, శేఖర్, శబరి వాసన్, దాము రాజు, తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభ్బృద్ధి ఏం చేశారో ముఖ్యమంత్రి

సమాధానం చెప్పాలి

ఎమ్మిగనూరు. అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక): పట్టణంలో రోడ్లు. డ్రెయినేజీ. తాగునీటి సమస్య తీవ్రంగా ప్రజలు ఎదుర్కొంటున్న కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం మరొక్క దానికి మళ్లించడం తప్పా పట్టణాభ్బృద్ధి ఎం చేశారో ముఖ్యమంత్రి



సమాధానం చెప్పాలని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మురహరి రెడ్డి సవాల్ విసిరారు. ఆదివారం స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మాట్లాడుతూ ప్రజల ఓట్లు దండుకోవడానికి మీరు బటన్లు నొక్కి ప్రజలకి డబ్బులేస్తున్నారే తప్పా అభివృద్ధి వైపు మొగ్గు చూపడం లేదు ఎందుకో చెప్పాలన్నారు. పంచాయతీకి వచ్చిన నిధులను వెనక్కు తీసుకొని ప్రతి పంచాయతీలో నిధులు జీరో వుండడం వల్ల గ్రామ ప్రజలకు కావాల్సిన తాగునీరు. డ్రైనేజీలు. పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించలేని నిసయ స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం వుందన్నారు. ప్రతి 53 పంచాయతీ లో 51 పంచాయతీలకు ఇదే పరిస్థితి ఉందన్నారు. ఏ పంచాయతీకి వచ్చిన నిధులను సద్వినియోగం చోయలేదన్నారు. జలజీవన్ పథకం కింద వచ్చిన నిధులతో ఇంటింటికి కొళాయి ప్రజలకు అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకొస్తే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఇప్పటి వరకు ప్రారంభానికి నోచుకోలేదన్నారు. గాజులదిన్నె ప్రాజెక్టు ఎత్తు పెంచుతామని చెప్పి ఎమ్మిగనూరు మున్సిపాలిటీకి వచ్చినటువంటి నిధులు 146 కోట్లు చెరువుకి ఎమ్మిగనూరు చెరువుకు వచ్చిన వాటిని గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి నీటి సరఫరాకి వాడుకుంటున్నామని చేపపడం ఎంత వరకు సమంజసమన్నారు. కానీ ఇది గత ప్రభుత్వంలో వచ్చిన డబ్బులు ఇప్పటివరకు ఆ డబ్బు ఏమైందని ప్రజలకు అర్థం కాని పరిస్థితి అయోమయం లో వున్నారన్నారు. ఇక్కడ మెయిన్ రోడ్ లో 146 కోట్లు పర్పస్ చేయమంటే ఎమ్మిగనూరులోనా చెరువు చేసి ఆ చెరువుతో నీళ్లు తాగునీరు అందించాలని వచ్చినటువంటి నిధులు అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి కొత్తచెరువు కోసం వచ్చినటువంటి నిధులు కాబట్టి ప్రజలు రోడ్లలో ఇప్పుడు గ్రామీణ సడక్ ప్రధానమంత్రి కింద వచ్చినటువంటి నిధులను రోడ్లు వేసుకొని మీ అకౌంట్లోనేచూపిచ్చుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎమ్మిగనూరు అసెంబ్లీకి మీరు ఎంత నిధులు ఇచ్చినారో బహిరంగ సభలో తెలియజేయాలన్నారు. ఎమ్మిగనూరులో అధికార పార్టీల వాళ్ల టికెట్ల మీద ఉన్నటువంటి శ్రద్ధ ప్రజల పైన లేదన్నారు.

చంద్రబాబు బాబు అరెస్టును నిరసిస్తూ

సంకెళ్ళతో నిరసన :మాధవరావు దేశయ్



నందవరం అక్టోబర్ 15(ఆంధ్రపత్రిక): నందవరం మండలక్షేత్రంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాధవరావు దేశయ్ తమ నాయకుడు చంద్రబాబు అరెస్టు, ఆయన ఆరోగ్యం పైన అశ్రద్ధగా ఉన్న వైసీపీ ప్రభుత్వంని వ్యతిరేకిస్తూ చేతికి సంకెళ్లతో తమ పార్టీ కార్యకర్తల తో కసిలి నిరసన తెలియచేయటం జరిగింది,అనంతరం మాధవరావు దేశయ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మ నాయకుడని ఆరోగ్య పరంగా, మానసికంగా బాధపెట్టడం సరైన పద్ధతి కాదు అని విమర్శలు చేసారు. ఈ కార్యక్రమం లో ఈరన్న, తెలుగు ఈరన్న, వెంకటేష్, శీను, వలి, పొంపయ్య తదితర టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు నిర్దోషిగా బయటకు రావాలంటు మసీదులో ప్రార్థనలు

వెదురుకుప్పం,అక్టోబర్ 15:(ఆంధ్రపత్రిక): మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై వైయస్సార్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల నుంచి ఆయన కడిగిన ముత్యం లో బయటకు రావాలని ఆయన ఆరోగ్యంగా కోలుకోవాలని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటూ గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్.వి.ఎం.థామస్ ఆదేశాల మేరకు వెదురుకుప్పం మండలం తాటిమాకులపల్లి మసీదులో టిడిపి మండల అధ్యక్షులు కె.లోకనాథరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి క్లస్టర్ ఇన్చార్జి పి.మోహన్ మురళి మాట్లాడుతూ బి.ఆర్.అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులు నేడు హరించబడుతున్నాయన్నారు ఎవరు స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితులు లేవని,భావాలను కూడా వెల్లుబుచ్చుకునే అవకాశాలు లేకుండా పోయాయని ఆరోపించారు రాష్ట్ర ప్రజలతో పాటు ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ చంద్రబాబుకు మద్దతుగా నిలుస్తున్నారని, ఆయన త్వరలోనే నిర్దోషిగా బయటకు వస్తారని మోహన్ మురళి అన్నారు ఈ కార్యక్రమంలో పార్లమెంట్



తెలుగు యువత ఉపాధ్యక్షులు చంద్రబాబు రెడ్డి, పార్లమెంట్ వాణిజ్య విభాగ కార్యదర్శి రమణారెడ్డి, పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శి రజిని,మాజీ ఎంపీటీసీ నాదముని నాయుడు,మాజీ ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి,క్లస్టర్ ఇంచార్జి చంగల్రారెడ్డి,యూనిట్ ఇన్చార్జి రాజారెడ్డి,స్థానిక బూత్ కమిటీ కన్వీనర్ వరప్రసాద్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బిఎం.రవి నాయకులు దుద్దాల.బాబు నాయుడు,గాలి.రమేష్ నాయుడు,మునికృష్ణారెడ్డి,సర్దార్,రాజగోపాల్,మునికృష్ణారెడ్డి, తిమ్మరాజు,మునికృష్ణారెడ్డి మరియు మహిళలు దదితరులు పాల్గొన్నారు.

విధ్వంసకర పాలన చేస్తున్న జగన్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెపుతారు

నూజివీడు,అక్టోబర్ 15:(ఆంధ్రపత్రిక): గద్దెనెక్కింది మొదలు విధ్వంసకర పాలన సాగిస్తున్న జగన్ రెడ్డికి మొదటి రెండు సంవత్సరాలు అవకాశం ఇచ్చి ప్రజా సమస్యలపై యుద్ధబేరి మోగించిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ని చూస్తే భయం వేసిన జగన్ ఆయన్ను నిలుపుదల చేయడానికి తప్పుడు కేసులో అసత్య ప్రచారాలతో తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు మండలం, పల్లెర్లమూడి గ్రామంలో బాబుతో నేను ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్దెనెక్కిన జగన్ రెడ్డి ప్రజా వేదికను కూల్చివేసిన జగన్ రెడ్డి అనంతరం భవన నిర్మాణ కార్మికుల ఉపాధిని సైతం ఇసుక పాలసీ మార్పుతో కూల్చి వేశారన్నారు. అంతేకాక 40 వేల కోట్ల రూపాయల ఇసుక దోపిడిని చేశారన్నారు. మద్యం పాలసీ పేరుతో మందుబాబులకు స్లో పాయిజన్ లాంటి లిక్కర్ను అమ్ముతూ అనుంగా అనుచరుల కంపెనీలకు వేలకోట్ల రూపాయల దోచిపెడుతున్నారు అన్నారు. ఇక రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయాల్సిన గౌరవ ముఖ్యమంత్రి కరెంట్ చార్జీల పెంపు, పన్నుల బాదుడు చెత్త పన్ను, పేరుతో గత ప్రభుత్వాలు ఇచ్చిన సంక్షేమ పథకాలను ముక్కు పిండి వసూలు చేశాడని దీనిపై ఇదేం ఖర్మ అంటూ చంద్రబాబు గారు,యువగళం పేరుతో నారా లోకేష్ గారు గళ మెత్తడంతో అధికారంతో మూడున్నర ఏళ్ళు ముగుస్తుందని భయంతో జగన్ రెడ్డి అక్రమ కేసులకు తెర లేపారన్నారు. శారీరకంగా మానసికంగా దెబ్బతీయాలనే ఉద్దేశంతో కనీస



వైద్య సేవలను సైతం చంద్రబాబు నాయుడు గారికి అందనీయకుండా వ్యవస్థలను మేనేజ్ చేస్తున్న జగన్ రెడ్డి కి ప్రజలు తమ ఓటుతో సమాధానం చెప్పాలి అన్నారు. వచ్చే ఎన్నికల్లో నిరంకుశ ప్రభుత్వాన్ని ప్రజలు ఎటువంటి ఆలోచన లేకుండా ఇంటికి పంపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుల్లా కష్టించి చంద్రబాబు గారిని తిరిగి సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నీతి నిజాయితీ అభివృద్ధికి సంకెళ్లు వేసి చంద్రబాబును జైలుకు పంపినందుకు నిరసనగా టిడిపి శ్రేణులు మాజీ ఎమ్మెల్యే, నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు గారి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు సంకెళ్లు వేసుకొని నిరసన తెలిపాయి. కక్ష కార్పనాలతో అంధకారం గా మారిన రాష్ట్రానికి తెలుగులో వెలుగులు అందివ్వాలని కోరుతూ రాష్ట్రంలోనీ పరిస్థితులపై రాష్ట్రపతి దృష్టి సారించాలని కోరుతూ కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

37వ రోజుకు చేరిన చంద్రబాబు అక్రమ నిర్బంధం

మైలవరం,(కొండపల్లిమున్సిపాలిటీ),అక్టోబర్ 15:(ఆంధ్రపత్రిక): టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్, అక్రమ నిర్బంధం 37వ రోజుకు చేరింది. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టులో పెట్టిన తప్పుడు ఎఫ్ఐఆర్, చేసిన ఆరోపణలు దేనికీకూడా నేటికి వైసీపీ సర్కారు ఒక్క ఆధారం చూపలేకపోయిందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి మున్సిపాలిటీ టిడిపి, జనసేన సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాబుతో నేను రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి, దీక్షలో కూర్చున్న వారికి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రబాబును రాజమండ్రి సెంట్రల్ జైల్లో అక్రమంగా ఉంచి వేధింపులకు గురిచేస్తున్నారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి నానాటికి దిగజారుతోంది. చిన్న అవినీతికి కూడా తావు లేకుండా కొన్ని లక్షల మంది జీవితాలు బాగు చేసింది ఈ స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టు. ఈ స్కిల్ డెవలప్ మెంట్ వల్ల కొన్ని వేల మందికి ఉన్నత ఉద్యోగాలు వచ్చాయి. స్కిల్ డెవలప్ మెంట్



లో లేని అవినీతిని సృష్టించి చంద్రబాబుపై అకారణంగా బురద జల్లారు. ఈరోజుటికి న్యాయస్థానాల్లో, బయట అవినీతిని రుజువు చేయలేకపోయారు. రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో డ్రోన్ ఎగిరిందని డిఐజీ ఒప్పుకున్నాడు.. ఆ డ్రోన్ ఎవ్వరిదో చెప్పండి.. ఓపెన్ జైలులో ఎగిరిందని రకరకాల కథలు చెబుతున్నాడు. కథలు కాదు వాస్తవాలు చెప్పండి. భద్రత పటిష్టంగా లేదనేది ఈ సంఘటనతో స్పష్టమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ టిడిపి కౌన్సిలర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశానికి భారీ ర్యాలీగా బంటుమిల్లికి

తరలివచ్చిన పెడన నియోజకవర్గ వైసీపీ శ్రేణులు

బంటుమిల్లి,అక్టోబర్15(ఆంధ్రపత్రిక): పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం బంటుమిల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఏర్పాటుచేసిన పెడన నియోజకవర్గ స్థాయి వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశంలో పాల్గొనటానికి గూడూరు మండలం నుంచి పెద్ద ఎత్తున కార్లు మరియు ద్విచక్ర వాహనాల్లో భారీ ర్యాలీగా వైసీపీ శ్రేణులు



బయలుదేరి బంటుమిల్లికి వచ్చారు. మంత్రి జోగి రమేష్ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి ఆర్కే రోజా ముందుండి ఈ ర్యాలీలో నడుస్తూ పార్టీ శ్రేణులను ఉత్తేజ పరచగా జై జగన్ జై జోగి నినాదాలుతో ఆద్యంతం కార్యకర్తలు కదం తొక్కారు. సుమారు రెండు కిలోమీటర్ల మేర ద్విచక్ర వాహనాలు బారులు తీరగా వైఎస్సార్సీపి జండాలతో రహదారులన్నీ కొత్త అందాలను సంతరించుకున్నాయి.

పెదకూరపాడులో న్యాయానికి సంకెళ్లు కార్యక్రమం



పెదకూరపాడు,అక్టోబర్ 15(ఆంధ్రపత్రిక): స్థానిక పెదకూరపాడు లోని ముస్లిం ఆధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు చేతులకు నల్ల గుడ్డ కట్టుకొని న్యాయానికి సంకెళ్లు నినాదంతో నిరసన వ్యక్తం చేశారు చంద్రబాబు నాయుడు అరెస్ట్ చేసి ఇప్పటికి 37 రోజులైనా గాని ప్రభుత్వాన్నించి ఎన్నో అడ్డంకులు చూస్తే కానీ కోర్టులో ఎటువంటి ఆధారాలు చూపకుండా కాలయాపన చేస్తున్నారని ముంతాజ్ ఆవేదన వ్యక్తం చేశారు.

స్వామి వారిని విమర్శంచడం తగదు

నందవరం. అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక): శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుభు దేంద్ర తీర్థుల స్వామి వారి విమర్శించడం తగదని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాధవరావు దేశయ్ పేర్కొన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాట్లా డుతూ మంత్రాలయం దాని వెనుకాల ఉన్నటు వంటి కృషి శ్రీ సుభుదేంద్ర తీర్థుల యెక్క తపశక్తి నిదర్శనం అన్నారు. శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం దేశం నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు వస్తుంటారు. మఠం యెక్క నిబంధనలకు అనుగుణంగా ప్రముఖులకు మాత్రమే గర్భ గుడిలో దర్శనం



అనుమతి వుంటుందని అన్నారు. ఈ నిబంధనలకు భక్తులమైన మనమందరం సహకరించాలన్నారు. అలాగే ఈ రోజు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు చేసి జైల్లో ఉంచిన తర్వాత ఆరోగ్య పరిస్థితి బాగులేదని భారత దేశంలోని ప్రతి ఒక్కరూ ఆందోళన చెందుతున్నారు. చంద్రబాబు నాయుడు ఆరోగ్యం తో తిరిగి రావాలని రాఘవేంద్ర స్వామి వారికి విశేష పూజలు నిర్వహించడం శుభ పరిణామం. మఠంనియమాలకు అనుకూలంగా పూజలు జరిపించడం మన కర్తవ్యం. మనమందరం శ్రీ సుభుదేంద్ర తీర్థుల స్వాముల ద్వారా రాఘవేంద్ర స్వామిని పూజించి చంద్రబాబు నాయుడు ఆయు ఆరోగ్యాలతో బయటకు రావాలని కోరుకొందాం

న్యాయానికి సంకెళ్లు అంటూ

కాగడాలతో కదం తొక్కిన తెలుగు తమ్ముళ్లు

మైలవరం, (జి.కొండూరు), అక్టోబర్ 15:(ఆంధ్రపత్రిక): తెలుగుదేశం అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టుపై పెల్లుబుకుతున్న ప్రజాగ్రహ జ్వాలలు. జి.కొండూరులో ఆదివారం రాత్రి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇచ్చిన పిలుపు మేరకు తెలుగు తమ్ముళ్లు చేతులకు సంకెళ్లు వేసుకొని, నల్ల బ్యాడ్జీలు ధరించి న్యాయానికి సంకెళ్ల అంటూ



కాగడాలు పట్టుకొని జి.కొండూరు పురవీధులలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. కాగడాల ప్రదర్శనతో జి.కొండూరు సెంటర్ నినాదాలతో దద్దరిల్లింది. చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా 'న్యాయానికి సంకెళ్లు' పేరిట నిరసన ప్రదర్శన నిర్వహించారు. నిరసన ప్రదర్శనలో తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు పాల్గొని చేతికి సంకెళ్లు వేసుకొని కాగడాలతో నిరసన ప్రదర్శన చేశారు. బాబుకు తోడుగా మేము సైతం అంటూ పెద్ద ఎత్తున మహిళలు సైతం నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. "సైకో పోవాలి.. సైకిల్ రావాలి.. వుయ్ వాంట్ జస్టిస్.. సిఎం డౌన్ డౌన్.. సీఎం డౌన్ డౌన్.. అంటూ ర్యాలీలో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జి కొండూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పజ్జూరు రవికుమార్, లంకా రామకృష్ణ వరప్రసాద్, స్థానిక పార్టీ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

బాల త్రిపుర సుందరి దేవిగా కనకదుర్గాదేవి

జగ్గయ్యపేట.అక్టోబర్ 15:(ఆంధ్రపత్రిక): నకాసి బజార్‌లో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మ వారి దేవాలయంలో నవరాత్రులు వైభవంగా నిర్వహిస్తున్నారు. వేకువజామునుంచే అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా కలశస్థాపన కార్యక్రమాన్ని అమ్మవారి ట్రస్ట్ సభ్యులచే అర్చకులు నిర్వహించారు. నవరాత్రుల్లో



తొలి రోజైన ఈరోజు శ్రీ కనకదుర్గ అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవి గా భక్తులకు దర్శనమిచ్చారు. బాల త్రిపుర సుందరి దేవికి నిర్వహణ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదన అనంతరం సూర్య నమస్కారాలు, ఈ రోజు కలశస్ధాపన పీటలపై కూర్చున దంపతులు ఆలయ చైర్మన్ కోలపల్లి వెంకటేశ్వరరావు, పద్మావతి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. తదుపరి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారని తెలియజేశారు.

బాల త్రిపుర సుందరి దేవిగా వాసవి మాత:ఆలమూరి ఉపేంద్ర

విజయవాడ గుప్తా సెంటర్ వద్ద శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో నవరాత్రులు వైభవంగా నిర్వహిస్తున్నారు. వేకువ జాము నుంచే అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా కలశస్థాపన కార్యక్రమాన్ని అమ్మవారి ట్రస్ట్ సభ్యులచే అర్చకులు నిర్వహించారు. నవరాత్రుల్లో తొలి రోజైన ఈరోజు కన్యకా పరమేశ్వరి అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవి గా భక్తులకు దర్శనమిచ్చారు. బాల త్రిపుర సుందరి దేవికి నిర్వహణ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదన అనంతరం సూర్య నమస్కారాలు, ఆలమూరి ఉపేందర-మల్లేశ్వరి దంపతులు మరియు మహిళా భక్తులతో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కమిటీ వారు కుంకుమార్చనకు కావలసిన పూజా సామాగ్రిని అందజేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. తదుపరి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారని ఆలయ కమిటీ సెక్రటరీ ఆలమూరి ఉపేంద్ర తెలియజేశారు.



మంచి ఆహారపు అలవాట్లు శారీరక శ్రమచేయడం ద్వారా

షుగరు వ్యాధి బారిన పడకుండా ఉండవచ్చు

ఎండి క్లినిక్ షుగర్ వ్యాధి నిపుణులు దివాకర్



అచ్యుతాపురం అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : ఎక్కువమంది మంచి ఆహారపు అలవాట్లు లేకపోవడం వల్ల తగిన శారీరక శ్రమ లేకపోవడం వల్లనే షుగర్ వ్యాధిగ్రస్తులవుతున్నారని ఎండి క్లినిక్ సుగర్ నిపుణులు డాక్టర్ కాండ్రేగుల దివాకర్ అన్నారు ఆరోగ్యమే మహాభాగ్యం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనకాపల్లి గవరపాలెం భవిత ప్లే స్కూల్లో ఆహారపు అలవాట్లు ఆరోగ్య నివారణ అనే కార్యక్రమం పై ఆదివారం అవగాహన సదస్సు జరిగింది ఈ సందర్భంగా వచ్చిన వారికి ఉచితంగా బిపి షుగరు పరీక్షలు చేసి వ్యాధి నివారణకు తగు సూచనలు చేశారు ఈ సందర్భంగా డాక్టర్ దివాకర్ మాట్లాడుతూ పొట్ట పెరిగిపోవడం మెడ నల్లగా అయిపోవడం షుగర్ వ్యాధి వస్తుందని నిదర్శనంగా చెప్పుకోవచ్చు అన్నారు ఈ లక్షణాలు కనబడినవెంటనే షుగర్ పరీక్షలు చేయించుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు షుగర్ వ్యాధి నివారణకు వ్యాయామం షుగర్ ఉన్న పదార్థాలు తీసుకోకపోవడం చేయాలన్నారు షుగర్ వ్యాధిగ్రస్తులు కనీసం 30 నిమిషాలు నడక చేయాలన్నారు డాక్టర్ మానస మాట్లాడుతూ కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే అందరిలాగానే మామూలుగా షుగర్ వ్యాధిగ్రస్తులు కూడా ఉండవచ్చునన్నారు ఆందోళన చెందకుండా కనీస జాగ్రతలు తీసుకోవాలని ఆమె సూచించారు ఆరోగ్యమే మహాభాగ్యం ఏర్పాటు గురించి సంస్థ నిర్వాహకుల్లో ఒకరిని పెంటకోట శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి మనిషి తగిన శారీరక శ్రమ చేయడంతో పాటు వైద్యుల సలహాలతో రోగాలు బారిన పడకుండా ఎలా ఉండాలో చేయడం కోసమే తమ సంస్థ కృషిచేసి ప్రజలలో అవగాహన కల్పించడం కోసం కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో బొడ్డేడ వెంకట అప్పారావు కొణతాల శ్రీనివాసరావు కాండ్రేగుల అప్పారావు విల్లూరి కోటేశ్వరరావు కృష్ణ అప్పారావు గాంధీ మల్లికార్జున పెంటకోట లీల తదితరులు పాల్గొన్నారు

"అపుస్మా"స్కూల్‌కు
జ్యూరీ ఛాంపియన్ షిప్ "అవార్డు"







కె.కోటపాడు, అక్టోబరు 15 (ఆంధ్రపత్రిక) : న్యూఢిల్లీలో మారియట్ హోటల్ శనివారం రాత్రి నేషనల్ ఎడ్యుకేషన్ వరల్డ్ నిర్వహించిన ఇండియా స్కూల్స్ ర్యాంకింగ్స్ 2023-24 కు, నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్స్ అసోసియేషన్ (నిసా)ప్రెసిడెంట్ కుల భూషణ్ శర్మ చేతుల మీదుగా "అప్పుస్మా" ప్రతిష్టాత్మక నేషనల్ జ్యూరీ అవార్డు 2023-24 ను అప్పుస్మా రాష్ట అధ్యక్షులు ఉపాధ్యాయ ఎం.ఎల్.సి. ఎం.వి. రామచంద్రారెడ్డి అందుకున్నారు. ఆయనతో పాటు బడ్జెట్ స్కూల్స్ ర్యాంకింగ్ లో గ్రామీణ ప్రాంతంలోని అయ్యన్న స్కూల్ నామినేట్ కావడం పట్ల పాఠశాల కరెస్పాండెంట్, "అపుస్మా" రాష్ట్ర ఐటీ విభాగం చీఫ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఖాశీం "అవార్డు" తీసుకున్నారు. ఈ అవార్డుల ప్రధానోత్సవంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట ప్రతినిధులు పాల్గొన్నారు.

బండి ముత్యాలమ్మ ఆలయంలో
ఘనంగా ప్రారంభమైన దసరా శరన్నవరాత్రి మహోత్సవములు



నరసాపురం మొగల్తూరు అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాల పల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ బండి ముత్యా లమ్మ అమ్మవారి ఆలయము నందు దసరా శరన్నవరాత్రులు మహోత్స వాలు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పర్యవేక్షణలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం పాలకొల్లు పట్టణానికి చెందిన బొక్క వీర వెంకట సత్యనారాయణ-భాగ్య పద్మావతి దంపతులచే చండీ హెూమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని అనంతరం చండీ హెూమాన్ని తిలకించారు. ఆలయ అధికారులు ఈవో దెందుకూరి రామకృష్ణంరాజు పర్యవేక్షణలో భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

నీలకంఠ రాజపురంలో నేడు జగనన్న ఆరోగ్య సురక్ష

మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగన్నాథం



వేపాడ, అక్టోబర్, 15 (ఆంధ్రపత్రిక) : మండలంలోని నీలకంఠరాజపురం గ్రామంలో నేడు సోమవారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగన్నాథం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు ఎంపీటీసీలు,కన్వీనర్లు,రహసారదలు అందరూ తప్పనిసరిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

విశాఖపట్నంలో పార్కును ప్రారంభించిన ప్రసాద్ రాజు



నరసాపురం, మొగల్తూరు అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : విశాఖపట్నం నార్త్ నియోజకవర్గంలో ఆదివారం స్నిపర్ పార్క్ కార్యక్రమం రాష్ట్ర ప్రభు త్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద రాజు ఆదివారం ప్రారంభిం చారు. ఆయనతోపాటుగామాజీ పార్ల మెంట్ సభ్యులు మరియు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, విశాఖపట్నం నార్త్ ఇంచార్జ్ కె.కె.రాజు,తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

దసరా అనంతరం విశాఖ నుంచే పాలన


మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్



విశాఖపట్నం, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : దసరా అనంతరం విశాఖ నుంచే సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తారని మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. సోమవారం సీఎం జగన్మోహన్ రెడ్డి విశాఖ రానున్న సందర్భంగా మిలీనియం టవర్స్ ఏపీఐఐసి కొండపై ఏర్పాటు చేసిన బ్లీచ్కి క్లీనింగ్ వాహనాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశాఖపట్నం ఎంతో సుందర నగరం అని, రానున్న రోజుల్లో అంతర్జాతీయ ఖ్యాతిని సంపాదించే విధంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.విశాఖ నుంచి భీమునిపట్నం వరకు ఉన్న బీచ్లను ఈ క్లీనింగ్ మిషన్ల ద్వారా శుభ్రం చేయడంతో పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణ అందించడం జరుగుతుందన్నారు. జీవీఎంసీ నుంచి 15 నుంచి ద్వారా ఒక యంత్రాన్ని, మరో ఐదు యంత్రాలను సుమారు రూ 15 కోట్లతో కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మరో మంత్రి అమర్నాథ్, జీవీ ఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ, ఆదనపు కమిషనర్ డాక్టర్వి.సన్యాసిరావు, మెకానికల్ ఎస్ఇవై కృష్ణారావు, దిలీప్, శ్రీరామ్ మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

అరిగి పాలెంలో
వైభవంగా దేవీ నవరాత్రులు ప్రారంభం

దుర్గాదేవికి భవానీ మాలదారుల ప్రత్యేక పూజలు



వేపాడ, అక్టోబర్, 15 (ఆంధ్రపత్రిక) : మండలంలోని అరిగి పాలెం గ్రామంలో ఆదివారం దేవి నవరాత్రులు వైభవంగా ప్రారంభమయ్యాయి. అరిగిపాలెం గ్రామానికి చెందిన గురు భవాని గంగరాజు ఆధ్వర్యంలో ఆదివారం డప్పు వాయిద్యాలతో మేల తాళాలతో దుర్గాదేవిని ఊరేగింపుగా తీసుకువచ్చి గ్రామంలోని చుక్కమాంబ, బంగారమ్మ తల్లి ఆలయాల ఆవరణలో దుర్గా దేవి మండపం ఏర్పాటు చేయడం జరిగింది.గ్రామంలోని దుర్గాభవాని మాలదారులు ఈ కార్యక్రమంలో పాల్గొని దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అలాగే ఈ దుర్గాదేవిని తొమ్మిది రోజులపాటు గ్రామంలో ఉంచి రోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించి విజయదశమి మరుసటి రోజున 10వ రోజు నిమజ్జన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గురు భవాని గంగరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువకులు పాల్గొన్నారు.

వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో
చేతులు పరిశుభ్రత దినోత్సవం



అచ్యుతాపురం అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : మండల వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నడుపుచున్న వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో చేతుల పరిశుభ్రత దినోత్సవం ఆదివారం పాటించారు ఈవో ఆర్డీవో శ్రీరామ నాయుడు కార్యక్రమాన్ని ప్రారంభించి చేతులు పరిశుభ్రత ఏ విధంగా చేసుకోవాలో దివ్యాంగ విద్యార్థులు అనాథ విద్యార్థులకు అవగాహన కల్పించారు ఆ కార్యక్రమంలో చేతులు పరిశుభ్రత చేసుకోకపోతే మురికి నోటి ద్వారాగా వెళ్లి అనారోగ్యానికి గురి అవుతారని అవగాహన కల్పించడం అయినది ఈ కార్యక్రమంలో చోడపిల్లి పంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్, మడుటూరు పంచాయతీ సెక్రెటరీ ఈశ్వరరావు దివ్యాంగుల విద్యార్థులతో మాట్లాడుతూ అవగాహన కల్పించడమైనది అలాగే రాష్ట్రపతి అవార్డు గ్రహీత పి.ఎస్. టి పట్నాయక్ ఐ.వి.ఏ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పి శ్రీను మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడమైనది

ముఖ్యమంత్రి గారు మత్స్యకారులకు ఇచ్చిన
హామీలను అమలు చేయరా

జనసేన నాయకులు చోడిపల్లి అప్పారావు



అచ్చుతాపురం అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అచ్చుతాపురం ఎస్ సి జెడ్ పరిధిలోకి విచ్చేస్తున్న సందర్భంగా మా సమ స్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా మత్స్యకార సంఘం నాయ కులు జనసేన నాయకులు పూడిమడక మాజీ ఉప సర్పంచ్ చొడిపల్లి అప్పా రావు తదితరులు బహిరంగలేక రాశారు గతంలో ఈ ప్రాంతానికి తమరు పాద యాత్రగా వచ్చినప్పుడు హైదరాబాద్ లోటస్ పాండ్ లో మత్స్యకారులతో మాట్లాడినప్పుడు ఇచ్చిన హామీ మేరకు ఏపీఐఐసి నిర్వాసితు మధ్యకారులకు 2013 భూ సేకరణ చట్టం మేరకు ఐదు లక్షల ప్యాకేజీ ఇంటికొక ఉద్యోగం అమలు చేయాలన్నారు నిర్వాసితులకు కంపెనీ వారు చెల్లించాల్సిన రెండు లక్షల 70000 చొప్పున పెండింగ్లో ఉన్న వారికి తక్షణమే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు లేనిపక్షంలో మత్స్యకారులు ఈ ప్రభుత్వం పైన మీ పైన పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు ఈ లేక పై మెరుగు ప్రవీణ్ కుమార్ ఏరిపల్లి గంటారావు సప్తాడు బాబురావు కోరి అప్పలరాజు సంతకాలు చేశారు.

ప్రశాంతంగా ఎస్సై రాత పరీక్ష



విశాఖ క్రైమ్ న్యూస్, అక్టోబర్ 14 (ఆంధ్రపత్రిక) : ఆంధ్రప్రదేశ్ పోలీస్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో విశాఖ నగరంలో శనివారం ఎస్సై రాత పరీక్ష ప్రశాంతంగా జరిగింది. సబ్ ఇన్స్పెక్టర్ (సివిల్) రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏ.పి.ఎస్.పి) అభ్యర్థుల మెయిన్స్ రాత పరీక్షకు 19 పరీక్ష కేంద్రాలలో, 9 వేల 913 పురుషులు, 1452 మంది మహిళలు మొత్తం 11 వేల 365 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉంది. కాగా ఉదయం పరీక్షకు 11 వేల 087 మంది హాజరు కాగా, మధ్యాహ్నం 11 వేల 074 మంది హాజరయ్యారు. పరీక్ష జరుగుతున్న సమయంలో నగర సిపి డాక్టర్ ఏ రవిశంకర్ పరీక్షా కేంద్రాలను పరిశీలించి, అక్కడ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎ.డి.సి.పి ఎం.ఆర్.కే రాజు నోడల్ ఆఫీసర్ నిరంతరం పర్యవేక్షణ లో ఈ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.

జగన్ పదవీకాలమంతా అక్రమాలే

రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత



విశాఖపట్నం, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : జగన్ పదవీకాలమంతా అక్రమాలే అని రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో అమే మాట్లాడుతూ, చంద్రబాబు 74 ఏళ్ల వయస్సులో కూడా 2047 విజన్ డాక్యుమెంట్ ను ప్రవేశ పెట్టారని, అలాంటి వ్యక్తిని 36 రోజులు జుడీషియల్ రిమాండ్ లో వుంచారన్నారు. బాబుతో మేము అంటూ దేశవిదేశాల్లో ప్రజలు అండగా నిలబడ్డారని, నాలుగున్నరేళ్లుగా అక్రమాలు చేసిన జగన్ చివరకు చంద్రబాబును టార్గెట్ చేశారని, జైలుకు పంపినతర్వాత కూడా జగన్ కక్ష సాధిస్తున్నారన్నారు. 72 కిలోల బరువుతో లోపలికి వెళ్లారు ఇప్పుడు 67 కిలోలకు పడిపోయింది అని అన్నారు. డాక్టర్లు ఇవ్వాల్సిన హెల్త్ బులిటెన్‌ను పోలీసులు, ఇతర అధికారులు ఇస్తున్నారని అన్నారు చంద్రబాబు కు డీహైడ్రేషన్ అయ్యిందని వైద్యులే చెపుతున్నారు చంద్రబాబు వున్న గదిలో ఫ్యాన్ కూడా తిరగడంలేదు జైల్లో కనీస సౌకర్యాలు లేకుండా చేశారన్నారు. శిక్ష పడినవారితో సమానంగా చంద్రబాబును పోల్చడం కక్ష సాధిపు కాదా అని ప్రశ్నించారు. కోర్టు చెపితే కాని చంద్రబాబుకు ఏ.సి సౌకర్యం ఇవ్వని దౌర్భాగ్యపు పరిస్థితి ఏర్పడింది అని అన్నారు అమర్ నాథ్ కు రాజకీయ బిక్ష పెట్టింది చంద్రబాబు ఆయనపై వ్యగ్యంగా మాట్లాడ్డం బాధాకరం అని అన్నారు చంద్రబాబు అనే పేరు రాష్ట్రానికి వున్న ఒక ఆస్తి బాబు పెట్టిన పథకాలు ముందు చూపు ఎవ్వరికైనా వుందా అని అన్నారు.చంద్రబాబుని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరికీ వుందని అన్నారు చంద్రబాబు అరెస్ట్ ప్రభావం తెలంగాణా ఎన్నికలపై తప్పక వుంటుంది జగన్ కేసిఆర్ లది అన్నదమ్ముల బంధం అని ఎద్దేవా చేశారు సమావేశంలో తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత పార్లమెంట్ కార్యదర్శి గణగళ్ళ సత్య పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం ఒక దర్శినికుడు



విశాఖపట్నం, అక్టోబరు 15 (ఆంధ్రపత్రిక) : అబ్దుల్ కలాం ఒక దర్శినికుడు అని తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు. మాజి రాష్ట్రపతి ఎ పి జె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముస్లిం మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయన బాల్యం నుండి అనేక కష్టాలకు గురయ్యారని అయినప్పటికీ ఎక్కడ కూడా వెనకడుగు చేయకుండా ఈ దేశానికి ఒక శాస్త్రవేత్తగా ఎదిగారన్నారు. రాష్ట్రపతిగా పనిచేసి దేశ ప్రజలందరికీ గొప్ప దార్సనీకుడిగా నిలిచిపోయారని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ రాష్ట్ర మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ చిన్న రెహమాన్, రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ జఫురుల్లహ,విశాఖ పార్లమెంటరీ ముస్లిం మైనారిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన
వేపాడ జడ్పీ హైస్కూల్ విద్యార్థులు



వేపాడ, అక్టోబర్, 15 (ఆంధ్రపత్రిక) : మండల కేంద్రం వేపాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఒక ప్రకటనలో తెలిపారు.నియోజకవర్గంలోని శృంగ వరపుకోట మండలంలోని వెంకటరమణపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎస్.జి. ఎఫ్. అండర్ 14,అండర్ 17 బాస్కెట్ బాల్,బాల,బాలికల జిల్లా స్థాయి సెలక్షన్లో తమ సత్తాను చాటుకుని రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు.అండర్ 14 బాల,బాలికల విభాగంలో కే.రోషిని,ఎస్.శివాజీ, అండర్ 17 బాల,బాలికల విభాగంలో బి.ఇందు, ఎస్.అభిషేక్ లు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడం జరిగిందన్నారు.త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడలలో ఈ నలుగురు విద్యార్థులు పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు.జిల్లాస్థాయి ఎంపికలలో తమ ప్రతిభను కనబరిచినందుకు గాను వారికి శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయుడు దుల్ల ప్రసాద్ ను పాఠశాల సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ శ్రీ వల్లి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఉద్యోగ అవకాశాలు రావడంలో క్రీడలలో సంపాదించిన ధ్రువపత్రాలు కూడా సహాయపడతాయని విద్యార్థులకు తెలియజేశారు.అదేవిధంగా క్రీడలు ఆడడం వలన ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

అరిగిపాలెంలో ఘనంగా గ్లోబల్ హ్యాండ్ వాష్ డే



వేపాడ, అక్టోబర్, 15 (ఆంధ్రపత్రిక) : మండలంలోని అరిగి పాలెం గ్రామంలో ఆదివారం గ్లోబల్ హ్యాండ్ వాష్ డే ను మహిళా సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడంపై మహిళలకు అవగాహన కల్పించారు.అలాగే చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని మహిళలకు తెలియజేశారు. ప్రతిరోజు భోజనం చేసే ముందు సబ్బుతో చేతులను పరిశుభ్రంగా కడుక్కొని భోజనం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని పలు మహిళా సంఘాల మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రాచీన వైద్యంతో దీర్ఘ కాలిక

వ్యాధులకు స్వస్తి

- ప్రాచీన వైద్యవిధానంతో మొండి వ్యాధుల సైతం మటు మాయం.
-ఎంతో మంది వ్యాధి గ్రస్థులకు ఉపశమనం కలిగించిన ఆయుర్వేద వైద్యులు శంకరయ్య.
- ప్రజల మన్ననలు పొందిన ప్రజా డాక్టర్ శంకరయ్య.





గూడూరు, అక్టోబరు 15 (ఆంధ్రపత్రిక): వైద్యో నారాయణ హరి అన్నారు పెద్దలు. ఎన్నో ఏళ్లుగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడు తున్న వారికి ఆయుర్వేదంతో శాశ్వత పరిష్కారం చూపుతూ రోగుల పాలిట ఆపద్బాంధవుడుగా పేరుగాంచిన లక్ష్మీ శంకర్ ఆయుర్వేద హాస్పిటల్ డాక్టర్ శంకరయ్య. సైదాపురం మండల పరిధిలోని చీకవోలు గ్రామానికి చెందిన శ్రీహరికోట శంకరయ్య గూడూరు రెండో పట్టణంలోని క్రొత్త రైల్వే బ్రిడ్జి ఎదురుగ లక్ష్మీ శంకర్ ఆయుర్వేద ఆసుపత్రిని నెలకొల్పి ఎంతో మందికి ఆయుర్వేదంలోని పంచ కర్మ వైద్య విధానాల ద్వారా మొండి వ్యాధులకు శాశ్వత పరిష్కారం చూపుతూ ప్రజల మన్నలలు పొందుతున్నారు. కుటుంబ నేపధ్యం. సైదాపురం మండల పరిధిలోని చీకవోలు గ్రామానికి చెందిన శ్రీహరికోట గంగాధర్, చిరంజీవమ్మ దంపతుల కుమారుడు ఆయుర్వేద డాక్టర్ శ్రీహరికోట శంకరయ్య. వ్యవసాయమే వీళ్ళ కుటుంబానికి జీవన ఆధారం. నిరుపేద కుటుంబంలో పుట్టిన ఈయన తల్లి తండ్రులు మరియు మావయ్య చీకవోలు రాజేష్, బంధువుల ప్రోత్సాహంతో ఎంతో కష్టపడి ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య ఎం.డిఆయుర్వేద వరకు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించారు. 2008-2017 సంవత్సరంలో ఎస్ .వి.యూనివర్సిటీలో బి.ఏ. ఎం.ఎస్. డిగ్రీ మరియు ఎం.డిఆయుర్వేదంలో ఉన్నత విద్యను అభ్యసించారు. అనంతరం పి.జి.డిప్లొమా యోగ విద్యను అభ్యసించారు. 2018- 19 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్‌లోని హరిద్వార్ లో ఉన్న పంతంజలి వ్యవస్థాపకుడు రామ్ దేవ్ బాబా దగ్గర సంవత్సర కాలం పాటు శిక్షణ తీసుకొని గత 3 సంవత్సరాలుగా గూడూరులో ఆయుర్వేద వైద్యం మందరికి అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల దీర్ఘ కాలిక వ్యాధులకు (సోరియా సిస్, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పి, కిడ్నీలో రాళ్లు, అస్తమా మొదలగు..) పూర్తి స్థాయిలో ఆయుర్వేద మందుల మరియు కేరళ్లియ పంచకర్మ వైద్య విధానాల ద్వారా శాశ్వత పరిష్కారం కలుగుతుందన్నారు. చాలా మంది అపోహ పడుతున్నట్లు ఆయుర్వేదంలో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ ఉండవు అని చెప్పి ఈ ఆయుర్వేదలోని రసాయనిక వాజికరణ




చికిత్సల ద్వారా అందరిలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవచ్చు అన్నారు. అన్ని దీర్ఘ కాలిక వ్యాధుల నిర్మూలన కొరకు కేరళ్లియ పంచకర్మ వైద్య చికిత్స లైన శిరోధార, అభ్యంగనం, పిండ స్వేదం, మొదలగు చికిత్సల ద్వారా మరియు మర్మ చికిత్స, అగ్ని కర్మ వంటి చికిత్స ల ద్వారా శాశ్వత పరిష్కారం పొందవచ్చు అని పేర్కొన్నారు. ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజు చిన్న పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి, జ్ఞాపక శక్తి పెరుగుదలకు స్వర్ణ ప్రాసన వంటి కార్యక్రమాలు లక్ష్మి శంకర్ ఆయుర్వేద హాస్పిటల్‌లో నిర్వహిస్తామన్నారు. మొండి వ్యాధులైన ఫైల్స్, పిస్టుల వంటి వ్యాధులకు క్షర సూత్ర విధానం ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రాచీన కాలం నుండి ఎంతో పేరుపొందిన ఆయుర్వేద వైద్య విధా నాల ఆధారంగా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని మందులతో అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు ఉపశమనం కలిగించేందుకు లక్ష్మి శంకర్ ఆయుర్వేద హాస్పిటల్ ఎల్లా వేళల అందరికి అందుబాటులో ఉంటుందని తెలిపారు.

అమ్మవారిని దర్శించుకున్న

గవర్నర్ అబ్దుల్ నజీర్





విజయవాడ,అక్టోబరు15(ఆంధ్రపత్రిక): శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శన మిస్తున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని రాష్ట్ర గవర్నర్ మాన్యశ్రీ అబ్దుల్ నజీర్ దంపతులు దర్శిం చుకున్నారు. వేద పండితుల మంత్రోచ్ఛారణతో, పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా దేవస్థానం కార్య నిర్వహణ అధికారి కె.ఎస్. రామరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబులు గవర్నర్‌ను అంతరాలయంలోకి తోడ్కొని వెళ్లారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వదించి అమ్మవారి శేష వస్త్రం, ప్రసాదం, చిత్రపటాన్ని గవర్నర్ దంపతులకు అందజేశారు.



ఎస్ఆర్ఎంలో ముగిసిన

అలోహా వేడుకలు

- విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు
- మిస్టర్ అండ్ మిస్‌లుగా ధృవ, వైష్ణవీలు ఎంపిక





అమరావతి,అక్టోబరు 15 (ఆంధ్రపత్రిక): ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో అలోహ పేరిట ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. శని, ఆదివారాల్లో జరిగిన వేడుకల్లో వేలాది మంది ఇంజినీరింగ్ విద్యార్థులు పాల్గొని సందడి చేశారు. యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య మనోజ్ కుమార్ ఆరోరా వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది ఇంజినీరింగ్ లో ప్రవేశాలు పొందిన విద్యార్థుల పరిచయ కార్యక్రమం. జరిగింది. యూనివర్సిటీలోని ప్రొఫెసర్లు, తరగతులు, సమయ పాలన, ఇతరత్రా వివరాలను విద్యార్థులకు వివరించి క్రమ శిక్షణతో చదువులు సాగించాలనీ, అంతర్జాతీయ స్థాయి విద్యాబోధనను సద్వినియోగం చేసుకోవాలని వీసీ మనోజ్కుమార్ విద్యార్థులకు సూచించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులకు టగ్ ఆఫ్ వార్, క్లాసికల్, వెస్ట్రన్ డ్యాన్స్, సంగీతం, క్విజ్ వంటి ప్రతిభా పాటవ పోటీలను నిర్వహించారు. 2023 సంవత్సరానికి మిస్టర్ అండ్ మిస్ యూనివర్సిటీలుగా ధృవ్ నారాయణ్ బజాజ్, వైష్ణవి కస్తూరిలు ఎంపికయ్యారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్, స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్ అనిల్ నిగమ్, రేవతీ బాలక్రిష్ణన్లు వీరిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. యూనివర్సిటీ స్టూడెంట్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ప్రీతం, వైస్ ప్రెసిడెంట్ నిరుక్తా, ప్రధాన కార్యదర్శి సంజన, కోశాధికారి లక్ష్మణ్ లు ఆలోహ వేడుకలను సమర్థ వంతంగా పర్యవేక్షించారు. ఆదివారం రాత్రి జరిగిన ప్రత్యేక డీ జే ప్రోగ్రాం విద్యార్థులను ఉర్రూతలూగించింది.





ఘనంగా మాగుంట జన్మదిన

వేడుకలు

ఒంగోలు,అక్టోబరు 15(ఆంధ్రపత్రిక): ఒంగోలులో రాంనగర్ 2వ లైనులో మాగుంట కార్యాలయంలో మాగుంట అభిమానులు నిర్వహించిన జన్మదిన వేడుకలలో పాల్గొని మాగుంట అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్‌లో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మాగుంట రాఘవ రెడ్డి, మాగుంట నిఖిల్ బాబు, మాజీ మంత్రివర్యులు మరియు ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాస రెడ్డి, చీరాల శాసనసభ్యులు బాలరామకృష్ణమూర్తి, జిల్లా పార్టీ ప్రెసిడెంట్ జంకే వెంకట రెడ్డి, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, మార్కాపురం శాసనసభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు, మాజీ శాసనసభ్యులు డేవిడ్ రాజు, జూపూడి ప్రభాకర్ రావు, మార్కాపురం ఎఎంసి శ్రీనివాస రెడ్డి, టీటీడీ పాలకమండలి సభ్యులు సిద్ధా సుధీర్ కుమార్, కొండపి ఇంచార్జి వరికూటి అశోక్ బాబు, వై.యస్.ఆర్.సి.పి నాయకులు మాదాసి వెంకయ్య, అద్దంకి వై.యస్.ఆర్.సి.పి ఇంచార్జి బాచిన కృష్ణ చైతన్య, యువ నాయకులు బాలినేని ప్రణీత్ రెడ్డి, జిల్లా అధికారులు తదితర నాయకులు ఈ వేడుకలో పాల్గొన్నారు.









మొదటిరోజు ఘనంగా జరిగిన దసరా నవరాత్రులు,,, శ్రీ బాలా త్రిపురసుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు,,,,
సామాన్య భక్తులతో పాటు అమ్మవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు...

కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న

స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ



విజయవాడ,అక్టోబరు15(ఆంధ్రపత్రిక): దేశంలోనే అత్యంత ఘనంగా కృష్ణానది తీరాన కనకదుర్గమ్మ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతుంటాయని.. ఈ ఉత్సవాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచే కాకుండా తెలంగాణ, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివస్తారని విశాఖ శారదా పీఠాధిపతి స్వరపానందేంద్ర సరస్వతి అన్నారు. తొలి రోజైన ఆదివారం స్వామీజీ జగన్మాతను దర్శించుకున్నారు. దేవస్థానం ఈవో కె.ఎస్. రామరావు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి సన్నిధికి తోడ్కొని వెళ్లారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వదించి శేష వస్త్రాన్ని, ప్రసాదం, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం మీడియా పాయింట్ వద్ద స్వామీజీ మాట్లాడారు. కనకదుర్గ అమ్మవారి క్షేత్రం దేశంలోని అత్యంత పవిత్రమైన క్షేత్రంగా వర్ధిల్లుతోందని.. సామాన్యుల పాలిట మహాక్షేత్రంగా భాసిల్లుతోందని పేర్కొన్నారు. అమ్మవారి క్షేత్రంలో ఎంతో ఆరాధనతో భక్తి శ్రద్ధలతో పూజలు జరుగుతున్నాయని.. కులం, మతం, జాతి భేదం లేకుండా ప్రతి వర్గానికి అమ్మవారి దర్శన భాగ్యం కలుగుతోందని సామాన్య జనానికి ఆశీర్వచనం లభిస్తోందని పేర్కొన్నారు. అమ్మవారి దర్శనానికి సంబంధించి అందరూ సమానమేనన్న భావనతో భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కలుగుతోందన్నారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com